

'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+20 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 332

శనివారం 22-2-2020

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఈ ఏడాదీ 'షేర్ల' పండుగే!

2020లో ఐపీఓల జోష్.. లిస్టింగ్ బాటలో కనీసం 30 కంపెనీలు -బిజినెస్‌లో

బోల్తా పడ్డారు..

తొలి టెస్ట్‌లో భారత్ 122/5.. న్యూజిలాండ్ పేస్‌కి తలవంచిన బ్యాట్స్‌మెన్ -స్పోర్ట్స్‌లో

• తనయతో పాటు పెద్దన్న

ట్రంప్ వెంటే ఇవాంకా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఆయన కుమార్తె ఇవాంకా కూడా భారత పర్యటనకు వస్తున్నారు. ట్రంప్ సీనియర్ సలహాదారుల హోదాలో ఇవాంకా, ఆమె భర్త జారెడ్ ఈ పర్యటనలో భాగం కానున్నారు. ఈ వివరాలను అమెరికా వెల్లడించింది.

- వివరాలు 13లో

• రాయలసీమలో కరువు మాయం

ప్రపంచ బ్యాంకు సాయం

రాయలసీమకు ఆర్థిక సహకారం అందించడానికి ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించింది. కరువు నివారణ ప్రణాళిక అమలుకు ప్రాజెక్టు ప్రాథమిక నివేదికను(పీపీఆర్) తయారుచేసి పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

- వివరాలు 4లో

• స్ఫూర్తిమంతమైన జీవితం

ఆమె కథ సినిమా తీయొచ్చు

గట్టిగా వేళ్లు వంచుకుంటే ఆ వేళ్ల ఎముకలు విరిగిపోయేంత అరుదైన వ్యాధి రాధికకు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా కుంగిపోతారు. కానీ రాధిక నిలబడింది. విధి అన్యాయం చేసినా.. పోరాడి గెలుస్తోంది.

- ఫ్యామిలీలో

• అదిరే ఆరంభం..

ఆసీస్‌పై భారత్ గెలుపు

మహిళల టి20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో భారత్ అదరగొట్టింది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాపై 17 పరుగులతో గెలుపొందింది. పూనమ్ యాదవ్ లెగ్ స్పిన్ ఉచ్చులో కంగారూలు విలవిలలాడారు. నాలుగు వికెట్లతో పూనమ్ గెలుపునకు బాటలువేసింది.

- స్పోర్ట్స్‌లో

ట్రాన్స్‌ట్రాయ్.. డబ్బులేమయ్యాయ్?

- పోలవరంలో సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంపై డీఆర్ఐ దర్యాప్తు
- బావర్, కెల్లర్ సంస్థలకు బకాయిలిప్పించాలని పీఎంవోకు జర్మనీ రాయబారి విజ్ఞప్తి
- కమీషన్‌ల కోసం ఎస్క్రో అకౌంట్‌కు మంగళం.. ట్రాన్స్‌ట్రాయ్‌కు మేలుచేసిన చంద్రబాబు సర్కారు

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్‌లో సబ్ కాంట్రాక్టు కింద డయాఫ్రమ్ వాల్ పనులు చేసిన బావర్.. జెట్ గ్రౌటింగ్ చేసిన కెల్లర్ సంస్థలకు బకాయిపడిన బిల్లులను చెల్లించక పోవడంపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) విచారణకు రంగం సిద్ధం చేసింది. ఎస్క్రో అకౌంట్ ద్వారా బిల్లులు చెల్లించేలా కేబినెట్ తీర్మానం చేసిందని, అయితే దాన్ని

మిగతా 2వ పేజీలో ▶

రాజధాని అక్రమాలపై సిట్

గత సర్కారు పెద్దల అవినీతి బాగోతం నిగ్గు తేల్చేందుకు సర్కారు కీలక నిర్ణయం

- లెక్కలేనన్ని అక్రమాలు జరిగినట్లు మంత్రివర్గ ఉప సంఘం నిర్ధారణ
- ఇన్‌సైడర్ ట్రేడింగ్, అసైన్డ్ భూముల కొనుగోళ్లు.. పలు ప్రాజెక్టుల్లో అక్రమాలు
- అసెంబ్లీ సాక్షిగా వివరాలు బట్టబయలు చేసిన ప్రస్తుత ప్రభుత్వం
- ప్రాథమిక ఆధారాలు లభ్యమవడంతో సమగ్ర దర్యాప్తునకు ఆదేశం
- గుట్టు రట్టు చేసేందుకు పూర్తి స్థాయి అధికారాలతో మార్గదర్శకాలు
- ఇంటెలిజెన్స్ డీఐజీ డాక్టర్ కొల్లి రఘురామ్ రెడ్డి నేతృత్వం

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతిలో భూ కుంభకోణంపై సమగ్ర విచారణకు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. భూ సేకరణతోపాటు గత సర్కారు హయాంలో జరిగిన పలు అక్రమాలకు సంబంధించి క్షుణ్ణంగా దర్యాప్తు నిమిత్తం దీనిని ఏర్పాటు చేసినట్లు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి పాలకపక్ష నేతలు అధికార రహస్యాల ప్రతిజ్ఞను తుంగలో తొక్కి ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని, అసైన్డ్ చట్టాన్ని తుత్తునియలు చేస్తూ అడ్డగోలుగా, బలవంతంగా, కారు చౌకగా పేదల నుంచి భూములు కొన్నారని.. సరిహద్దులు మార్చి అడ్డగోలుగా లబ్ధి పొందారని మంత్రివర్గ ఉప సంఘం అధ్యయనంలో ప్రాథమిక ఆధారాలు లభ్యమయ్యాయి. ఆ మేరకు మంత్రివర్గ ఉప సంఘం ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చ అనంతరం ప్రభుత్వం లోతుగా దర్యాప్తు జరిపించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ) డాక్టర్ కొల్లి రఘురామ్ రెడ్డి నేతృత్వంలో పది మందితో కూడిన 'సిట్' ఏర్పాటు చేస్తూ

మిగతా 2వ పేజీలో ▶

సిట్ బృందమిదే.. డాక్టర్ కొల్లి రఘురామ్ రెడ్డి (డీఐజీ, ఇంటెలిజెన్స్-బృంద నాయకుడు), అత్తాడ బాబూజీ (విశాఖపట్నం ఎస్పీ), సీహెచ్ వెంకట అప్పలనాయుడు (ఎస్పీ-2 ఇంటెలిజెన్స్), సీహెచ్ శ్రీనివాస రెడ్డి, (అడిషనల్ ఎస్పీ, కడప), జయరామరాజు (డీఎస్పీ, ఇంటెలిజెన్స్), విజయ భాస్కర్ (డీఎస్పీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్), ఎం.గిరిధర్ (డీఎస్పీ, ఇంటెలిజెన్స్), కెన్నెడి (ఇన్‌స్పెక్టర్, ఏలూరు రేంజి), ఐ.శ్రీనివాసన్ (ఇన్‌స్పెక్టర్, నెల్లూరు జిల్లా), ఎస్వీ రాజశేఖర్‌రెడ్డి (ఇన్‌స్పెక్టర్, గుంటూరు జిల్లా).

హర హర మహాదేవ శంభో శంకర

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో శుక్రవారం అర్ధరాత్రి మల్లన్న గర్భాలయ కలశ శిఖరం నుంచి నవనందులను కలుపుతూ చేసిన పాగాలంకరణ

- వివరాలు 3లో

బాలయ్య తాతా.. అఫిడవిట్‌లో హెరిటేజ్ షేర్లేవీ?

2019లో బాలకృష్ణ ఎన్నికల అఫిడవిట్‌లో కనిపించని హెరిటేజ్ షేర్లు

- అందులో చూపించింది 5 కంపెనీలకు చెందిన రూ.31.28 కోట్ల విలువైన షేర్లే
- 2018-19లో మనవడి పేరున 26,440 షేర్లు బదిలీ అయితే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు చెప్పరా?
- పత్రికా సమావేశంలో బాలయ్య పేరు ఎక్కడా పేర్కొనని లోకేశ్
- బాలయ్య బహుమతిగా పచ్చ పత్రికల్లో రాయించుకున్న వైనం

మనవడు దేవాన్స్‌తో బాలకృష్ణ (ఫైల్)

సాక్షి, అమరావతి: ఆస్తుల ప్రకటన డ్రామాతో జనాల చెవుల్లో హెరిటేజ్ క్యాలీఫ్లవర్లు పెట్టాలని చూస్తున్నారు చంద్రబాబు అండ్ కో. అసలు ఎవరైనాసరే తమ దగ్గర లేని షేర్లను ఇంకొకరికి గిఫ్ట్‌గా రాసిచ్చేయడం సాధ్యమేనా? 2018-19 ఏడాదికి గాను తాజాగా ఆస్తుల ప్రకటన సందర్భంగా మనవడు దేవాన్స్‌కు తాత 26,440 హెరిటేజ్ షేర్లను గిఫ్ట్‌గా ఇచ్చినట్లు లోకేశ్ వెల్లడించారు. వివరాల్లో మాత్రం తాత.. చంద్రబాబా, బాలయ్యా.. ఎవరన్నది స్పష్టంగా ఎక్కడా పేర్కొన లేదు. అయితే ఇక్కడ ప్రకటిస్తున్నది

మిగతా 2వ పేజీలో ▶

ఇకపై ఇంటర్ కళాశాలల గుర్తింపు,

అడ్మిషన్లకు ఆన్‌లైన్

- ప్రభుత్వానికి ఇంటర్మీడియెట్ బోర్డు ప్రతిపాదన
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి
- గుర్తింపునకు జియో ట్యాగింగ్ విధానం
- ఆన్‌లైన్‌లోనే విద్యార్థులకు సీట్ల కేటాయింపు, ఫీజుల చెల్లింపు

5లో

11.87 లక్షల మంది విద్యార్థులకు

జగనన్న వసతి దీవెన

- తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.1,139.16 కోట్లు జమ
- ఈ నెల 24న విజయనగరంలో ప్రారంభించనున్న సీఎం జగన్

- వివరాలు 5లో



కార్మికుల సొమ్ము కట్టలపాము పాలు!

- నామినేషన్‌పై పనులు అప్పగించాలని లేఖలో అచ్చెన్నాయుడు సిఫారసు
- ఇష్టారాజ్యంగా చెల్లించేలా మెమో జారీ చేసిన పితాని
- తెలంగాణ తరహాలో పలువురికి జైలు తప్పదంటున్న అధికారులు

- వివరాలు 5లో

విమానానికీ వైరస్!

- కోవిడ్-19 వైరస్ నష్టం 29 బిలియన్ డాలర్లు!
- అంతర్జాతీయంగా 4.7 శాతం తగ్గనున్న విమానయానం
- ఆసియా దేశాల్లో 13 శాతం క్షీణించనున్న డిమాండ్
- ఐఏటీఏ అంచనాలు

- బిజినెస్‌లో

బెలీన్.. మన తీరాన్ని చేరెన్

- తిమింగలాల ఆవాసంగా ఆంధ్రా తీరం
- నాలుగు లోకేషన్స్ గుర్తింపు

- వివరాలు 2లో

బెలీన్.. మన తీరాన్ని చేరెన్

- తిమింగలాల ఆవాసంగా ఆంధ్రా తీరం
- నాలుగు స్టాండింగ్ లొకేషన్స్‌ను గుర్తించిన సీఎంఎఫ్ఆర్ఐ
- కాకినాడ, నెల్లూరు జిల్లా మోటుపల్లి, విశాఖ తీరంలో రెండుచోట్ల గుర్తింపు

కృష్ణా జిల్లా నాగాయలంకలో మృతి చెందిన తిమింగలాల కళేబరం (ఫైల్ ఫొటో)

సాక్షి, మచిలీపట్నం : తిమింగలాలు మన ప్రాంతంలోని సముద్ర తీరాన్ని ఆవాసాలుగా ఎంచుకున్నట్లు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ) సుమారు నెల రోజుల క్రితం గుర్తించింది. రాష్ట్రంలోని విశాఖ సముద్ర తీరంలో రెండుచోట్ల, నెల్లూరు జిల్లా మోటుపల్లి, కాకినాడ తీర ప్రాంతాలను ఆవాసాలుగా ఎంచుకుని అక్కడ తిమింగలాలు నెలల తరబడి జీవనం సాగిస్తున్నట్లు (స్టాండింగ్ లొకేషన్స్)గా వెల్లడించింది. దశాబ్ద కాలం నుంచి రాష్ట్రంలోని తీరం వెంబడి తిమింగలాల కదలికలు ఎక్కువగా ఉంటున్నాయి. ముఖ్యంగా ఆరేళ్లుగా మన తీరంలో వివిధ కారణాల వల్ల అవి మృత్యువాత పడి తీరానికి కొట్టుకొస్తున్నాయి.

సీఎంఎఫ్ఆర్ఐ మ్యాపింగ్‌తో గుర్తింపు

దేశంలోని సముద్ర జలాల్లో జీవించే జంతు జాతుల కదలికలను గుర్తించేందుకు సీఎంఎఫ్ఆర్ఐ ఇటీవల మ్యాపింగ్ రూపొందించింది. దీని ద్వారా తూర్పు తీరాన గల బంగాళాఖాతంలో అరుదైన జంతు జాతుల కదలికలు ఉన్నట్లుగా గుర్తించింది. వీటిలో ప్రధానమైనవి బెలీన్ తిమింగలాలు. వీటికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. నలుపు, బూడిద రంగుల్లో ఉండే ఇవి ఉత్తర అట్లాంటిక్ సముద్ర ప్రాంతంలో ఎక్కువగా సంచరిస్తుంటాయి. 20 అడుగుల పొడవు, 3 వేల కిలోల బరువుండే ఈ తిమింగలాలు 70నుంచి 80 ఏళ్ల పాటు జీవిస్తాయి. ఇవి సాధారణ తిమింగలాలతో కలవవు. వేసవిలో ధృవ ప్రాంతాల్లో చల్లని, పోషకాలు అధికంగా ఉండే నీటి వనరుల్లోకి తరలి వెళ్తాయి. శీతాకాలంలో మాత్రం ఉష్ణ మండల జలాల్లోకి వలసపోతాయి. కనీసం రెండు మూడు నెలల పాటు ఒకే ప్రాంత జలాల్లో సంచరిస్తుంటాయి. రోజుల తరబడి కదలకుండా ఒకేచోట ఉండగలుగుతాయి.

మ్యాపింగ్ ఎలా చేస్తారంటే..

దేశం వ్యాప్తంగా విస్తరించి ఉన్న సముద్ర జలాల్లో ఎక్కడెక్కడ ఏయే రకాల జలచరాలు ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటున్నాయనే విషయాన్ని శాటిలైట్ ఆధారిత జీపీఎస్ కో-ఆర్డినేట్స్ ద్వారా అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా గుర్తిస్తారు. వివిధ రకాల జలచరాలు ఏయే ప్రాంతాల్లో ఎక్కువ రోజులు ఉంటున్నాయి, ఏ ప్రాంత జలాల్లో చనిపోయి ఏ తీరంలోకి కొట్టుకొస్తున్నాయో పరిశీలిస్తారు. ఫిష్ ల్యాండింగ్ పాయింట్స్, వేట సమయంలో మత్స్యకారుల పరిశీలనలోకి వచ్చిన విషయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఇలా అన్ని కోణాల్లో పరిశీలించి, అధ్యయనం చేస్తారు. ఇలా గుర్తించిన ప్రాంతాలను మ్యాపింగ్ చేసి వాటి స్టాండింగ్ లొకేషన్స్‌ను ప్రకటిస్తారు. తిమింగలం జాతుల స్ట్రాండింగ్ లొకేషన్స్ ప్రకటించడం వల్ల వాటి పరిరక్షణపై దృష్టి పెట్టొచ్చు. వాటి ఉనికికి ఇబ్బంది లేకుండా అవి సంచరించే ప్రదేశాల్లో భారీ నౌకలను దారి మళ్లించడం, వేటను నిషేధించడం, నీటి అడుగు భాగాల్లో నావికా, తీర భద్రతా విభాగాలు సాగించే ప్రయోగాలు నియంత్రించడం వంటి చర్యలు చేపట్టడం ద్వారా వాటి జీవనానికి ఇబ్బంది లేకుండా చూసే వీలు కలుగుతుంది. ఏపీ తీరంలో 2013 నుంచి తిమింగల జాతుల మరణాలు నమోదవుతున్నాయి. తీరానికి కొట్టుకొచ్చిన వాటి మృత కళేబరాలను అటవీ శాఖ అధికారులు సేకరించి పరిశోధనలకు తరలిస్తున్నారే తప్ప.. మరణాలకు గల కారణాలను మాత్రం శోధించలేకపోతున్నారు. మ్యాపింగ్ అందుబాటులోకి రావడం వల్ల కారణాలను అధ్యయనం చేసే వీలు కలుగుతుంది.

పరి రక్షణకు ప్రత్యేక చర్యలు

మ్యాపింగ్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో తిమింగలాల ఆవాసాలకు సంబంధించి నాలుగు స్టాండింగ్ లొకేషన్స్ గుర్తించాం. నావల్, తీర భద్రతా దళాలు తిమింగలాల స్టాండింగ్ లొకేషన్స్‌లోని జలాల్లో కసరత్తులు చేయకుండా సూచనలు ఇవ్వవచ్చు. ఇటీవల కేరళ తీరంలోని సముద్ర జలాల్లో చిక్కుకున్న తిమింగలాలకు పునరావాసం కల్పించేందుకు సీఎంఎఫ్ఆర్ఐ (కొచ్చి) ప్రత్యేక చర్యలు చేపట్టింది. అదే రీతిలో ఏపీలో కూడా అటవీ శాఖ సహకారంతో తిమింగలాల పరిరక్షణకు చర్యలు చేపట్టొచ్చు.

– ఎడ్వర్డ్, శాస్త్రవేత్త, సీఎంఎఫ్ఆర్ఐ, విశాఖపట్నం

ఆవాసాలపై ప్రత్యేక దృష్టి పెట్టొచ్చు

మన ప్రాంతంలోని సముద్ర జలాల్లో తిమింగలాలు రోజులు, నెలల తరబడి నివాసం ఉంటున్నాయి. ఆ సమయంలో అటుగా వెళ్లే నౌకలు ఢీ కొట్టడం, నౌకల నుంచి విడుదలయ్యే ఆయిల్స్ వల్ల భూగర్భంలో ఆక్సిజన్ తగ్గిపోవడం వంటి కారణాల వల్ల తిమింగలాలు చనిపోతుంటాయి. అవి సంచరించే స్టాండింగ్ లోకేషన్స్‌ను గుర్తించడం వల్ల ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రక్షణ చర్యలు చేపట్టే అవకాశం కలుగుతుంది.

– డాక్టర్ ఎల్.సుశీల, అసిస్టెంట్ ప్రొఫెసర్, కృష్ణా యూనివర్సిటీ

ట్రాన్స్‌ట్రాయ్.. డబ్బులేమయ్యాయ్?

▶ మొదటి పేజీ తరువాయి

తుంగలో తొక్కడం వల్లే తమ దేశానికి చెందిన బావర్, కెల్లర్ సంస్థలకు రావాల్సిన బిల్లులు చేరలేదని పీఎంవో (ప్రధాన మంత్రి కార్యాలయం), డీపీఐఐటీ (డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్)కు జర్మనీ రాయబారి ఫిర్యాదు చేశారు. బావర్.. కెల్లర్‌లకు బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై డీపీఐఐటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆరా తీసింది. ట్రాన్స్‌ట్రాయ్ వద్ద ఆ రెండు సంస్థలు సబ్ కాంట్రాక్టు కింద పనులు చేశాయని.. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులున్నీ ట్రాన్స్‌ట్రాయ్‌కి చెల్లించిందని డీపీఐఐటీకి తేల్చి చెప్పింది. బావర్, కెల్లర్‌లకు ట్రాన్స్‌ట్రాయ్ బకాయి పడినందున వాటితో తమకు సంబంధం లేదని పీఎంవోకూ నివేదించింది. 2015-19 మధ్య కాలంలో పోలవరం బిల్లుల చెల్లింపు వ్యవహారంపై సమగ్రంగా దర్యాప్తు చేసి, నివేదిక ఇవ్వాలని డీఆర్ఐని పీఎంవో ఆదేశించింది. డీఆర్ఐ రంగంలోకి దిగితే చంద్రబాబు కమీషన్‌ల బాగోతం వెలుగు చూస్తుందని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

ట్రాన్స్‌ట్రాయ్ ముసుగులో కమీషన్ల దందా

పోలవరం హెడ్ వర్క్స్‌ను ట్రాన్స్‌ట్రాయ్-జేఎస్‌సీ-యూఈఎస్(జేవీ) రూ.4,054 కోట్లకు దక్కించుకుని 2013 మార్చి 2న రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. జేవీలో విదేశీ సంస్థలైన జేఎస్‌సీ, యూఈఎస్ వాటా 87 శాతం. అప్పటి ఎంపీ రాయపాటి సాంబశివరావుకు చెందిన ట్రాన్స్‌ట్రాయ్ వాటా కేవలం 13 శాతమే. చిన్న తరహా ప్రాజెక్టుల పనులే చేయలేని ట్రాన్స్‌ట్రాయ్‌కి 194.6 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఎలా అప్పగిస్తారని అప్పట్లో విపక్షాలు ఆందోళన చేశాయి. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి రాయపాటి భారీ ఎత్తున ముడుపులు ఇవ్వడం వల్లే ట్రాన్స్‌ట్రాయ్‌కి పోలవరం కాంట్రాక్టు దక్కిందంటూ అప్పట్లో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆరోపించారు. కానీ.. 2014 ఎన్నికలకు ముందు

రాయపాటి కాంగ్రెస్‌ను వీడి టీడీపీ తీర్థం తీసుకున్నారు. 2014 ఎన్నికల్లో నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. విభజన చట్టం ప్రకారం పోలవరంను శరవేగంగా పూర్తి చేయడానికి పీపీఏ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ)ను ఏర్పాటు చేసిన కేంద్రం.. ఆ సంస్థతో ఒప్పందం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక మార్లు సూచించింది. అదే జరిగితే సత్తాలేని రాయపాటి సంస్థపై వేటు పడటం ఖాయమని, ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు కేంద్రం చేపడితే కమీషన్‌లు వసూలు చేసుకోలేమని భావించిన చంద్రబాబు.. పీపీఏతో ఒప్పందం చేసుకోకుండా మోకాలడ్డారు. ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టి పోలవరం నిర్మాణ బాధ్యతలను దక్కించుకున్నాక.. ట్రాన్స్‌ట్రాయ్‌ని ముందు పెట్టి పనులన్నీ సబ్ కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమీషన్లు దండుకున్నారు.

కమీషన్ల కోసం కేబినెట్ తీర్మానం తుంగలోకి..

ట్రాన్స్‌ట్రాయ్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన నేపథ్యంలో సబ్ కాంట్రాక్టు కింద పనులు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో.. ఎస్క్రో అకౌంట్ ద్వారా బిల్లులు చెల్లిస్తామని 2015 అక్టోబర్ 10న కేబినెట్‌లో అప్పటి సీఎం చంద్రబాబు తీర్మానం చేయించారు. ఆ మేరకు బ్యాంక్ ఆఫ్ బరోడాలో ట్రాన్స్‌ట్రాయ్-సబ్ కాంట్రాక్టు సంస్థలు, పోలవరం ఎస్ఈల పేరు మీదుగా ఎస్క్రో ఖాతా తెరిచారు. ఆ ఖాతా ద్వారా బిల్లులు చెల్లిస్తామని చూపి.. చంద్రబాబు బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా రూ.300 కోట్ల రుణాన్ని ట్రాన్స్‌ట్రాయ్‌కి ఇప్పించారు. కానీ.. ట్రాన్స్‌ట్రాయ్ చేసిన పనులకు 2018 జనవరి వరకు రూ.2,362.22 కోట్లు చెల్లిస్తే.. ఇందులో కేవలం రూ.95 కోట్లను మాత్రమే ఎస్క్రో అకౌంట్ ద్వారా చెల్లించారు. మిగతా రూ.2,267.22 కోట్లను నేరుగా ట్రాన్స్‌ట్రాయ్‌కి చెల్లించారు. ఎస్క్రో ఖాతా ద్వారా చెల్లిస్తే రుణం కింద బ్యాంక్ ఆఫ్ బరోడా మినహాయించుకుంటుందని.. కమీషన్‌లు వసూలు చేసుకోలేమని భావించిన చంద్రబాబు దాన్ని తుంగలో తొక్కి నేరుగా బిల్లులు చెల్లించేలా అధికారులపై ఒత్తిడి తెచ్చారు.

బకాయిల చెల్లింపుపై దాటవేత

డయా ఫ్రమ్ వాల్ (ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పునాది) పనులను రూ.422 కోట్లతో చేపట్టడానికి బావర్-ఎల్ అండ్ టీ సంస్థ, రూ.125.91 కోట్లతో జెట్ గ్రౌటింగ్ (కాఫర్ డ్యామ్‌ల పునాది) పనులు చేయడానికి కెల్లర్ సంస్థలు ట్రాన్స్‌ట్రాయ్‌తో ఒప్పందం చేసుకున్నాయి. డయా ఫ్రమ్ వాల్ పనులకు మాత్రమే ఎస్క్రో ఖాతా ద్వారా రూ.95 కోట్లను సర్కార్ చెల్లించింది. మరో రూ.237.09 కోట్ల బిల్లులు నేరుగా చెల్లించారు. 2018 నాటికే పనులు పూర్తయినా రూ.89.91 కోట్ల బిల్లులు ప్రధాన కాంట్రాక్టర్ ట్రాన్స్‌ట్రాయ్ చెల్లించలేదు. జెట్ గ్రౌటింగ్ పనులు చేసిన కెల్లర్ సంస్థకూ రూ.44 కోట్లు బకాయిపడ్డారు. 2018 నుంచి 2019 మే వరకు చంద్రబాబు ప్రతి సోమవారం నిర్వహించిన వర్చువల్ రివ్యూల్లో ట్రాన్స్‌ట్రాయ్ నుంచి ఆ బిల్లులు ఇప్పించాలని ఆ రెండు సంస్థల ప్రతినిధులు కోరినా ఫలితం లేకపోయింది.

బాలయ్య తాతా.. అఫిడవిట్‌లో హెరిటేజ్ షేర్లేవీ?

▶ మొదటి పేజీ తరువాయి

తమ కుటుంబ ఆస్తులు కాబట్టి తాతంటే చంద్రబాబే అని పేర్కొంటూ గురువారం రాత్రి ప్రధాన వెబ్‌సైట్లన్నీ రాశాయి. కొద్దిసేపటికి అసలు చంద్రబాబు పేరుతో షేర్లే లేనప్పుడు ఆయన మనవడికి గిఫ్ట్ ఎలా ఇస్తారని కొందరు లోకేశ్‌తో ధర్మసందేహాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో తమ కోటరీ పత్రికలను ఈ తప్పు సరిదిద్దమంటూ పురమాయించారు. తెల్లారేసరికి తమ అనుకూల పత్రికలన్నింటిలో తాత బాలకృష్ణ ఈ షేర్లను దేవాన్స్‌కు బహుమానంగా ఇచ్చారంటూ రాయించారు.

తప్పు మీద తప్పు..

తాత పేరు విషయంలో తడబడ్డ చంద్రబాబు అండ్ కో.. దీన్ని సరిదిద్దుకునే క్రమంలో మరోసారి అడ్డంగా దొరికిపోయింది. అసలు 2019 మార్చి 22న ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో బాలకృష్ణ తన పేరుమీద హెరిటేజ్ షేర్లు ఉన్న విషయాన్నే పేర్కొనలేదు. అది మరిచిపోయి, తాతంటే చంద్రబాబు కాదు.. బాలయ్య అంటూ బుకాయించే ప్రయత్నం చేశారు. 2019 అఫిడవిట్‌లో బాలకృష్ణ తనకు రామకృష్ణ సినీ స్టూడియోస్‌లో రూ.12 కోట్ల విలువైన 12 శాతం వాటా, సికింద్రాబాద్‌లోని ఒక సంస్థలో రూ.7 లక్షల విలువైన ఏడోవంతు వాటా, క్లాసిక్ ఇన్ఫోటెక్‌లో 25 శాతం వాటా (విలువ 19.21 కోట్లు), 27 రిలయన్స్ పెట్రోలియం షేర్లు (విలువ రూ.7,310), ఎన్‌బీకే ఫిల్మ్‌లో రూ.50,000 విలువైన వాటాలు ఉన్నట్లు మాత్రమే పేర్కొన్నారు. తన వద్ద మొత్తం 5 కంపెనీలకు సంబంధించి మొత్తం రూ.31.28 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు మాత్రమే తెలిపారు. ఎక్కడా హెరిటేజ్ ఫుడ్ షేర్లు ఉన్నట్లు ప్రకటించలేదు. మరి తన దగ్గర లేని షేర్లను ఇప్పుడు మనవడు దేవాన్స్‌కు బాలయ్య ఎలా ఇచ్చాడో లోకేశ్ చెప్పాలి.

స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలుపలేదెందుకు?

దేవాన్స్ పేరిట 2017-18లో హెరిటేజ్ షేర్లు లేవు.



	such deposit					
(iii)	Details of investment in Bonds, Debentures/Shares and units in companies/Mutual Funds and others and the amount	Rs.31,28,66,900/- (As per Annexure No: 1.2)	Rs.42,36,31,779/- (As per Annexure No: 2.2)	Rs. 6,750/-	Rs.15,36,87,672/- (As per Annexure No: 4.2)	Not Applicable
(iv)	Details of investment in NSS, Postal Savings, Insurance Policies	Rs. 5,38,06,267/-	Rs. 93,53,878/-	NIL	Rs.36,83,326/-	Not Applicable



ANNEXURE NO. 1
Name: BALAKRISHNA N
Relation: Self

Annexure No.	Description	Details	Amount
Annexure No. 1.2	Details of investments in Bonds, Debentures/Shares and Units in companies/Mutual Funds and Others and the amount	12% share of interest in the Partnership firm M/s RamaKrishna Horticulture Cine Studios, Nacharam, Hyderabad. Extent: Ac 4.06 Market Value:Rs.12,00,00,000/-	120000000
		1/7 share of interest in the Property at Ghasmandy, RP road, Secunderabad. Extent: 1000 sq.fts. Market Value:Rs 7,00,000/-	700000
		Interest in Classic Infotech LLP (25%)	19210[illegible]590
		Shares in Reliance Petroleum Ltd (27 Shares)	7310
		Investment in NBK Films LLP	50000
		Sub Total	312[illegible]

బాలకృష్ణ 2019 ఎన్నికల అఫిడవిట్‌లో హెరిటేజ్ ప్రస్తావనే లేని షేర్ల వివరాలు తెలియజేసే భాగం

అంటే 2018-19లోనే హెరిటేజ్ షేర్లు దేవాన్స్ పేరిట బదిలీ అయ్యి ఉండాలి. దేవాన్స్ నాయనమ్మ భువనేశ్వరి కంపెనీ ఎండీ, తల్లి బ్రాహ్మణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.. ఇలా ప్రమోటర్లకు రక్త సంబంధీకుడైన దేవాన్స్ పేరిట ఏకంగా కోటి రూపాయలకు పైగా విలువైన 26,440 షేర్లు బదలాయింపు జరిగితే అది తప్పకుండా స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి తెలియజేయాల్సిందేనని కంపెనీ సెక్రటరీలు స్పష్టం చేస్తున్నారు. 2018-19 ఆర్థిక ఏడాదికి స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని పరిశీలిస్తే మనవడి పేరిట షేర్లు వచ్చినట్లు భువనేశ్వరి కానీ, కొడుకు పేరిట షేర్లు వచ్చినట్లు లోకేశ్ కానీ ఎక్కడా పేర్కొనలేదు. ఇది కచ్చితంగా కార్పొరేట్ గవర్నెన్స్ నిబంధనలు ఉల్లంఘించడం కిందకే వస్తుంది. ఇలా ఒక వ్యక్తి పేరు మీద ఉన్న షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రమేయం లేకుండా మరో వ్యక్తికి ఎలా బదలాయిస్తారో, ఆ మాయ ఏంటో స్టాక్ మార్కెట్లో తలపండిన వాళ్లకు కూడా మైండ్ బ్లాంక్ అయ్యేలా చేస్తోంది. దీన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎల్లో గ్యాంగ్ ఇంకో కొత్త డ్రామాకు తెరతీసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

రాజధాని అక్రమాలపై సిట్

▶ మొదటి పేజీ తరువాయి

రఘురామ్ రెడ్డి

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కీలక విధానాలు, ప్రాజెక్టులు, పథకాలు, కార్పొరేషన్లు, సొసైటీలు, కంపెనీలు తదితరాలపై సమీక్షించేందుకు జీవో 1411 ద్వారా గతేడాది జూన్ 26న మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటైన విషయం తెలిసిందే. సీఆర్‌డీఏ ప్రాంతంలో భూ సేకరణతోపాటు పలు ప్రాజెక్టుల్లో విధాన, న్యాయ పరమైన లోపాలతోపాటు నకిలీ లావాదేవీలు, ఆర్థిక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఉప సంఘం గుర్తించింది.

పాత్రధారులు, సూత్రధారులెవరో తేల్చాలనే..

రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) పరిధిలో భారీ అక్రమాలు జరిగినట్లు మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించింది. ఈ నివేదికపై గత అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర చర్చ జరిగింది. ఎవరెవరు అసైన్డ్ భూములు కొన్నారు? ఎవరెవరు ఎక్కడెక్కడ ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా భూములు కారుచౌకగా దక్కించుకున్నారనే వివరాలను పేర్లు, సర్వే నంబర్లతో సహా సభలో వివరించారు. ఈ నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. తమ నుంచి బలవంతంగా అసైన్డ్ భూములను కొన్నట్లు కొందరు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఈ మేరకు కేసులు కూడా నమోదయ్యాయి. ఇన్‌సైడర్ ట్రేడింగ్ వ్యవహారంతోపాటు రాజధాని భూకుంభకోణంలో సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు, నాటి

మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, వారి బినామీల హస్తం ఉందని రిజిస్ట్రేషన్ లావాదేవీలు, భూముల కొనుగోలు సాక్షిగా తేలిపోయింది. అందువల్ల ఈ వ్యవహారంలో పాత్రధారులు, సూత్రధారులను తేల్చడంతోపాటు మొత్తం అక్రమాలను బట్టబయలు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందానికి పూర్తి స్థాయి అధికారాలు అప్పగిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది.

బినామీల పేరుతో కారుచౌకగా కొనుగోలు

రాజధాని ఎక్కడ వస్తుందో ముందే తెలిసినందున గత పాలకులు.. డ్రైవర్లు, పనివాళ్లు, బంధువుల పేర్లతో కారు చౌకగా భూములు కొన్నారు. ఇలా టీడీపీ పెద్దలు అమరావతి ప్రాంతంలో 4,075 ఎకరాల భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని మంత్రివర్గ ఉప సంఘం పేర్కొంది. సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ 14.22 ఎకరాలు తాడికొండ మండలం కంతేరులో కొనింది. అప్పటి టీడీపీ నేత లంకా దినకర్ (లోకేశ్ బినామి), జీవీఎస్ ఆంజనేయులు, లింగమనేని రమేష్, పయ్యావుల కేశవ్, అప్పటి మంత్రి నారాయణ, కంభంపాటి స్వాతి (కంభంపాటి రామ్మోహన్‌రావు కుటుంబీకురాలు)లాంటి వారెందరో ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా భూములు కొన్నారు. బంధువుల పేర్లతోనే కాకుండా బినామీల పేర్లతో కూడా భూములు కొన్నారు.

సరిహద్దులు మార్చి భారీగా లబ్ధి

చంద్రబాబు అండ్ కో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌తో సరిపెట్టుకో లేదు. లంక, పోరంబోకు, ప్రభుత్వ భూములనూ వదల్లేదు. సీఆర్‌డీఏ సరిహద్దులు సైతం మార్చారు. కోర్ రాజధానిని జూలై 2015లో 395 చదరపు కిలోమీటర్ల మేర ప్లాన్ చేశారు. అయితే వ్యవహారాలన్నీ చక్కబెట్టుకుని 2016లో దానిని 217 చదరపు కిలోమీటర్లకు తగ్గించారు. తమ భూమిని ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వకుండా కాపాడుకుని అధిక విలువ పొందడమే లక్ష్యంగా వ్యవహరించారు. రింగ్ రోడ్డును కూడా వాళ్లకు అనుకూలంగా మార్చుకున్నారు.

లేని భూములు ఇచ్చి.. కోట్లకు పడగలెత్తి..

అనంతవరంలో భూబాగోతం మరోరకంగా సాగింది. లేని ప్రభుత్వ భూమి, పోరంబోకు భూములిచ్చి ప్లాట్లు తీసుకున్నారు. ఐనవోలులో 2.98 ఎకరాలు, బోరుపాలెం, కేఆర్ పాలెంలో 6.47 ఎకరాలు లేని భూమిని ఇచ్చినట్లుగా చూపి ప్లాట్లు దక్కించుకున్నారు. లింగాయపాలెంలో మొత్తం 158 ఎకరాల ప్రభుత్వ భూమి.. నేలపాడు, పిచ్చుకాయలపాలెంలో 9 ఎకరాలు, శాఖమూరులో 3 ఎకరాలు, వెలగపూడిలో 3 ఎకరాలు తీసుకున్నారు. చట్ట విరుద్ధంగా అసైన్డ్ భూములను కై వసం చేసుకున్నారు. శివాయ్ జమీందార్ పేరుతో జీఓలు ఇచ్చి దాదాపు 289 ఎకరాలను బదలాయించుకున్నారు. చెరువుల భూముల విషయంలోనూ ఇలాగే చేశారు. కాగా, ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు తక్కువ ధరకు కట్టబెడుతూ, ప్రభుత్వ సంస్థలకు మాత్రం అధిక ధరలకు ఇచ్చిన వైనం కూడా వెలుగు చూసింది.

సీఐడీ విచారణలోనూ అక్రమాలు బట్టబయలు

రాజధాని ప్రాంతంలో చంద్రబాబు అండ్ కో సాగించిన ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై సీఐడీ దర్యాప్తులో తీగలాగితే డొంక కదిలింది. అమరావతిని రాజధానిగా నిర్ణయించడంలో ప్రధాన పాత్ర పోషించిన అప్పటి మంత్రి పి.నారాయణ తన సమీప బంధువులు, విద్యా సంస్థల్లో పనిచేసే సిబ్బంది పేర్లతో ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా భూములు కొన్నారు. వందలాది మంది తెల్లకార్డుదారులు భారీగా భూములు కొనుగోలు చేసిన విషయం కూడా బట్టబయలైంది.

సిట్ విధి విధానాలు..

- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై సీఆర్‌పీసీ నిబంధనల ప్రకారం దర్యాప్తు.
- అవసరమైతే కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో కలిసి పని చేయొచ్చు. సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవచ్చు.
- అవసరమైన పక్షంలో విచారణ నిమిత్తం ఎవరినైనా పిలిపించి, ప్రశ్నించే సంపూర్ణ అధికారం. వారి వాదనను సిట్ రికార్డు చేస్తుంది.
- భూ లావాదేవీలు, ఇతర వ్యవహారాలకు సంబంధించిన ఏ రికార్డులనైనా పరిశీలించే అధికారం.
- అన్ని ప్రభుత్వ శాఖలు, అధికారులు 'సిట్' కోరిన సమాచారాన్ని అందజేయడంతోపాటు సంపూర్ణ సహకారం అందించాలి.

పక్కా ఇన్‌సైడర్ ట్రేడింగ్

రాజధాని ముసుగులో అమరావతి వేదికగా గత సర్కారు పాలనలో అంతులేనన్ని అక్రమాలు జరిగాయని మంత్రివర్గ ఉప సంఘం అధ్యయనంలో తేలింది. గత పాలకులు రాజధాని నూజివీడులో వస్తుందని ఒకసారి, మరో చోట వస్తుందని మరో సారి, ఇంకో చోట వస్తుందని ఇంకోసారి.. లీకులిచ్చి సామాన్యులు భూములు కొనుగోలు చేసి నష్టపోయేలా చేశారు. పాలక పెద్దలు మాత్రం ఎక్కడ రాజధాని వస్తుందో అక్కడే కారుచౌకగా భూములు కొన్నారు. ఇలా వారు ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారు. ఇందుకు కొన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఆధారంగా ఉన్నాయని మంత్రివర్గ ఉప సంఘం నివేదిక మేరకు ప్రభుత్వం అసెంబ్లీలోనే బట్టబయలు చేసింది. 2014 జూన్ నుంచి 2014 డిసెంబర్ మధ్య రాజధాని ప్రకటనకు ముందు.. వాస్తవ రాజధాని ప్రాంతంలో అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరెవరు భూములు కొన్నారో ఆధార సహితంగా వివరాలు వెల్లడించిన విషయం తెలిసిందే.

తెలంగాణ ఎంసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఎంసెట్ దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు సాయంత్రం 5 గంటల వరకు 76 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో ఇంజనీరింగ్ ఎంసెట్ కోసం 44 మంది, అగ్రికల్చర్ ఎంసెట్ కోసం 32 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

కార్టూన్



అంత రిస్క్ తీసుకోవద్దంటున్నార్సార్! భద్రతలాగే స్వాగత కార్యక్రమాలు కూడా వాళ్లే చూసుకుంటారట!

హర హర మహాదేవ శంభో శంకర

సాక్షి, నెట్‌వర్క్: హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో రాష్ట్రవ్యాప్తంగా శివాలయాలు పులకించాయి. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ఆలయాలకు చేరుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. దక్షిణ కైలాసంగా పేరొందిన చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెల్లవారుజామున 3 గంటల నుంచే భారీ సంఖ్యలో భక్త జనం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు శాస్త్రోక్తంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లు ఇంద్ర విమానం–చప్పరంపై ఊరేగారు. రాత్రి స్వామివారు నంది వాహనంపై, అమ్మవారు సింహ వాహనంపై పట్టణంలోని నాలుగుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. శనివారం మరో ప్రధాన ఘట్టమైన రథోత్సవం నిర్వహణకు స్వామివారి రథాన్ని సిద్ధంగా ఉంచారు. ఆలయంలో అడుగడుగునా ఏర్పాటు చేసిన పుష్పాలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

వైభవంగా మల్లన్న బ్రహ్మోత్సవ కల్యాణం

శ్రీశైలంలో శుక్రవారం అర్ధరాత్రి శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల బ్రహ్మోత్సవ కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మహా శివరాత్రి పర్వదిన ఘడియలు ప్రారంభం కాగానే శ్రీమల్లికార్జునస్వామిని వరుడిగా తీర్చిదిద్దే పాగాలంకరణ మొదలైంది. ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించడానికి వచ్చిన వేలాదిమంది భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. 11 మంది రుత్విక్కులు స్వామి వారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.

మహా శివరాత్రి సందర్భంగా భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

- శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రోక్తంగా అభిషేక పూజలు
- వైభవంగా శ్రీశైలం మల్లన్న బ్రహ్మోత్సవ కల్యాణం
- ప్రభల కాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయిన కోటప్పకొండ
- విశాఖ సాగర తీరాన కోటి లింగాలకు మహా కుంభాభిషేకం

విశాఖ ఆర్కే బీచ్‌లో ఏర్పాటుచేసిన కోటి లింగాలు

విశాఖ ఆర్కే బీచ్‌లో కోటి శివలింగాలకు మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్న సుబ్బరామిరెడ్డి, స్వామీజీలు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర

శివనామస్మరణతో హోరెత్తిన సాగరతీరం

సుబ్బరామిరెడ్డి లలితా కళాపరిషత్ ఆధ్వర్యంలో విశాఖ సాగరతీరంలో శుక్రవారం మహా కుంభాభిషేకాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి, స్వాత్మానందేంద్ర స్వామి పర్యవేక్షణలో కోటి లింగాలకు పూజలు నిర్వహించారు.

విజయవాడ యనమలకుదురులో ప్రభల ధగధగలు

కోటప్పకొండలో విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్న ప్రభలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంద్ర విమానం, చప్పరంపై విహరిస్తున్న స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు

వైభవంగా కోటప్పకొండ తిరునాళ్లు

గుంటూరు జిల్లా నరసరావుపేటలో కోటప్పకొండ తిరునాళ్ల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన విద్యుత్ ప్రభల కాంతులతో కోటప్పకొండ దేదీప్యమానంగా వెలిగిపోయింది.

రామతీర్థంలో శివనామ స్మరణ

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థానికి భక్తులు పోటెత్తారు. వైష్ణవ దేవాలయం అయినప్పటికీ ఏటా శివరాత్రికి లక్షలాది మంది భక్తులు హాజరై పూజలు చేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. సాక్షాత్తూ శ్రీరాముడే రామక్షేత్రంలో శివుని మంత్రాన్ని జపించారని భక్తులు విశ్వసిస్తారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే గాకుండా ఒడిశా రాష్ట్రం నుంచి కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. భోగాపురం, పూసపాటిరేగ, లావేరు, రణస్థలం, భీమిలి, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి మత్స్యకారులు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రతిమను మధ్యలో ఉంచి చుట్టూ వృత్తంలా ఏర్పడి సంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేశారు.

516-ఇ జాతీయ రహదారికి అటవీ అనుమతులు

- రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు ఏజెన్సీలో రోడ్డు నిర్మాణం
- ఆరు ప్యాకేజీల్లో రూ.1,500 కోట్లతో 406 కిలోమీటర్ల మేర పనులు
- మొదటగా మూడు ప్యాకేజీలకు ఆమోదం తెలిపిన కేంద్రం
- 137 కిలోమీటర్లకు రూ. 457 కోట్లతో మార్చిలో టెండర్లు

సాక్షి, అమరావతి: చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారి (ఎన్‌హెచ్–16) మార్గంలో రాజమహేంద్రవరం నుంచి విజయనగరంవరకు నిర్మించే మరో జాతీయ రహదారి (516–ఇ)కి అటవీ అనుమతులు మంజూరయ్యాయి. దీంతో రహదారి నిర్మాణ పనులు త్వరలో మొదలు కానున్నాయి. రాజమహేంద్రవరం నుంచి రంపచోడవరం, రంపచోడవరం నుంచి కొయ్యూరు, కొయ్యూరు నుంచి లంబసింగి, లంబసింగి నుంచి పాడేరు, పాడేరు నుంచి అరకు, అరకు నుంచి గొడార్ మీదుగా శృంగవరపు కోట, విజయనగరం వరకు ఆరు ప్యాకేజీలుగా విభజించారు. మొత్తం రూ. 1,500 కోట్ల అంచనాలతో 406 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్‌లు తయారుచేసి కేంద్రానికి సమర్పించింది. ఇందులో మొదటగా మూడు ప్యాకేజీల కింద 137 కిలోమీటర్లకు గాను రూ. 457 కోట్ల పనులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ పనులకు మార్చిలో టెండర్లు ఖరారు చేయనున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చెబుతున్నారు. 2017లోనే ఈ రహదారి నిర్మాణానికి కేంద్రం అనుమతిచ్చింది. ఆ తర్వాత జాతీయ రహదారి నంబర్ 516–ఇ గా నోటిఫికేషన్ జారీ చేసింది. రహదారి నిర్మాణానికి డీపీఆర్‌లు పూర్తి చేయాలని కేంద్రం గతంలో సూచించినా.. గత టీడీపీ ప్రభుత్వం వినలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టులో పురోగతి వచ్చింది. గతేడాది అక్టోబరులో డీపీఆర్‌లు తయారుచేసి కేంద్రానికి పంపి అనుమతులు సాధించింది.

అధిక శాతం ఘాట్ రోడ్డు నిర్మాణమే..

గిరిజన గ్రామాల మీదుగా ఉండే ఈ జాతీయ రహదారిలో అధిక శాతం రెండు వరుసల ఘాట్ రోడ్డు నిర్మాణమే ఉంటుంది. ప్రస్తుతం రాజమండ్రి నుంచి విజయనగరం వరకు ఎన్‌హెచ్–16 (చెన్నై–కోల్‌కతా) వయా.. తుని, అన్నవరం, అనకాపల్లి మీదుగా 227 కిలోమీటర్ల వరకు పొడవు ఉంది. ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ నిర్మించే కొత్త జాతీయ రహదారి 516–ఇ పొడవు 406 కిలోమీటర్లు ఉంటుంది. పర్యాటకంగా, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధితో పాటు మావోయిస్టుల ప్రాబల్యం తగ్గించేందుకు కేంద్రం ఈ జాతీయ రహదారి చేపట్టినట్లు ఎన్‌హెచ్‌ఏఐ వర్గాలు పేర్కొంటున్నాయి. విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఈ రహదారికి ప్రాధాన్యత ఏర్పడనుంది. భద్రాచలంకు ఈ ఏజెన్సీ ప్రాంతాలు దగ్గరగా ఉండటంతో తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చే వారికి ఈ జాతీయ రహదారి వెసులుబాటుగా ఉంటుంది.

టీడీపీ గూండాల అరాచకం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే విడదల రజని మరిది కారుపై బండరాళ్లతో దాడి
- సామాజికవర్గం పేరుతో దూషణలు
- గ్రామాల్లో ఎమ్మెల్యేను తిరగనిచ్చేదిలేదంటూ హెచ్చరికలు

దాడిలో ధ్వంసమైన కారు వెనుక అద్దం

చిలకలూరిపేట: టీడీపీకి చెందిన గూండాలు బండరాళ్లు, కర్రలు, మారణాయుధాలతో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రయాణిస్తున్న కారుపై దాడికి తెగబడ్డారు. కారులో గుంటూరు జిల్లా చిలకలూరిపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే విడదల రజని ఉన్నట్లు భావించి జరిపిన దాడిలో ఆమె మరిది విడదల గోపీనాథ్, మరో ఆరుగురు గాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. రజని స్వగ్రామం పురుషోత్తమపట్నంలో పార్టీ కార్యకర్తలు ఐదు భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాటుచేశారు. వీటిని గురువారం రాత్రి ఆమె మరిది గోపీనాథ్ తన మిత్రులైన పార్టీ ఇతర నేతలతో కలిసి కోటప్పకొండ సమీపంలోని ఈటీ జంక్షన్‌కు చేర్చి, రాత్రి ఒంటిగంట సమయంలో తిరుగు ప్రయాణమయ్యారు.

ఒక్కసారిగా బండరాళ్లతో దాడి

మండలంలోని కమ్మవారిపాలెం, మద్దిరాల, యడవల్లి గ్రామాలకు చెందిన టీడీపీలోని ఓ సామాజికవర్గం నేతలు, కార్యకర్తలు ప్రభల వద్ద మైకులతో అందరూ ఒకేచోటకు చేరుకోవాలని ప్రకటించారు. ఈ విషయం తెలీని గోపీనాథ్, అతని అనుచరులు కారులో అదే మార్గంలోకి వచ్చారు. దీంతో 200 మందికి పైగా ఉన్న టీడీపీ వర్గీయుల గుంపు వారి కారుకు ట్రాక్టర్‌ను అడ్డుగా పెట్టి ఒక్కసారిగా బండరాళ్లు విసరటం ప్రారంభించారు. ఎక్కడ్రా మీ ఎమ్మెల్యే.. మా సామాజికవర్గానికి చెందిన నియోజకవర్గంలో ఆమె ఎలా గెలుస్తుందంటూ సామాజికవర్గం పేరుతో దుర్భాషలకు దిగారు. ఎమ్మెల్యేను గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని బెదిరించారు. ఈ సమయంలో కారును డ్రైవర్ చాకచక్యంగా తప్పించగా గోపీనాథ్ బైక్‌పై వెళ్లిపోయారు. ఈ ఘటనలో గోపీనాథ్‌తో పాటు కారులో ఉన్నవారికి గాయాలయ్యాయి. అనంతరం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కారు అద్దాలతో పాటు ముందు భాగం ధ్వంసమైంది. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు రేంజ్ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ హెచ్చరించారు.

దాడి దుర్మార్గం
మంత్రి శ్రీరంగనాథరాజు

మాట్లాడుతున్న మంత్రి శ్రీరంగనాథరాజు, పక్కన ఎమ్మెల్యే రజని, గోపీనాథ్

టీడీపీ వర్గీయుల దాడి దుర్మార్గమని గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యే ఆధిపత్యాన్ని ఓర్వలేకే ఈ దాడిని చేసినట్లుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడి ఎవరిని టార్గెట్ చేసి చేశారో టీడీపీ గూండాల వ్యాఖ్యల బట్టి అర్థమవుతోందని ఎమ్మెల్యే రజని అన్నారు.

లక్షల్లో ఫీజులు.. పురుగులతో భోజనం

- టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి కళాశాలలో దుర్మార్గం
- ప్రశ్నించిన విద్యార్థులను సెల్లార్లలో బంధించిన యాజమాన్యం

సెల్లార్‌లో విద్యార్థులను బంధించిన దృశ్యం

గాజువాక: టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు చెందిన వైజాగ్ డిఫెన్స్ అకాడమీ గాజువాక క్యాంపస్‌లో దుర్మార్గం చోటు చేసుకుంది. అడ్మిషన్ సమయంలో తమకు ఇస్తామన్న సౌకర్యాలను ఎందుకివ్వడం లేదని ప్రశ్నించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం బంధించింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు గేట్లను తెరిపించి విద్యార్థులను చెర నుంచి విడిపించారు. శుక్రవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు పలు విషయాలను వివరించారు. వారి కథనం ప్రకారం.. వైజాగ్ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం ఇంటర్‌తోపాటు ఆర్మీ, నేవీలో చేరడానికి అవసరమైన శిక్షణ, ఉద్యోగం గ్యారంటీ, విశాలమైన ఆట స్థలం, హార్స్ రైడింగ్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలతో పాటు హాస్టల్‌లో మంచి భోజనం కల్పిస్తామని అడ్మిషన్ల సమయంలో చెప్పింది. దీంతో వైఎస్సార్, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చి దాదాపు 400 మంది విద్యార్థులు చేరారు. అయితే, అడ్మిషన్ల సమయంలో చెప్పిన సౌకర్యాలేవీ కల్పించకపోగా.. పురుగులతో కూడిన భోజనం పెడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. మొదట్లో రూ. 1.40 లక్షల ఫీజు చెప్పిన యాజమాన్యం తమ నుంచి రూ. 1.90 లక్షలను వసూలు చేసిందని పేర్కొన్నారు. ఆటల కోసం దూరంగా ఉన్న జీవీఎంసీ గ్రౌండ్‌కు తీసుకెళ్తున్నారని, హార్స్ రైడింగ్ ఊసెత్తడం లేదని, స్విమ్మింగ్ పూల్ లేదని తెలిపారు. ఎన్నిసార్లు కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని చెప్పారు. దీంతో వైజాగ్ డిఫెన్స్ అకాడమీ మెయిన్ బ్రాంచ్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి బయలుదేరుతుంటే ఇలా సెల్లార్లలో పెట్టి అడ్డుకున్నారని వివరించారు. విద్యార్థుల ఆవేదనను విన్న గాజువాక సీఐ సూరినాయుడు కళాశాలలో దర్యాప్తు చేస్తున్నారు. గాజువాక బ్రాంచ్ అడ్మిన్‌స్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్‌రావుతో విద్యార్థుల సమక్షంలో సీఐ మాట్లాడారు. 5 రోజుల్లో సదుపాయాలన్నీ కల్పిస్తామని భాస్కర్‌రావు హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

శివరాత్రి వేళ విషాదం

కోటేశ్వరరావు(ఫైల్), శివాజీ (ఫైల్)

యడ్లపాడు(చిలకలూరిపేట): మహాశివరాత్రి పర్వదినం రోజే రెండు కుటుంబాల్లో విషాదం అలుముకుంది. చేదుకో కోటయ్య అంటూ సంప్రదాయబద్ధంగా గుంటూరు జిల్లా నరసరావుపేటలోని కోటప్పకొండకు ప్రభతో పాటు వెళ్తున్న ఎడ్లబండ్లను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడుకు చెందిన నిమ్మగడ్డ కోటేశ్వరరావు (65) అక్కడికక్కడే మృతిచెందగా, కొండూరి శివాజీ (61) ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలొదిలాడు. పెదగొట్టిపాడుకు చెందిన ఇంద్రపల్లి శ్రీరాములు, నిమ్మగడ్డ గోపాలకృష్ణ, ముట్లూరి ప్రసాద్, మారెళ్ల మల్లేశ్వరరావులతో పాటు కర్నూలు జిల్లా నుంచి ముఠా పనుల నిమిత్తం వచ్చిన నాగళ్ల రాజేష్, నాగళ్ల సాయంకు గాయాలయ్యాయి. వీరిని గుంటూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో పలు ఎడ్లబండ్లు ధ్వంసమై, ఒక ఎద్దు తీవ్రంగా గాయపడింది. యడ్లపాడు మండలం తిమ్మాపురం 16వ నంబర్ జాతీయ రహదారిలో శుక్రవారం తెల్లవారుజామున విజయవాడ నుంచి కడప జిల్లాకు వెళ్తున్న పార్సిల్ లారీ వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజని సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని తెలిపారు. బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని చెప్పారు.

పీసీసీ కార్యవర్గ ప్రతిపాదనలు ఆమోదం

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పీసీసీ కార్యవర్గ కమిటీ ప్రతిపాదనలను ఏఐసీసీ ఆమోదించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. రాష్ట్రంలో 11 మంది ఉపాధ్యక్షులు, 18 మంది ప్రధాన కార్యదర్శులతో కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేశారు. 29 మంది సభ్యులతో సమన్వయ కమిటీని నియమించారు. పీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్ చైర్మన్‌గా 12 మంది సభ్యులతో రాజకీయ వ్యవహారాల కమిటీని ఏర్పాటు చేశారు.

విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు

ప్రతిపాదించిన ఏపీఈఆర్‌సీ

సాక్షి, అమరావతి: విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కొన్ని ప్రణాళికలను ప్రతిపాదించింది. ఇందుకు వినియోగదారుల శ్రేయస్సు, విద్యుత్ సంస్థల ఆర్థిక పరిపుష్టిని ప్రామాణికంగా తీసుకున్నట్టు తెలిపింది. ఈ విషయాలపై ఏపీఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ వివరాలను రాష్ట్ర ఇంధన పొదుపు సంస్థ సీఈవో ఎ. చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం మీడియాకు వివరించారు. విద్యుత్ రంగానికి వినియోగదారుడినే ప్రధాన కేంద్ర బిందువుగా ఉంచడం, అన్ని స్థాయిల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, నాణ్యత, సామర్థ్యాలను మెరుగుపరచడం, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, పంపిణీ నష్టాలను తగ్గించడం, చౌకైన, నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేయడంపై ప్రధానంగా సంస్థలు దృష్టి పెట్టాలని నాగార్జునరెడ్డి అభిప్రాయపడ్డారు. పొదుపు పాటించేందుకు ప్రాధాన్యతనివ్వాలని టారిఫ్ ఆర్డర్‌లోనే పేర్కొన్నట్టు తెలిపారు. చౌకైన నిరంతర విద్యుత్ అందుబాటులో ఉన్నప్పుడే పారిశ్రామిక రంగంతో సహా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమన్నారు.

ఏపీఈఆర్‌సీ సభ్యుల నియామకం

కాగా, ఏపీఈఆర్‌సీ సభ్యులుగా పి.రాజగోపాల్‌రెడ్డి, ఠాకూర్ రామ్‌సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ శుక్రవారం జీవో విడుదల చేశారు. విద్యుత్ రంగం సమీక్ష కోసం గతంలో ప్రభుత్వం నియమించిన కమిటీకి రాజగోపాల్‌రెడ్డి నేతృత్వం వహించారు. రామ్‌సింగ్ గతంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో డైరెక్టర్‌గా పనిచేశారు.

రాయలసీమ కరువు నివారణకు ప్రపంచ బ్యాంకు సాయం

- రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకారం
- ప్రాథమిక ప్రాజెక్టు నివేదికను పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన
- రూ.33,869 కోట్ల అంచనాతో పీపీఆర్‌ను సిద్ధం చేసిన జలవనరుల శాఖ
- దీనిపై ప్రపంచ బ్యాంకు ఆమోదముద్ర వేస్తే.. తక్కువ వడ్డీకే రుణం లభ్యతకు అవకాశం

సాక్షి, అమరావతి: కరువుకు నెలవుగా మారిన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించడానికి ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించింది. రాయలసీమ కరువు నివారణ ప్రణాళిక అమలుకు ప్రాజెక్టు ప్రాథమిక నివేదికను(పీపీఆర్) తయారుచేసి.. పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. రూ.33,869 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన పీపీఆర్‌ను ప్రపంచ బ్యాంకుకు పంపేందుకు జలవనరుల శాఖ కసరత్తు చేస్తోంది. ఈ ప్రణాళిక అమలుకు ప్రపంచ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. తక్కువ వడ్డీకే రుణం లభిస్తుంది. ఈ నిధులతో కృష్ణా నదికి వరద వచ్చే 40 రోజుల్లో రాయలసీమ ప్రాజెక్టులను నింపేలా... కాలువలు, ఎత్తిపోతల పథకాల సామర్థ్యాన్ని పెంచే పనులను యుద్ధప్రాతిపదికపై పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నిధుల సమీకరణకు స్పెషల్ పర్పస్ వెహికల్

కృష్ణా, గోదావరి, వంశధార తదితర నదుల వరద జలాలను ఒడిసి పట్టి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రణాళిక రచించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు కొత్తగా చేపట్టే ప్రాజెక్టుల పనులను శరవేగంగా పూర్తి చేయడానికి అవసరమైన నిధుల సమీకరణకు స్పెషల్ పర్పస్ వెహికల్‌ను(ఎస్పీవీ) ఏర్పాటు చేయాలని జలవనరుల శాఖను ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తక్కువ వడ్డీకే రుణాలు సేకరించి, పనులు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. దాంతో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ సంప్రదింపులు జరుపుతున్నారు.

విధానాలు మార్చుకున్న ప్రపంచ బ్యాంకు

కొత్తగా చేపట్టే సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంక్ రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవు. పాత ప్రాజెక్టుల పునరుద్ధరణ.. ఆధునీకరణ.. నీటి యాజమాన్య పద్ధతుల అమలు వంటి పనులకు మాత్రమే రుణాలు మంజూరు చేస్తోంది. కానీ, ప్రభుత్వ వినతి మేరకు ప్రపంచ బ్యాంక్ తన విధానాలను మార్చుకోవడానికి అంగీకారం తెలిపింది. రాయలసీమ కరవు నివారణ ప్రణాళిక అమలుకు రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. బ్యాంకు సూచనల మేరకు.. కరువు నివారణ ప్రణాళిక అమలుకు రూ.33,869 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన పీపీఆర్‌ను రాష్ట్ర జలవనరుల శాఖ పంపనుంది. ఆ ప్రణాళికపై బ్యాంకు ఆమోదముద్ర వేస్తే.. దాని అమలుకు అయ్యే వ్యయంలో ఎంత వాటాను రుణం రూపంలో ఇచ్చే ఆంశాన్ని స్పష్టం చేస్తుంది. బ్యాంకు వాటాగా ఇచ్చే రుణానికి.. ప్రభుత్వ వాటాను జత చేసి కరువు నివారణ ప్రణాళికను అమలు చేయాలని జలవనరుల శాఖ నిర్ణయించింది.

బంగారు బల్లి.. మళ్లీ దర్శనం

శిలాతోరణంపై బంగారుబల్లి

బంగారు బల్లి అంటేనే తమిళనాడులోని కాంచీపురం కామాక్షి ఆలయం గుర్తుకొస్తుంది. అక్కడి ఆలయంలో బంగారు తొడుగులతో ఏర్పాటుచేసిన బల్లిని తాకితే సకల దోషాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. అలాంటిది నిజమైన బంగారు బల్లిని దర్శించే భాగ్యం తిరుమల కొండల్లో మాత్రమే కలుగుతుంది. అంతరించే జాతుల్లో చేరిన ఈ బంగారు బల్లి కొన్నేళ్లుగా కనిపించడం లేదు. అయితే శుక్రవారం మహాశివరాత్రి రోజు బంగారు బల్లి శ్రీవారి ఆలయానికి వెనుకనున్న శిలాతోరణంపై దర్శనమిచ్చింది. కాగా, మునుపు మహాశివరాత్రి నాడే (2016లో) బంగారు బల్లి చక్రతీర్థం వద్ద మహాశివలింగానికి అభిషేకం చేసే సమయంలో భక్తుల కంటపడటం విశేషం. – తిరుమల

బాలికపై సామూహిక లైంగిక దాడి

చిత్తూరు జిల్లాలో ఘటన

ఏర్పేడు (చిత్తూరు జిల్లా): ఓ దళిత బాలికపై ముగ్గురు యువకులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన చిత్తూరు జిల్లా ఏర్పేడులో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఏర్పేడు మండలంలోని పల్లం దళితవాడకు చెందిన బాలిక (15) పల్లం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. శుక్రవారం సాయంత్రం బహిర్భూమి కోసం పొలంలోకి వెళ్లింది. దీన్ని గమనించిన అదే దళితవాడకు చెందిన సాయి (22), వీరాస్వామి (21), అంకయ్య (23) బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని బాలిక ఏడుస్తూ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులు ముగ్గురూ పరారీలో ఉన్నారు.

నెట్టికంటుని సేవలో జస్టిస్ వెంకటరమణ

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.వెంకటరమణకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న అర్చకులు

గుంతకల్లు రూరల్: అనంతపురం జిల్లా గుంతకల్లు సమీపంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.వెంకటరమణ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

త్రికోటేశ్వరుని దర్శించుకున్న జస్టిస్ శ్యాంప్రసాద్

త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌ప్రసాద్, ఆయన కుటుంబసభ్యులు

నరసరావుపేట రూరల్: గుంటూరు జిల్లా కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వరస్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంప్రసాద్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

తెలుగులో కమ్యూనిస్ట్ మేనిఫెస్టో

సాక్షి, న్యూఢిల్లీ: తెలుగులోకి అనువదించిన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో పుస్తకాన్ని ఢిల్లీలోని సీపీఐ కేంద్ర కార్యాలయంలో సీనియర్ కమ్యూనిస్ట్ నేతలు ఆవిష్కరించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఐద్వా జాతీయ నేత పుణ్యవతి, వ్యవసాయ కార్మిక సంఘం, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 21వ తేదీని ప్రపంచవ్యాప్తంగా 'రెడ్ బుక్స్ డే'గా పాటించాలన్న పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

స్వేచ్ఛ, సమానత్వం కమ్యూనిజం లక్ష్యం

కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకం ఆవిష్కరణ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా

సాక్షి, అమరావతి: స్వేచ్ఛ, సమానత్వం కమ్యూనిజం లక్ష్యమని సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా అన్నారు. విజయవాడ హనుమాన్ పేటలోని కారల్ మార్క్స్, ఏంగెల్స్ విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదరికం లేని సమాజం కోసం కారల్ మార్క్స్, ఏంగెల్స్ పరితపించారని రాజా చెప్పారు. వారి భావాలను, ఆలోచనా విధానాలను కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకం ద్వారా ప్రతి ఒక్కరికీ అందించాలనే ఉద్దేశంతో లక్షన్నర పుస్తకాలు విక్రయించే కార్యక్రమానికి ఏపీలో శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను తెలుగులోకి అనువదించిన వారిని ఆయన అభినందించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ సమకాలీన సమస్యల పరిష్కారానికి కమ్యూనిజం ఒక్కటే మార్గమని చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ప్రజాశక్తి ఎడిటర్ ఎంవీఎస్ శర్మ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు గుర్రం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డి.రాజా. చిత్రంలో రామకృష్ణ, మధు తదితరులు

అసైన్డ్ భూములు సేకరించొద్దు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

సాక్షి, అమరావతి: నవరత్నాల పథకాల అమలులో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పేదల అసైన్డ్ భూములు, వారి సాగు భూములను సేకరించ వద్దని సీపీఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు విజయవాడలోని దాసరి భవన్‌లో శుక్రవారం జరిగిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానించింది. కోనేరు రంగారావు కమిటీ సిఫార్స్‌లు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఆమోదించిన సిఫార్స్‌లపై సీఎం వైఎస్ జగన్ దృష్టి పెట్టాలని సమావేశం కోరింది. సమావేశంలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తప్పిన రైలు ప్రమాదం

విజయవాడ సింగ్‌నగర్ వద్ద రైలు బోగీల మధ్య లింక్ తెగిన దృశ్యం (ఇన్‌సెట్‌లో) తెగిన లింక్

సాక్షి,విజయవాడ: షిర్డీ నుంచి కాకినాడ వెళ్లే ఎక్స్‌ప్రెస్‌కు శుక్రవారం ప్రమాదం తప్పింది. రైలు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి మధ్యాహ్నం 4.57 గంటలకు కాకినాడ బయలుదేరింది. విజయవాడ నార్త్ క్యాబిన్(సింగ్‌నగర్) వద్దకు వచ్చే సరికి రైలు మొదటి బోగీకి, రెండో బోగీకి మధ్య లింకు తెగిపోయింది. రైలు మధ్యలో ఆగిపోవడంతో ప్రయాణికులు కంగారుపడ్డారు. రైలు డ్రైవర్లు, గార్డ్ విషయాన్ని అధికారులకు తెలపడంతో సిబ్బంది మరమ్మతులు చేశారు.

ఉద్దేశపూర్వకంగానే పోలీసులపై తప్పుడు ప్రచారం

తుళ్లూరు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

తుళ్లూరు: కొంతమంది ఉద్దేశపూర్వకంగానే పోలీసులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని గుంటూరు జిల్లా తుళ్లూరు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి చెప్పారు. తుళ్లూరులోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణాయపాలెం ఘటనలో నమోదైన కేసులు ఎత్తివేయాలంటూ గురువారం ఆందోళనకారులు సచివాలయం రహదారిలో రాకపోకలకు భంగం కలిగించినట్టు తెలిపారు. హై సెక్యూరిటీ జోన్ కావడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ముందు జాగ్రత్తగా డ్రోన్‌ను వినియోగించామన్నారు. అయితే మహిళలు స్నానాలు చేసేటప్పుడు డ్రోన్ ఉపయోగించారనడం అవాస్తవమని, ఆ సాకుతో కానిస్టేబుల్‌పై కొంతమంది దాడికి పాల్పడ్డట్టు చెప్పారు. దాడికి పాల్పడ్డవారి దగ్గరే డ్రోన్ కెమెరా ఉందని.. తప్పు చేసినట్టు నిరూపిస్తే క్షమాపణ చెప్పేందుకు సిద్ధమన్నారు. జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్‌ని కులం పేరుతో ఎవరూ దూషించలేదని, ప్రైవేటు వ్యక్తుల ద్వారా డ్రోన్ వినియోగించారని మహిళల ఫిర్యాదుతో తనతో సహా, సీఐ శరత్‌బాబుపై కేసు నమోదు చేసినట్టు డీఎస్పీ చెప్పారు. మందడంలో రాకపోకలకు అంతరాయం కలిగించిన విషయంలో, ఎమ్మెల్యే రోజాని అడ్డుకున్న ఘటనలో పలువురిపై కేసులు నమోదు చేసినట్టు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి వివరించారు.

కొనసాగిన అమరావతి రైతుల దీక్షలు

తుళ్లూరురూరల్: అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించాలంటూ రైతులు చేస్తున్న ఆందోళనలు శుక్రవారానికి 66వ రోజుకు చేరాయి. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని కొందరు రైతులు మహాశివరాత్రిని పురస్కరించుకుని మొక్కుకునేందుకు కొందరు కోటప్పకొండకు తరలివెళ్లారు. పోలీసుల వ్యవహార శైలిని విమర్శిస్తూ, రాజధాని ప్రాంతంగా అమరావతిని కొనసాగించాలంటూ వెలగపూడి దీక్ష శిబిరంలో మహిళా రైతులు 24 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. జేఏసీ సభ్యుడు సుధాకర్‌బాబుపై తుళ్లూరు డీఎస్పీ వ్యవహారశైలిని, కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ పెదపరిమిలో మానవహారం, ర్యాలీలు నిర్వహించారు. మందడం, రాయపూడి, కృష్ణాయపాలెంల్లో రైతులు నిరసనలు తెలిపారు.

News on the move Sakshipost
SAKSHI POST

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ఇ.ఐ.డి. నెంబర్ ప్రకారం మరియు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు

టెండరు ప్రకటన నం. E(GS)/CN/11/2019-20 కి సవరణ
PUB/0217

క్ర.సం. 1 ప్రత్యేక సాంకేతిక ప్రమాణాలలో ప్రచురించబడిన విధంగా: ఇదే స్వభావం గల పని నిర్వచనం: కనీసం 5 KWp సామర్థ్యం గల సోలార్ పవర్ జనరేటింగ్ సిస్టమ్ సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట (గమనిక: ఇది గ్రిడ్ కనెక్టెడ్ లేదా ఆఫ్ గ్రిడ్ సిస్టమ్స్ యొక్క కనీస సామర్థ్యం) ఇప్పుడు ప్రత్యేక సాంకేతిక ప్రమాణాలలో సవరించబడిన విధంగా: కేంద్ర/ రాష్ట్ర/ స్థానిక ప్రభుత్వ సంస్థలు లేదా ప్రభుత్వ రంగ సంస్థలు (PSUలు) కు కనీసం 15 KWp బిల్డింగ్ - ఇంటిగ్రేటెడ్ ఫోటో వోల్టాయిక్ (BIPV) సోలార్ పవర్ జనరేటింగ్ సిస్టమ్స్ సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించు పనులను విజయవంతంగా పూర్తిచేసి ఉండాలి. గమనిక: ఇది గ్రిడ్ కనెక్టెడ్ లేదా ఆఫ్ గ్రిడ్ కనెక్టెడ్ సిస్టమ్స్ కనీస సామర్థ్యం.
పై టెండరు డాక్యుమెంట్‌లో చేసిన మార్పులు దిగువ విధంగా ఉన్నాయి.
అన్ని ఇతర నియమ నిబంధనలన్నింటిలో ఎట్టి మార్పు లేదు. దర్శించండి మా వెబ్‌సైట్ http://ireps.gov.in
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (వర్క్స్), సికింద్రాబాద్

టెండరు ప్రకటన నం.: 10/2019-20/E(GS)CN/GTLకు సవరణ
PUB/0218

ఐటం S.No.21 షెడ్యూల్ "A"లో ప్రచురించబడిన విధంగా: LT కేబుల్ రూట్ ఇండికేటర్స్ సరఫరా మరియు ఏర్పాటు చేయుట. ఇప్పుడు సవరించబడింది మరియు దిగువ విధంగా చదువుకోవలెను: 400mm వెడల్పు X 1000mm లోతు సైజు గల సాధారణ నేలలో కేబుల్ ట్రెంచ్ త్రవ్వుట మరియు కేబుల్ వేసిన తరువాత ఒరిజినల్ అరేంజ్‌మెంట్స్ ఏర్పాటు చేయుట.
ఐటం క్ర.సం.27. షెడ్యూల్ "A"లో ప్రచురించబడిన విధంగా: మెటల్ ఫ్లష్ బాక్స్ సరఫరా, అమర్చుట మరియు బిగించి ఉంచుట - అన్ని ఇతర కనెక్టెడ్ యాక్సెసరీస్ కంప్లీట్‌తో సహా కవర్ ప్లేట్‌తో 6 మాడ్యూల్ తయారీ: రోమ/క్రాల్‌ట్రీ/ లెగ్రాండ్/ వివెల్/ గోర్జ్ మెటల్ మాత్రమే. ఇప్పుడు సవరించబడినది మరియు దిగువ విధంగా చదువుకోవలెను: RDSO స్పెసిఫికేషన్ నం.RDSO/PE/SPEC/ 0123 (Rev.0)-2009 లేదా ఇదేవి దానితో ప్రకారం ల్యాంప్‌తో 30w AC LED స్ట్రీట్ లైట్ లేదా లూమినరీస్ సరఫరా, అమర్చుట, పరీక్షించుట మరియు పని చేయించుట. తయారీ: ఫిలిప్స్/ నివియా/ ఓప్రమ్/ సిమెల్ సెమి కండక్టర్స్/ సామ్‌సంగ్ మాత్రమే. లూమినరీ తయారీ: వోల్టాస్/ఫౌరూన్ ఆర్ట్/ బజాజ్/ ఫిలిప్స్/ ఓప్రమ్ మాత్రమే.
ఐటమ్ క్ర.సం.28. షెడ్యూల్ "A"లో ప్రచురించబడిన విధంగా: బాటమ్ 4mm మందం గల రెండు బిగెక్కలతో 16 మీటర్ల పాలిగాన్ హైమాస్ట్ మరియు టాలం 360mm యొక్క GLS టైప్ ఎలివేషన్ ల్యాంప్‌తో 3mm మందంతో టాప్ సెక్షన్ మరియు షాఫ్ట్ కోసం BSEN-10025 గ్రేడ్ S 355 JO స్టీల్ ప్లేట్‌తో టాప్ 150mm దయా, బేస్ ప్లేట్ కోసం IS 2062, దాని యాక్సెసరీస్‌తో 560mm దయా 25mm మందం సైజు కలిగిన బేస్ ప్లేట్ ఫ్యాబ్రికేషన్, రవాణా, సరఫరా మరియు స్థాపన. 12 మీటర్ల కోసం సింగిల్ సెక్షన్‌లో మరియు 16 మరియు 20 మీటర్ల కోసం 2 సెక్షన్లలో హాస్ట్ ఉంటుంది. హాస్ట్ పాలిడెన్ గాల్వనైజేషన్ ఉంటుంది మరియు 900 RPM యొక్క స్టీల్ రోప్ 6mm దయా (7/19) కనెక్షన్ డబుల్ డ్రమ్ వించ్/పవర్ టూల్ ఆపరేటింగ్ స్టీల్‌తో పాల్ ప్రేమ్, 2 పాయింట్ల సస్పెన్షన్ సిస్టమ్‌తో సహా IS 875 పార్ట్ 3 ప్రకారం 180 KMPH విండ్ వెలాసిటీ మరియు 16 మీటర్ల హైమాస్ట్ స్థాపన కోసం సహాయం 6.0 Cum పరిమాణంతో సేంద్ర త్రవ్వుపని మరియు PCC 1:4:8, 2.60 Cum M 20 గ్రేడ్ కాంక్రీట్ యొక్క 0.65 Cum పరిమాణంతో రిఫిల్లింగ్ మరియు 12mm/10mm/8mm రీఫిఫోర్స్డ్ స్టీల్ (110 Kgs), 10T/Sqm సామర్థ్యం కలిగిన సేంద్ర, యాంకర్ ప్లేట్ వ్యయంతో మరియు హైమాస్ట్ స్థాపన కోసం లేబర్ చార్జీలతో సహా పైన తెలుపబడిన మెటీరియల్స్ సప్లయిస్ మరియు కాంక్రీట్ మిక్స్ కంప్లీట్ మరియు మెయిన్ కేబుల్ టైలర్ కనెక్షన్స్ మరియు GLS టైప్ ఎలివేషన్ లీస్ట్ ల్యాంప్‌తో M24X800mm ఫౌండేషన్ బోల్ట్స్ కాలసిన పరిమాణంతో సింగిల్ స్ట్రీట్ మాటర్. తయారీ: బజాజ్/ వాల్టాస్/TRANSRAIL/ SKIPPER/ LAASMA. ప్రస్తుతం సవరించబడినది మరియు దిగువ విధంగా చదువుకోవలెను: మెటల్ ఫ్లష్ బాక్స్ సరఫరా, అమర్చుట మరియు కప్పి ఉంచుట- అన్ని ఇతర కనెక్టెడ్ యాక్సెసరీస్ కంప్లీట్‌తో సహా కవర్ ప్లేట్‌తో 6 మాడ్యూల్. తయారీ: రోమ/ క్రాల్‌ట్రీ/లెగ్రాండ్/ వివెల్/ గోర్జ్ మెటల్ మాత్రమే.
దిగువ తెలిపిన ఐటమ్‌ల కోసం షెడ్యూల్ "A" వివరణలో మార్పులు చేయబడినవి.
అన్ని ఇతర నియమనిబంధనలో ఎట్టి మార్పు లేదు.
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (వర్క్స్), సికింద్రాబాద్

టెండర్ ప్రకటన నం. 31-CWMLGD-ETENDER-1920 తేదీ: 14.02.2020
PUB/0219

టెండరు నం. 31-CWMLGD-ETENDER-1920 ముగింపు తేదీ: 16.03.2020న 15.00 గం.కు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్/ LGDS వారు ఇ-టెండర్లు కోరుచున్నారు. బిడ్డర్లు వారి అసలు/ సవరించిన బిడ్డను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే రాబాలు చేయగలరు. ఈ టెండర్‌కు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవేని అలాంటి మాన్యువల్ ఆఫర్ అందితే తిరస్కరించబడును.
కాంట్రాక్టర్లు IREPS పోర్టల్‌పై లభించే అంటే నెట్‌బ్యాంకింగ్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మొదలైనటువంటి ఆన్‌లైన్ పేమెంట్ విధానాల ద్వారా మాత్రమే టెండరు డాక్యుమెంట్ ధర, బయానా నిమిత్తం ఈ టెండరుకు సంబంధించి చెల్లింపులు చేసేందుకు అనుమతించబడతారు. డిమండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రిసిప్ట్, FDR మొ॥ వాటి ద్వారా మాన్యువల్ పేమెంట్లు అనుమతించబడవు.
క్ర.సం.1. టెండరు నం. 31-CWMLGD-ETENDER-1920, తేదీ: 14.02.2020. పని వివరణ: క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ వద్ద బ్యాటరీ బాక్సెస్‌తో సహా POH కోచ్‌లలో అండర్ ఫ్రేమ్ పెయింటింగ్. సుమారు వ్యయం: రూ.30,20,265.60 (ముప్పై లక్షల ఇరవై వేల రెండు వందల అరవై ఐదు రూపాయల అరవై పైసలు మాత్రమే). బయానా: రూ.60,400.00 (అరవై వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే). పూర్తి చేయ కాలం: ఇరవై నాలుగు నెలలు. ముగింపు తేదీ: 16.03.2020న 15.00 గం.
1. వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
2. టెండరు పూర్తి వివరాలు నోటీసు చూసేందుకు బోర్డు గల ప్రదేశం: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్ - 500017.
తదుపరి టెండరు నిబంధనలు/వివరాలు (టెండరు డాక్యుమెంట్లలో లభించే) కొరకు మరియు టెండర్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడింగ్, సవరణ కొరకు దర్శించండి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in
చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండర్ ప్రకటన నం. C/E.221/ELS/LGD/RC/320A/19-20/17, తేదీ: 19.02.2020
PUB/0221

దిగువ తెలిపిన పనుల కొరకు అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి దిగువ సంతకందారు ఇ-టెండర్లు కోరుచున్నారు.
క్ర.సం.1. టెండర్ నం.& తేదీ: C/E.221/ELS/ LGD/RC/320A, తేదీ: 19.02.2020 పని వివరణ: ఎలక్ట్రిక్ లోకోషెడ్/ లాలాగూడలో స్టాఫ్ క్యాంటీన్ వద్ద కుకింగ్, సర్వింగ్ మరియు క్లీనింగ్. టెండరు విలువ: రూ.35,65,239/-, బయానా: రూ.71,300/- టెండరు ఫారం ధర: రూ.3,000/- పూర్తిచేయకాలం: 24 నెలలు, ముగింపు మరియు తెరుచు తేదీ & సమయం: 17.03.2020 15.00 గం. & 17.03.2020న 15.15 గం.
ఆఫర్ చెల్లుబాటు : టెండరు తెరిచిన తేదీ నుండి 63 రోజులు
టెండరు డాక్యుమెంట్ దాఖలు: IREPS వెబ్‌సైట్ www.ireps.gov.in ద్వారా.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ లాలాగూడ/సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండర్ ప్రకటన నం. B/E.29/TrD/Tender/50 (2019-20), తేదీ: 19.02.2020
PUB/0226

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు సీల్డు టెండర్లు కోరుచున్నారు.
క్ర.సం.1. టెండర్ నం.B/E.29/TrD/Tender/50(19-20) తేదీ: 19.02.2020 పని వివరణ: విజయవాడ డివిజన్ విజయవాడ డివిజన్‌లో ATDs వద్ద 250mm పుల్లీన్‌తో 150 mm పుల్లీన్ రిప్లేస్‌మెంట్. పూర్తిచేయకాలం: 270 రోజులు, సుమారు విలువ: రూ.41,55,495/- బయానా: రూ.83,200/- టెండరు ఫారం ధర: రూ.3,000/- ముగింపు తేదీ: 12.03.2020న 15.00 గం.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ TrD/విజయవాడ

ఓపెన్ ఇ-టెండర్ ప్రకటన నం. DFM/BZA/01/2020 తేదీ: 20.02.2020
PUB/0228

దిగువ తెలిపిన పనుల కోసం ప్రతీరానికి ఎదురుగా తెలిపిన తేదీన మరియు 15.00 గం. ల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుచున్నారు.
క్ర.సం.1. టెండర్ నం.E-01-DFM-2020 పని వివరాలు: పని పేరు: విజయవాడ-18 నెలల కాలానికి సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్/విజయవాడ వారి ఉపయోగానికి లాలా సుమో/స్కార్పియో/ బొలెరో లేదా ఇదేరకమైనటువంటి 4 సీటర్ మల్టీ యుటిలిటీ వెహికిల్ (Non-Ac) అద్దెకు తీసుకొనుట. పూర్తిచేయకాలం: 18 (పద్దెనిమిది) నెలలు. టెండరు విలువ: రూ.7,37,100/- బయానా: రూ.14,800/- టెండరు డాక్యుమెంట్ ధర: రూ. 2,000/- ముగింపు తేదీ: 16.03.2020.
1) కాగోరు టెండరుదారులు ఏవేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ సవరణలు గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" చూడవలసిందిగా సూచించబడుచున్నారు.
సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్/ విజయవాడ
A0284

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ
BHARATMALA
నోటిఫికేషన్
న్యూఢిల్లీ 14 ఫిబ్రవరి, 2020
S.O.728 (E):-- జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షను 3ఎలోని సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని క్రిష్ణ జిల్లాలోని కి.మీ. 220.700 నుండి కి.మీ. 227.480 వరకు నందిగామ బైపాస్ మరియు కి.మీ. 238.200 నుండి కి.మీ. 245.760 వరకు కంచికచర్ల బైపాస్ భూమి స్ట్రెచ్‌లోని జాతీయ రహదారి నం.65 (పాత ఎన్‌హెచ్-9)లోని 8 ఆలైన్స్ పోర్షన్ నిర్మాణం (వెడల్పు చేయుట/ చదునైన భుజంతో రెండు లేన్/ నాలుగు లేనింగ్/ఆరు లేనింగ్ మొ॥) నిర్వహణ, మేనేజ్‌మెంట్, ఆపరేషన్ కోసం దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని సంతృప్తి చెందిన తర్వాత సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.
సదరు భూమిలోని ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా అధికారిక గెజెట్‌లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 21 రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3సిలోని సబ్‌సెక్షన్ (1) క్రింద పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి ఆక్షేపణ తెలియజేయవచ్చును.
అట్టి ప్రతి ఆక్షేపణ సమర్థప్రాధికారికి అంటే సబ్ కలెక్టర్, విజయవాడ వార

అచ్చెన్నాయుడు జైలుకు వెళ్లడం ఖాయం

కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

సాక్షి, అమరావతి: ఈఎస్ఐ కుంభకోణంలో అవినీతికి పాల్పడిన టీడీపీ నేత, మాజీ మంత్రి అచ్చెన్నాయుడు జైలుకు వెళ్లడం ఖాయమని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. ఈఎస్ఐ కుంభకోణంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నివేదికపై మంత్రి శుక్రవారం విజయవాడలో స్పందించారు. నిజాయితీపరుడులా అచ్చెన్నాయుడు రంకెలు వేసేవాడని, ఆయ నెంత అవినీతిపరుడో విజిలెన్స్ నివేదిక ద్వారా తేలిందన్నారు. మూడు కంపెనీలతో కుమ్మక్కై ప్రభుత్వ నిధులు స్వాహా చేశారని, నకిలీ బిల్లుల ద్వారా ఆ కంపెనీలకు రూ.600 కోట్లు దోచిపెట్టారన్నారు. నెలకు రూ.75 లక్షలు దోచుకునే ఉద్దేశంతో టెలిమెడిసిన్ కంపెనీకి సిఫారసు లేఖ ఇచ్చారని విమర్శించారు. అక్రమంగా చెల్లించిన ఆ సొమ్మును కంపెనీల నుంచి రికవరీ చేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మెరుగైన సేవలివ్వాలని చెబుతారే కానీ స్కాములు చేయాలని చెబుతారా అని ప్రశ్నించారు. అధికారులపై మరో టీడీపీ నేత, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఒత్తిడి తీసుకురావడం వల్ల కూడా ఈ కుంభకోణం జరిగిందన్నారు. అక్రమాలకు పాల్పడి తప్పించుకునేందుకు ఆయన బీసీ కార్డు వాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. బీసీ నేతలైనంత మాత్రాన అవినీతి చేయొచ్చా అని ప్రశ్నించారు. కార్మికులకు అవసరమైన అన్ని మందులు కొనుగోలు చేస్తున్నామని, వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు.

అచ్చెన్నాయుడును వెంటనే అరెస్ట్ చేయాలి

వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి

సాక్షి, అమరావతి: ఈఎస్ఐ స్కామ్‌లో కార్మికుల సొమ్మును అడ్డంగా దోచుకున్న టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడును వెంటనే అరెస్ట్ చేసి రూ.151 కోట్ల మొత్తాన్ని రాబట్టాలని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేంద్రం చెప్పినట్లే చేశామని బుకాయించడం ద్వారా అచ్చెన్నాయుడు తప్పించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాగా, ఈ నెల 25న వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర సమావేశం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతుందని, దీనికి అందరూ రావాలని గౌతమ్‌రెడ్డి కోరారు.

ఈఎస్ఐ స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరపాలి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్

సాక్షి, అమరావతి: విజిలెన్స్ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ఈఎస్ఐ మందుల కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, వారి నుంచి మొత్తం డబ్బును రికవరీ చేయాలని అఖిల భారత కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో జరిగిన ఈ కుంభకోణంలో ఈఎస్ఐ డైరెక్టర్లతో పాటు అప్పటి కార్మిక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోందన్నారు. కార్మికులకు వైద్య ఆరోగ్య సౌకర్యాల కోసం కేటాయించిన నిధులు దోచుకున్నారని, ఈ కారణంగానే ఈఎస్ఐ ఆస్పత్రులు నిధులు లేక మూలనపడ్డాయన్నారు. స్కామ్‌కు పాల్పడిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈఎస్ఐ స్కాంలో చంద్రబాబుకూ వాటాలు

బీజేపీ జాతీయ మైనార్టీ నేత షేక్ బాజీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వెలుగు చూసిన ఈఎస్ఐ కుంభకోణంలో మాజీ సీఎం చంద్రబాబు పాత్రపైనా విచారణ చేయాలని బీజేపీ జాతీయ మైనార్టీ నేత షేక్ బాజీ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి అచ్చెన్నాయుడు ప్రమేయంతోనే అవినీతి జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబుకూ ఈఎస్ఐ స్కాంలో వాటాలు వెళ్లే ఉంటాయని అనుమానం వ్యక్తం చేశారు. బాజీ శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్లే ఈ ఈఎస్ఐ స్కాం బయటపడిందన్నారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే ఈ స్కాం మరుగున పడిపోయేదన్నారు. తెలంగాణలో ఈఎస్ఐ స్కాంలో దోషులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో.. ఏపీలో కూడా అలాంటి చర్యలే తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం కూడా విచారణ చేపట్టాలని కోరారు.

విద్యుత్ షాక్‌కు గురై ఎలక్ట్రీషియన్ మృతి

నరసరావుపేట టౌన్: గుంటూరు జిల్లా కోటప్పకొండలో శుక్రవారం విద్యుత్ షాక్‌కు గురై ఓ ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ జమ్మలమడక ప్రవీణ్ (22) కోటప్పకొండ దిగువ భాగాన ఏర్పాటు చేసిన అమిన్‌సాహెబ్‌పాలెం గ్రామ విద్యుత్ ప్రభకు ఎలక్ట్రికల్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కుప్పకూలాడు. ప్రభ నిర్వాహకులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు.

11.87 లక్షల మంది విద్యార్థులకు జగనన్న వసతి దీవెన

తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్న రూ.1,139.16 కోట్లు

- ఈ నెల 24న విజయనగరంలో ప్రారంభించనున్న సీఎం జగన్
- ఐటీఐ, పాలిటెక్నిక్ సహా ఉన్నత విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు వర్తింపు
- అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాలని సీఎం ఆదేశం

సాక్షి, అమరావతి

నవరత్నాల్లో మరో హామీని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రంగం సిద్ధం చేశారు. ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు విద్యార్థుల వసతి, భోజన ఖర్చుల కోసం ఏడాదికి 20 వేల రూపాయల చొప్పున ఇస్తామని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీన విజయనగరంలో ప్రారంభించనున్నారు. ఉన్నత చదువులు చదువుతున్న వారికే వసతి దీవెన ఇస్తామని తొలుత ప్రకటించినప్పటికీ ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు కూడా వర్తింప చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఈ పథకం వర్తించే విద్యార్థుల సంఖ్య పెరిగింది. జగనన్న వసతి దీవెనను 11,87,904 మంది విద్యార్థులకు వర్తింప చేయనున్నారు. తొలి విడత విద్యార్థుల తల్లుల అకౌంట్లలో రూ.1,139.16 కోట్లను జమ చేయనున్నారు. ఏడాదికి రెండు సార్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. ఇప్పుడు 24వ తేదీన తొలి విడతలో 53,720 మంది ఐటీఐ విద్యార్థులకు రూ.5 వేల చొప్పున, 86,896 మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.7,500 చొప్పున, డిగ్రీ ఆ పై చదువుతున్న 10,47,288 మంది విద్యార్థులకు రూ.10 వేల చొప్పున వారి తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయనున్నారు. 25వ తేదీ నుంచి జగనన్న విద్యా, వసతి దీవెన కార్డులను గ్రామ, వార్డు వలంటీర్లు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి అందజేయనున్నారు. వసతి దీవెన నగదు అందినట్లు విద్యార్థుల తల్లుల నుంచి రశీదులు స్వీకరించనున్నారు. 24వ తేదీన రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సూచించారు.

జిల్లా పేరు	ఐటీఐ విద్యార్థులు	నగదు	పాలిటెక్నిక్ విద్యార్థులు	నగదు	డిగ్రీ ఆపై విద్యార్థులు	నగదు	మొత్తం విద్యార్థులు	మొత్తం (రూ.కోట్లలో)
అనంతపురం	3,638	1.82	4,290	3.22	77,113	77.11	85,041	82.15
చిత్తూరు	3,069	1.53	6,611	4.96	1,22,219	122.22	1,31,899	128.71
తూర్పుగోదావరి	6,828	3.41	11,126	8.34	1,05,984	105.98	1,23,938	117.73
గుంటూరు	3,804	1.90	7,675	5.76	1,08,139	108.14	1,19,618	115.80
వైఎస్సార్	2,806	1.40	5,184	3.89	70,605	70.61	78,595	75.90
కృష్ణా	3,974	1.99	14,903	11.18	1,00,320	100.32	1,19,197	113.49
కర్నూలు	3,171	1.59	3,716	2.79	75,577	75.58	82,464	79.96
నెల్లూరు	2,057	1.03	3,334	2.50	62,150	62.15	67,541	65.68
ప్రకాశం	5,375	2.69	3,910	2.93	60,843	60.84	70,128	66.46
శ్రీకాకుళం	3,071	1.54	2,826	2.12	51,373	51.37	57,270	55.03
విశాఖపట్నం	6,802	3.40	12,179	9.13	86,728	86.73	1,05,709	99.26
విజయనగరం	2,627	1.31	4,117	3.09	52,944	52.94	59,688	57.34
పశ్చిమగోదావరి	6,498	3.25	7,025	5.27	73,293	73.13	86,816	81.65
మొత్తం	53720	26.86	86896	65.18	1047288	1047.12	1187904	1139.16

కార్మికుల సొమ్ము కట్టలపాము పాలు!

- నామినేషన్‌పై పనులు అప్పగించాలని లేఖలో అచ్చెన్నాయుడు సిఫారసు
- ఇష్టారాజ్యంగా చెల్లించేలా మెమో జారీ చేసిన పితాని
- తెలంగాణ తరహాలో పలువురికి జైలు తప్పదంటున్న అధికారులు

సాక్షి, అమరావతి, సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: కార్మికుల సొమ్మును కాజేసిన పచ్చ నేతల అవినీతి బండారం బట్టబయలైంది. వైద్య పరికరాలు, మందుల కొనుగోళ్లు పనులను నామినేషన్‌పై అప్పగించాలని మాజీ మంత్రి, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు సిఫారసు లేఖ ఇచ్చినట్లు ఇప్పటికే విజిలెన్స్ విచారణలో వెలుగులోకి రావడం తెలిసిందే. అనంతరం కార్మిక శాఖ బాధ్యతలు చేపట్టిన నాటి మంత్రి పితాని సత్యనారాయణకు కూడా ఇందులో ప్రమేయం ఉన్నట్లు తాజా లేఖలు వెల్లడిస్తున్నాయి. కార్మిక రాజ్య బీమా సంస్థ పరిధిలోని దాదాపు 12.5 లక్షల మంది కార్మికులు, 38 లక్షల మంది కుటుంబ సభ్యులు గత సర్కారు అవినీతి వ్యవహారాల వల్ల సరైన వైద్యం పొందలేకపోయారు.

ఆ ఇద్దరూ.. ఇష్టారాజ్యం

నాటి కార్మిక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నామినేషన్‌పై పనులు కట్టబెట్టాలని లేఖలో సూచించగా అనంతరం ఆ శాఖ బాధ్యతలు చేపట్టిన పితాని ఇష్టారాజ్యంగా చెల్లింపులు జరిపారు. ఈఎస్ఐ నిబంధనల ప్రకారం ముందు సరఫరా చేసిన వారికి ముందస్తు చెల్లింపులు చేయాలి. ఈమేరకు ఓ ఉన్నతాధికారి మెమో కూడా జారీ చేశారు. అయితే పితాని సత్యనారాయణ కార్మికశాఖ బాధ్యతలు చేపట్టగానే మరో మెమో ఇచ్చారు. 2017 నవంబర్ 28న అధికారులు ఇచ్చిన మెమోను అభయెన్స్‌లో పెడుతూ 2018 ఫిబ్రవరిలో మరో మెమో జారీ అయింది. పితాని తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు చెల్లింపులు జరిపి కమీషన్లు అందుకున్నారని పేర్కొంటున్నారు. ఆయన కుమారుడు చిన్న కాగితం రాసిచ్చినా ఆర్డర్లు ఇచ్చారు. 2019లో ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు జరిగిన చివరి కేబినెట్ సమావేశంలో 500కిపైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం ఫైలు పెట్టారు. దీనిపై 'సాక్షి'లో కథనం వెలువడటంతో అప్పటి సీఎస్ అనిల్‌చంద్ర పునేఠా ఈ ప్రతిపాదనను రద్దు చేశారు. ఐదేళ్లలో ఇద్దరు మంత్రులూ కార్మికుల కడుపుకొట్టారని, ఏ ఒక్కరికీ మెరుగైన వైద్యం అందలేదని ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో పనిచేస్తున్న వైద్యులు పేర్కొంటున్నారు. ఈఎస్ఐ స్కామ్‌లో పలువురు అధికారులు, సరఫరాదారులు, కాంట్రాక్టర్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఇక్కడ కూడా అదే తరహా చర్యలు తప్పవనే చర్చ అధికార వర్గాల్లో జరుగుతోంది.

అచ్చెన్నకు కొత్త కాదు

అచ్చెన్నాయుడు శ్రీకాకుళం జిల్లాలో నీరు- చెట్టు పనులనూ తన అనుయాయులకు నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టారు. నీటి ప్రవాహాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, డిజైన్ లేకుండా చెక్‌డ్యామ్‌లను నిర్మించారు. నీరు చెట్టు నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన గట్టు కాలువ పొడవున రక్షణ గోడలు నిర్మించి నిధులు దుర్వినియోగం చేశారు. నాసిరకంగా కాంక్రీటు పనులు చేపట్టారు. కలెక్టర్‌తో నిమిత్తం లేకుండా నోటిఫికేషన్ ఇవ్వకుండానే అచ్చెన్నాయుడు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీని నియమించేవారు.

ఈఎస్ఐలో ప్రధాని మోదీ చెప్పినట్టే చేశా: అచ్చెన్నాయుడు

ఈఎస్ఐలో నామినేషన్ కింద వర్క్ ఆర్డర్లు ఇచ్చే విషయంలో ప్రధాని మోదీ చెప్పినట్లే చేశామని టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తన హయాంలో ఈఎస్ఐలో జరిగిన కుంభకోణంపై శుక్రవారం ఆయన వివరణ ఇచ్చారు. టెలి హెల్త్ సర్వీసెస్‌కి సంబంధించిన పనులను త్వరితగతిన చేపట్టాలన్న ప్రధాని సూచన మేరకు వ్యవహరించామని, ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. తొలుత తెలంగాణలో దీన్ని ప్రారంభించారని, అక్కడ మాదిరిగానే ఏపీలోనూ చేయాలని నోట్ పంపానన్నారు. నామినేషన్‌పై ఇవ్వడంలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. కావాలంటే రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. అప్పటి రికార్డులన్నీ తన దగ్గర ఉన్నాయన్నారు.

సగటున 132 శాతం అధిక ధరకు కొనుగోలు

వైద్య పరికరాలు, ఔషధాలను బేరమాడి తక్కువకు కొనాల్సింది పోయి సగటున 132 శాతం అధికంగా చెల్లించి కొన్నారంటే నాటి మంత్రులు, అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య ఎంత భారీ స్థాయిలో లావాదేవీలు నడిచాయో బోధపడుతోంది. 2017-18 మధ్య ఏకంగా 198.66 శాతం అధికంగా చెల్లించారు. ఆ ఏడాది కొన్ని మందుల వాస్తవ విలువ రూ.10.82 కోట్లు కాగా ఏకంగా రూ.32.31 కోట్లు వెచ్చించి కొన్నారు.

ఈఎస్ఐ ఉన్నతాధికారులకు అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు రాసిన లేఖ

2017లో ముందు సరఫరా చేసిన వారికి ముందస్తు చెల్లింపులు చేయాలని ఇచ్చిన మెమోను నిలుపుదల చేస్తూ ఇష్టారాజ్యంగా చెల్లింపులు చేసుకోవచ్చంటూ అప్పటి కార్మిక శాఖ మంత్రి పితాని ఇచ్చిన మరో మెమో.

అధిక ధరల చెల్లింపులు ఇలా

సంవత్సరం	అధిక ధరలు (శాతంలో)
2014-15	131.60
2015-16	159.40
2016-17	136.27
2017-18	198.66
2018-19	80.04

విజిలెన్స్ నివేదికలో ముఖ్యాంశాలు

- రేటు కాంట్రాక్టులో లేని సంస్థలకు రూ.293.51 కోట్ల విలువైన మందులకు రూ.698.36 కోట్లు చెల్లించారు.
- టెండర్లు లేకుండా నామినేషన్ కింద ఆర్డర్లు ఇవ్వడంతో రూ.కోట్లలో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం.
- ల్యాబొరేటరీ పరికరాలను ఎలాంటి టెండరు లేకుండా లెజెండ్ అనే సంస్థకు ఇచ్చారు.
- శస్త్ర చికిత్స పరికరాలకు టెండర్లు లేకుండా 129.32 శాతం అధిక రేట్లకు తమకు నచ్చిన కంపెనీకి ఇచ్చారు.
- ఫర్నీచర్ కొనుగోళ్లకు టెండర్లు లేకుండా రూ.6.62 కోట్లు చెల్లించారు. వాస్తవ ధర కంటే ఇది 70 శాతం అధికం.
- ఫ్యాబ్రికేటెడ్ కొటేషన్స్ సృష్టించి రేటు కాంట్రాక్టులో లేని సంస్థలకు ఆర్డర్లు ఇచ్చారు. ఇందులో ఇ.రమేష్‌బాబు, కె.ధనలక్ష్మి తదితరులున్నారు
- రాశి ఫార్మా, వీరేష్ ఫార్మా సంస్థలకు కొనుగోలు ఆర్డర్ల కంటే అదనంగా రూ.15.93 కోట్లు చెల్లించారు.
- రూ.కోట్లు వెచ్చించి కొన్న వందల పరికరాలను వినియోగించుకోకుండా మూలన పడేశారు.
- జెర్సన్ ఎంటర్‌ప్రైజెస్ అనే బినామీ సంస్థకు ఈఎస్ఐ డైరెక్టర్ డా.సీకే రమేష్‌కుమార్ రూ.9.50 కోట్లు చెల్లించారు.
- రూ.16,992 విలువైన బయోమెట్రిక్ యంత్రాలను రూ.70,760 చొప్పున కొనుగోలు చేశారు. అవి ఎక్కడా పనిచేయడం లేదు.

దారి మళ్లించిన నిధులతో దర్జా!

- కంపెనీ విస్తరణ కోసం రుణం తీసుకుని రాజధానిలో భూముల కొనుగోలు
- రుణాన్ని దుర్వినియోగం చేసి తిరిగి చెల్లించకుండా మోసగించారు
- సుజనా చౌదరిపై సీబీఐకి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు

సాక్షి, అమరావతి: కేంద్ర మాజీ మంత్రి యలమంచిలి సత్యనారాయణ చౌదరి అలియాస్ సుజనా చౌదరి, ఆయన సోదరుడు జతిన్‌కుమార్ 'సుజనా యూనివర్సల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్' విస్తరణకు తీసుకున్న రూ.322.03 కోట్ల రుణాన్ని దారి మళ్లించి సీఆర్‌డీఏ పరిధిలో కొనుగోలు చేసిన భూముల రిజిస్ట్రేషన్‌కు వినియోగించారని బ్యాంక్ ఆఫ్ ఇండియా సీబీఐకి ఫిర్యాదు చేసింది. రుణాన్ని తిరిగి చెల్లించాలని ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినా స్పందించకుండా మోసం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. వడ్డీతో కలిపి రుణం రూ.400.84 కోట్లకు చేరుకుందని, దీన్ని రికవరీ చేసేందుకు తనఖా ఆస్తులను మార్చి 23న ఈ-ఆక్షన్ విధానంలో వేలం వేస్తున్నామని తెలిపింది. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రుణాన్ని దారి మళ్లించిన సుజనా చౌదరి, జతిన్‌కుమార్ తదితరులపై చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

గతంలోనే మరో బ్యాంకు ఫిర్యాదు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రెండు నెలల క్రితం ఇదే తరహాలో సుజానా చౌదరిపై ఫిర్యాదు చేసింది. బెస్ట్ అండ్ క్రాంప్టన్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ పేరుతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రూ.304 కోట్ల రుణం తీసుకుని మోసగించినట్లు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేసిన ఫిర్యాదుపై సీబీఐ ఇప్పటికే విచారణ ప్రారంభించింది. తాజాగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపేందుకు సీబీఐ సిద్ధమైంది.

విచారణలో పలు కేసులు..

చంద్రబాబుకు సన్నిహితుడైన సుజనా చౌదరి తప్పుడు పత్రాలతో జాతీయ, అంతర్జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు టోపీ పెట్టి రూ.8 వేల కోట్లకుపైగా రుణాలు తీసుకున్నారు. ఇందులో అధిక శాతం నిధులను 2004 నుంచి 2014 వరకు టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబుకు అందజేసినట్లు ఆ పార్టీ వర్గాలే చెబుతున్నాయి. సుజనా ఆర్థిక నేరాలపై పలు కేసులు విచారణలో ఉన్నాయి. ఆర్థిక నేరగాడైన సుజనా చౌదరిని చంద్రబాబు రాజ్యసభకు పంపడంతోపాటు 2014లో కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కేలా చేశారు.

బ్యాంకును బురిడీ కొట్టించిన నిధులతో..

రాజధాని ప్రాంతంపై చంద్రబాబు నుంచి ముందే సమాచారం అందుకున్న సుజానా చౌదరి తన కంపెనీలు, సోదరుడు జతిన్‌కుమార్, కుటుంబ సభ్యుల పేర్లతో చౌకగా వేలాది ఎకరాలను సొంతం చేసుకున్నారు. అధిక శాతం భూములకు అడ్వాన్సులు ఇచ్చి అగ్రిమెంట్లు చేయించుకుని రాజధాని ప్రకటన వెలువడిన తర్వాత 2016, 2017, 2018లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తాను కేంద్ర సహాయ మంత్రిగా ఉండటంతో బ్యాంకు ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి షెల్ కంపెనీల పేర్లతో భారీగా రుణాలు తీసుకున్నారు. 13.95 శాతం వడ్డీపై అక్టోబర్ 26, 2018న బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.322.03 కోట్ల రుణం తీసుకున్నారు. ఈ డబ్బులతో సుజనా యూనివర్సల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను విస్తరిస్తానని బ్యాంక్‌కు హామీ ఇచ్చారు. రుణానికి జతిన్‌కుమార్, స్నేహితుడు గొట్టిముక్కల శ్రీనివాసరాజు, షెల్ కంపెనీలతో గ్యారంటీ ఇప్పించారు. అయితే ఈ డబ్బులను కంపెనీ విస్తరణకు కాకుండా రాజధాని ప్రాంతంలో భూముల కొనుగోలుకు వినియోగించుకున్నారు.

ఆధారాలతో సీబీఐకి బ్యాంకు ఫిర్యాదు..

కృష్ణా జిల్లా చందర్లపాడు మండలం గుడిమెట్లలో సుజనా చౌదరి ఏర్పాటు చేసిన 120 కంపెనీల్లో ఒకటైన శివసత్య పిగ్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో సర్వే నెంబర్లు 432-1, 403-5, 433, 434, 402-1ఏ, 429, 428, 412, 410-2, 427-2, 413, 415, 416, 431, 437, 399-7, 404-11, 407-4లలో 110.6 ఎకరాల భూమిని రాజధాని ప్రకటన వెలువడక ముందే తక్కువ ధరకు కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకున్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద తీసుకున్న రుణాన్ని మళ్లించి 2018 నవంబర్ 13న రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. సీఆర్‌డీఏ పరిధిలో 623.12 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి కూడా ఈ నిధులను మళ్లించినట్లు గుర్తించిన బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధారాలతో సీబీఐకి ఫిర్యాదు చేసింది.

ఇకపై ఇంటర్ కళాశాలల గుర్తింపు, అడ్మిషన్లకు ఆన్‌లైన్

- ప్రభుత్వానికి ఇంటర్మీడియెట్ బోర్డు ప్రతిపాదన
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి
- గుర్తింపునకు జియో ట్యాగింగ్
- ఆన్‌లైన్‌లోనే విద్యార్థులకు సీట్ల కేటాయింపు, ఫీజుల చెల్లింపు

సాక్షి, అమరావతి: ఇంటర్మీడియెట్ విద్యా సంస్థల్లో అక్రమాలకు చరమగీతం పాడుతూ విప్లవాత్మక సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. విద్యార్థులు, తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలకు ముకుతాడు పడేలా పలు చర్యలను చేపట్టనుంది. ఆయా కళాశాలలకు గుర్తింపు, అడ్మిషన్లకు సంబంధించి ఇంటర్మీడియెట్ బోర్డు ఇంతకుముందే ప్రభుత్వానికి పలు ప్రతిపాదనలు పంపింది. వీటికి ఆమోదముద్ర పడగానే వచ్చే విద్యా సంవత్సరం నుంచే వీటిని అమల్లోకి తేనున్నారు. కాలేజీలు ఆఫ్‌లైన్‌లో ఇంటర్మీడియెట్ బోర్డుకు దరఖాస్తు చేసుకొని గుర్తింపునకు అనుమతులు పొందుతున్నాయి. కేవలం కాగితాలపై నిర్ణీత సదుపాయాలు అన్నీ ఉన్నట్లు చూపుతున్నా వాస్తవానికి ఆయా కాలేజీల్లో అవేవీ ఉండడం లేదు. కొన్ని సంస్థలు అనుమతులు పొందే ప్రాంతం ఒకటి కాగా కాలేజీని మరో ప్రాంతంలో నిర్వహించడం పరిపాటిగా మారింది. ఒక కాలేజీకి, పరిమిత సెక్షన్లకు అనుమతులు తీసుకొని రెండు మూడు కాలేజీలకు సంబంధించిన విద్యార్థులందరినీ ఒకే గదిలో పెట్టి బోధన సాగిస్తున్నారు. ఇలా అక్రమ పద్ధతుల్లో ప్రభుత్వానికి నిర్ణీత రుసుములు కూడా చెల్లించకుండా పలు కార్పొరేట్, ప్రైవేటు కాలేజీలు రూ.కోట్లు కొల్లగొడుతున్నాయి. వీటికి ముకుతాడు వేసేందుకు వీలుగా గుర్తింపు ప్రక్రియను ఇకపై ఆన్‌లైన్ చేయనున్నారు. ప్రతి కాలేజీ అనుమతి కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి. కాలేజీ భవనం ఉన్న ప్రాంతంతోపాటు, తరగతి గదులు, దానికి అనుబంధంగా ఆటస్థలం, లైబ్రరీ, లేబొరేటరీ వంటి వసతులన్నిటినీ ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాలి. ఇంటర్మీడియెట్ బోర్డు వీటిని జియోట్యాగింగ్ చేస్తుంది. కాలేజీ పేర్కొన్న స్థలంలో భవనం, ఆటస్థలం ఉన్నట్లు తేలితేనే గుర్తింపు వస్తుంది.

కోచింగ్‌లకు కాలేజీలకు సంబంధం లేదు

ఇంటర్మీడియెట్ కాలేజీల్లో ఇంటర్ పాఠ్యాంశాల బోధన తప్ప ఇతర కోచింగ్‌లకు ఆస్కారం లేకుండా బోర్డు చర్యలు చేపడుతోంది. కాలేజీలకు, కోచింగ్‌లకు సంబంధం లేదని ఇప్పటికే విద్యా శాఖ యాజమాన్యాలకు స్పష్టం చేసింది. అలాగే హాస్టళ్లలోని పరిస్థితులు దారుణంగా ఉంటున్న నేపథ్యంలో విద్యార్థుల్లో ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని బోర్డు భావిస్తోంది. ఈ నేపథ్యంలో వాటిపైనా కొన్ని సంస్కరణలకు వీలుగా ప్రతిపాదనలు అందించింది. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు తమ ఇష్టానుసారం అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయి. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పట్టించుకోవడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మహిళలకు నిర్ణీత కోటాలో సీట్లు కేటాయించాల్సి ఉన్నా వాటిని బేఖాతరు చ

సాక్షి
శనివారం, ఫిబ్రవరి, 22

కాంగ్రెస్ విషాదం

గెలుపోటములతో సంబంధం లేకుండా ఎన్నికల ఫలితాలు వెలువడినప్పుడల్లా కాంగ్రెస్ పుట్టి మునుగుతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటినుంచి కాంగ్రెస్‌లో మళ్లీ భిన్న స్వరాలు కత్తులు దూసుకుంటున్నాయి. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కుమార్తె శర్మిష్ఠ ముఖర్జీతో మొదలుపెట్టి ఒక్కొక్కరే చేస్తున్న వ్యాఖ్యలు చివరకు పార్టీ అధ్యక్ష పదవి వైపు మళ్లాయి. ఢిల్లీలో కాంగ్రెస్‌కు ఘనమైన చరిత్రే వుంది. అక్కడ షీలా దీక్షిత్ నేతృత్వంలో ఆ పార్టీ వరసగా మూడు దఫాలు పాలించింది. అయితే 2013 నుంచి కాంగ్రెస్ క్షీణ దశ మొదలైంది. అక్కడే కాదు... దేశవ్యాప్తంగానే ఆ పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారింది. తాజాగా ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక, బీజేపీ ఓటమిపై ట్వీట్ చేస్తూ 'మోసకారులు, డంబాలు పలికేవారూ మట్టికరిచారు' అనడంతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) విజయాన్ని కీర్తించిన కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చిదంబరానికి శర్మిష్ఠ ఊహించని షాక్ ఇచ్చారు. 'బాగాలేని రాష్ట్రాల్లో పార్టీని రద్దు చేసుకుని బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే బాధ్యతను ఔట్ సోర్సింగ్‌కి ఇద్దామా?'అని నిలదీశారు. తనను జైలుపాలు చేసిన బీజేపీని గేలిచేయడానికి అవకాశం దొరికొందన్న సంబరమే తప్ప, పరాజయభారంతో ఖిన్నులైవున్న ఢిల్లీ కాంగ్రెస్ నేతల మనోభావాలను గాయపరుస్తానేమోనన్న ఆలోచన చిదంబరానికి లేకపోయింది. ఢిల్లీ అపజయం సాధారణమైనది కాదు. ఆ పార్టీకి ఇది వరసగా మూడో ఓటమి. ప్రతి ఎన్నికల్లోనూ ఆ పార్టీ అంతకు ముందుకన్నా క్షీణించిపోవడం ప్రస్ఫుటంగా కనబడుతోంది. అసెంబ్లీలో సున్నా చుట్టడం ఇది వరసగా రెండోసారి. ఈసారి ఓట్లు నాలుగు శాతం మించలేదు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో కాంగ్రెస్‌కు పడిన ఓట్లు ఒక శాతం కూడా లేవు! ఢిల్లీ పీసీసీకి లోగడ ఇన్‌చార్జిగా వున్న పీసీ చాకో ఢిల్లీ ఓటమికి చనిపోయిన షీలా దీక్షిత్‌ను తప్పుబడితే, మరో అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఆమె హయాంలో ఎన్నడూ ఇంత హీన స్థితిలో లేదని జవాబిచ్చారు. ఇదంతా సద్దుమణగక ముందే ముంబై పీసీసీ చీఫ్ మిలింద్ దేవరా ఆప్‌ను, అరవింద్ కేజ్రీవాల్‌ను ఆకాశానికెత్తుతూ ట్వీట్ చేశారు. ఆ వెంటనే ఆయనకు అజయ్ మాకెన్ నిష్ఠూరంగా జవాబిచ్చారు.

కేవలం ఎన్నికల్లో ఓటమి సంభవించినప్పుడు మాత్రమే కాంగ్రెస్ ఇలా పరస్పర కలహాలతో బజారున పడుతున్నదని అనుకోవడానికి లేదు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మధ్యప్రదేశ్‌లో కూడా పార్టీ పరిస్థితి బాగులేదు. అక్కడ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌కూ, ఆ పదవి ఆశించి భంగపడిన జ్యోతిరాదిత్య సింధియాకూ మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమంటోంది. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకపోతే నిరసన ఉద్యమం ప్రారంభిస్తానని జ్యోతిరాదిత్య హెచ్చరించడం, అలా చేయమనండి చూద్దామంటూ కమల్‌నాథ్ స్పందించడం ఆసక్తిదాయకంగా మారింది. వారిద్దరిమధ్యా రాజీ కుదర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. పంజాబ్‌లో గత నెల పుట్టిన తుపాను పర్యవసానంగా పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పీసీసీని, జిల్లా కమిటీలను రద్దు చేశారు. ప్రభుత్వానికీ, పార్టీకీ మధ్య సమన్వయం కోసం 11మందితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఇలా సమస్య తలెత్తినప్పుడల్లా ఏదో ఒకటి చేశామని చెప్పుకోవడానికి తప్ప, మొత్తంగా పార్టీని ఏకతాటిపై నడిపించగల సామర్థ్యం అధినాయకత్వానికి లేకుండాపోయింది. కనుకనే ఈ వివాదం చివరకు కాంగ్రెస్ అధ్యక్ష పదవివైపు మళ్లింది. నాయకత్వ లేమిని పార్టీ సరిదిద్దుకోవాలంటూ ఎంపీ శశి థరూర్ ఇచ్చిన పిలుపు పెను ప్రకంపనలు సృష్టించింది. అంతక్రితం నాయకత్వం తలెత్తిన ప్రశ్నకు సరైన జవాబును అన్వేషించడం పార్టీకున్న పెద్ద సవాలని షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ చేసిన ప్రకటనపై ఆయన స్పందించారు. మరో సీనియర్ నాయకుడు వీరప్ప మొయిలీ వీరితో గొంతు కలిపి పార్టీ 'చింతన్ బైఠక్' జరపాలని, సంస్థాగత జడత్వాన్ని వదిలించుకోవాలని పిలుపునిచ్చారు. అయితే కాంగ్రెస్‌కు రాహుల్‌గాంధీ తిరుగులేని నాయకుడని, ఎవరినో ఎన్నుకోవాల్సిన అవసరం పార్టీకి లేదని ఆయన మద్దతుదార్లు ఒకటికి రెండుసార్లు చెబుతున్నారంటే పార్టీలో నెలకొన్న పరిస్థితేమిటో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి ప్రస్తుతానికి ఖాళీగా లేదని, సోనియా గాంధీ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని వీరందరూ మరిచిపోతున్నారు. పైగా ఫలానా సమయం వరకే ఈ పదవిలో ఉంటానని ఆమె గడువేమీ విధించలేదు కూడా. అయినా అధ్యక్ష పదవి గురించి బాహాటంగా అందరూ మాట్లాడుతుంటే, ఎవరికి వారుగా ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తుంటే వారిని బతిమాలి నోరు మూయించడం తప్ప పార్టీ నాయకత్వం మరేమీ చేయలేకపోతోంది.

కాంగ్రెస్‌కు గెలుపోటములు కొత్తేమీ కాదు. అధికారానికి దూరంగా ఉండటం గతంలోనూ జరిగింది. వేరే నేతలు పార్టీకి సారథ్యం వహించినప్పుడు అప్పుడప్పుడు సమస్యలు తలెత్తినా, గాంధీ–నెహ్రూ కుటుంబీకులున్నప్పుడు ఇలా ఎవరికి తోచినట్టు వారు మాట్లాడటం కనబడదు. పార్టీ ఎదుగుదలను కాంక్షించి చిత్తశుద్ధితో పనిచేసేవారిని శంకించి దూరం పెట్టడం, వారికి వ్యతిరేకంగా తమ భజనపరులతో ముఠాలు కట్టించి కలహాలు రేపడం పార్టీ నాయకత్వానికి అలవాటుగా మారాక పార్టీ క్షీణ దశ మొదలైంది. ఒకదాని వెనక ఒకటిగా వచ్చే వివిధ రాష్ట్రాల ఎన్నికలతో పార్టీ మరింత బలహీనపడుతోంది. ఈ ఏడాది రెండు ప్రధాన రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ రెండుచోట్లా పార్టీ స్థితి అంతంతమాత్రమే. బిహార్‌లో ఆర్జేడీతో కూటమి కడితే కొద్దో గొప్పో వస్తాయనుకున్నా, బెంగాల్‌లో నిరాశ తప్పదు. ఇప్పటికైనా వైఫల్యాలు ఎందుకొచ్చిపడుతున్నాయో చిత్తశుద్ధితో సమీక్షించుకుని, సమర్థులైనవారికి బాధ్యతలు అప్పగిస్తే పార్టీ సంస్థాగతంగా బలపడుతుంది. ఆ తర్వాత ప్రజల విశ్వాసాన్ని పొందడం ఏదో మేర సాధ్యమవుతుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు
మాఘ మాసం, తిథి బ.చతుర్దశి సా.6.28 వరకు తదుపరి అమావాస్య, నక్షత్రం శ్రవణం ఉ.11.10 వరకు
తదుపరి ధనిష్ఠ, వర్జ్యం ప.2.20 నుంచి 4.10 వరకు
దుర్ముహూర్తం ఉ.6.26 నుంచి 7.58 వరకు,
అమృతఘడియలు... రా.1.46 నుంచి 2.33 వరకు.

సూర్యోదయం : 6.27
సూర్యాస్తమయం: 5.59
రాహుకాలం : ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

గుజరాత్ మోడల్‌పై గోడలెందుకు?

విశ్లేషణ

ప్రొ॥ కంచ ఐలయ్య షెపర్డ్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గుజరాత్ సందర్శన సమయంలో అహ్మదాబాద్‌లోని దారిద్ర్యాన్ని కనుమరుగు చేయడానికని అక్కడి గుడిసెవాసుల నివాసాల చుట్టూ గోడలు నిర్మిస్తున్నారు. కానీ పేద ప్రజలు నివసించే ప్రాంతాల చుట్టూ గోడలతో దడి గట్టడం అంతర్జాతీయంగా మన ప్రతిష్ఠను మెరుగుపర్చదు. అది మన బలహీనతనే తప్ప మన బలాన్ని వెల్లడించదు. ప్రభుత్వ దృష్టి నిరుపేద గుడిసెవాసులు, పల్లెప్రజల జీవన పరిస్థితులను మెరుగుపర్చడంపై లేదు. ట్రంప్ వస్తాడు వెళతాడు కానీ గుజరాత్ శ్రామిక ప్రజల దారిద్ర్యాన్ని దాచి ఉంచడానికి అహ్మదాబాద్‌లో నిర్మిస్తున్న ఆ గోడలు కూలిపోకుండా అలాగే ఉండిపోవడమే కాకుండా గుజరాత్ లోనూ, ఢిల్లీలోనూ మోదీ ప్రభుత్వ వాస్తవ గాథను చాలా కాలంపాటు ప్రపంచానికి తెలుపుతూనే ఉంటాయి.

నమస్తే ట్రంప్ సభను ఉద్దేశించి ప్రసంగించడానికి డొనాల్డ్ ట్రంప్ ఏ హైదరాబాద్‌కో, విశాఖపట్నంకో, బెంగళూరుకో, చెన్నైకో లేక కొచ్చిన్‌కో వస్తున్నాడని ఊహించుకుందాం. విమానాశ్రయం నుంచి తాను బస చేసే హోటల్‌కి లేక సభాప్రాంతానికి ట్రంప్ వెళ్లే మార్గంలో ఉన్న గుడిసెల చుట్టూ గోడలు నిర్మించే అవసరం ఈ నగరాలకు ఉండదు. కానీ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మాత్రం మురికివాడల చుట్టూ గోడలు కట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆ మార్గమంతా పూరిగుడిసెల మయమే మరి. పైగా అవి చూడటానికి చాలా ఘోరంగా కనిపిస్తాయి. అందుకే గుజరాత్ నమూనా వెనుక మిగిలిపోయి ఉన్న దారిద్ర్యాన్ని, మురికివాడల జీవితాన్ని మరుగున ఉంచడానికి వాటి చుట్టూ గోడలు కట్టాలని ప్రధాని నరేంద్రమోదీ కోరుకున్నారు. స్లమ్‌డాగ్ మిలియనీర్ సినిమాలో చూపినట్లుగానే మురికివాడల జీవితం మన అభివృద్ధి కథ గుట్టు విప్పుతుంది మరి.

ఇది మరింత ప్రాథమిక సమస్యను లేవనెత్తుతుంది. 12 ఏళ్లుగా గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ.. ఆయన తర్వాత తాను ఎంపిక చేసిన ముఖ్యమంత్రులు కలిసి ఎలాంటి అభివృద్ధి నమూనాను నిర్మించిపెట్టారు? పేదల జీవన పరిస్థితులను మెరుగుపర్చడంలో దక్షిణ భారతీయ రాష్ట్రాల రాజధాని నగరాలతో అహ్మదాబాద్ ఊహామాత్రంగా కూడా సరిపోలలేదన్నది వాస్తవం. గుజరాత్ అభివృద్ధి నమూనాపై ఆరేళ్లుగా జాతీయ ప్రచారం చేస్తున్న తర్వాత కూడా గుజరాత్ వాస్తవ పరిస్థితి ఇదే. 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో జాతీయ మీడియా, ఆరెస్సెస్/బీజేపీ చేసిన ప్రచారధాటిని ఈశాన్య రాష్ట్రాలు, దక్షిణ భారత్‌లో కర్ణాటక కూడా నమ్మి ఆ నమూనాకు ఓటేసాయి. ఆరేళ్లు దాటిన తర్వాత కూడా గుజరాత్ మోడల్ వాస్తవ పరిస్థితి ఇలాగే ఉందా? ఇది మీడియా కల్పన కథనే తెలుపుతుంది.

నిస్సందేహంగా గుజరాత్‌లో అనేక అగ్రశ్రేణి పరిశ్రమలు ఉన్నాయి. 2014 ఎన్నికలకు ముందు పదేళ్లపాటు పాలించిన కాంగ్రెస్ పట్ల అసంతృప్తితో ఈ పరిశ్రమదారులంతా మోదీ, బీజేపీలను బలపర్చారు. కాంగ్రెస్ అవినీతి, కుటుంబ అజమాయిషీ సమస్యల్లో చిక్కుకుపోయింది. ఆ సమయంలో బీజేపీ పాలనలోకి వస్తే ఆర్థిక వ్యవస్థ పురోగతి చెంది తమకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గుజరాత్ పారిశ్రామికవేత్తలు ఊహించారు. బీజేపీ ప్రభుత్వాన్ని బలపరుస్తున్న వారిలో కొందరు ఇప్పుడు 2014లో ఊహించినదానికంటే అధికంగా సంపదను పొందారు. కానీ ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థ సరిగాలేదు, చాలా పరిశ్రమలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయి. కానీ మోదీ ప్రభుత్వం, ఢిల్లీలో పాలకపార్టీ రెండూ కూడా తమ పాలనా కాలంలోనే అటు ట్రంప్ దృష్టిలోనూ, ఇటు అంతర్జాతీయ మీడియా దృష్టిలోనూ పడకుండా గుజరాత్ దారిద్ర్యాన్ని మరుగున ఉంచడానికి మురికివాడల చుట్టూ గోడలు కట్టడాన్ని ఎలా సమర్థించుకుంటాయి? భారత్‌లో కూడా మీడియా ఇప్పుడు తన బాధ్యతను గుర్తిస్తోందన్నది వాస్తవం.

దక్షిణ భారత రాష్ట్రాలు మురికివాడల్లో నివసించేవారికి రెండు పడకగదులను ఇచ్చినట్లుగా గుజరాత్ ప్రభుత్వం, మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రెండూ కూడా.. ఈనాటికీ అహ్మదాబాద్ గుడిసెవాసులకు ఇవ్వలేకపోయాయి. కానీ అమెరికా అధ్యక్షుడు అహ్మదాబాద్ సందర్శనకు వచ్చినప్పుడు మురికివాడలు కనిపిస్తే తమ ప్రభుత్వానికి, దేశానికి కూడా అవమానకరం అని ఆలోచించాయి. దేశసంపదలో భారీ మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకున్న అంబానీ, అదానీ వంటి గుజరాత్ సంపన్న పారిశ్రామికవేత్తలు ఉండి కూడా దేశంలోనే అత్యంత పారిశ్రామికీకరణ చెందిన భారతీయ రాష్ట్రం తన రాజధాని ప్రాంతంలో పేదరికాన్ని, దారిద్ర్యాన్ని పారదోలలేకపోయాయి. అదే సమయంలో అంబానీ, అదానీలు భారతీయ పేదలకు తమ సంపదలో కొంత భాగాన్ని కూడా పంచిపెట్టలేకపోయింది. దేశంలోని పేదల పట్ల కనీస నైతిక నిబద్ధత కూడా వీరికి లేదు. హిందుత్వ నీతి కూడా వారిని అలా చేయాలని డిమాండ్ చేయదు.

2018 మానవాభివృద్ధి సూచీ ప్రకారం భారతీయ రాష్ట్రాల్లో గుజరాత్ 22వ స్థానంలో నిలిచింది. కానీ సరిగ్గా ఆరేళ్ల క్రితం అభివృద్ధి నమూనాగా చూపించబడి దేశవ్యాప్తంగా ప్రచారమైన గుజరాత్ ఇప్పుడు అన్ని విధాలుగా తన నిజస్థితిని బయటపెట్టుకుంటోంది. స్వయంగా మోదీని గుజరాత్ నమూనా ప్రచారానికి మళ్లించిన ఆరెస్సెస్/బీజేపీ సైతం గుజరాత్ వృద్ధి నమూనాను దేశం నమ్మడం లేదని గ్రహించాయి కాబట్టే పొరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌరపట్టికతో మతకార్డును తీసుకొచ్చాయి. కానీ ఈ ఎజెండా సైతం విదేశాలనుంచి మరింత విమర్శల పాలయింది. భారతీయ ముస్లింలు రాజ్యరహితులుగా మారవచ్చని సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీనే ప్రకటించారు. ఇది ఐక్యరాజ్యసమితి భారత్ పట్ల చేసిన తీవ్రమైన అంచనా. ప్రపంచ దేశాల మధ్య భారత్ సాధించిన ఈ తరహా ప్రతిష్ఠ పట్ల జాతి మొత్తంగా ఆందోళన చెందాల్సిన అవసరం ఉంది.

అయితే ఈనాటి ప్రపంచం అలాంటి మతపరమైన ఎజెండాలను తిరస్కరిస్తోంది. పైగా ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం, అతి పురాతన ప్రజాస్వామ్యం మతపరమైన కార్డులను ధరించి వ్యవహారాలను చేయలేవు. ట్రంప్ నేతృత్వంలోని అమెరికా తన ప్రజాస్వామ్యాన్ని లౌకిక సరిహద్దుల వెలుపలికి నెడుతుండగా భారతదేశం కూడా మతనియంతృత్వ క్రమంలోకి అడుగేస్తోంది. అమెరికా ఫస్ట్, ఇండియా ఫస్ట్ నినాదంతో ట్రంప్, మోదీ ఇద్దరూ ఎన్నికల్లో గెలిచినప్పటికీ, అమెరికా మాత్రం తన జాతీయ నిరుద్యోగితా రేటును బాగా తగ్గించివేసింది. ఇప్పుడు అమెరికాలో నిరుద్యోగిత రేటు 50 సంవత్సరాల కనిష్ఠ స్థాయికి పడిపోగా మోదీ హయాంలో భారతీయ నిరుద్యోగితా రేటు 40 ఏళ్ల గరిష్ఠానికి చేరుకుంది.

అక్రమ వలసలకు అడ్డుకట్టవేయడానికి అమెరికా సరిహద్దుల పొడవునా ఇనుప గోడలు నిర్మిస్తానని డొనాల్డ్ ట్రంప్ వాగ్దానం చేసినప్పటికీ, డెమాక్రాట్ల నుంచి బలమైన వ్యతిరేకత కారణంగా అలాంటి గోడలను ట్రంప్ వాస్తవంగా నిర్మించలేకపోయాడు. అమెరికాలో ప్రతిపక్షం ప్రస్తుతం ఎంత బలంగా ఉందంటే కాంగ్రెస్‌లో ట్రంప్ అభిశంసనకు గురయ్యాడు కానీ కేవలం ఆరు ఓట్ల తేడాతో సెనేట్‌లో గెలవడం ద్వారా అధికారాన్ని వదులుకోవలసిన పరిస్థితి నుంచి బయటపడ్డాడు. అయితే దేశంలో పెరుగుతున్న దారిద్ర్యాన్ని ట్రంప్ కంట పడకుండా మరుగున పడవేయడానికి మోదీ మురికివాడల చుట్టూ గోడలు కడుతున్నా, దాన్ని ఎదుర్కొనేంత బలమైన ప్రతిపక్షం లేదు. మోదీ ప్రభుత్వాన్ని, ఆయన పార్టీని విమర్శిస్తున్నవారు ఎంత పెద్దవారైనా సరే వారిపై దేశద్రోహులనే ముద్ర వేస్తున్నారు. ఈ తరహా జాతీయవాదం దేన్ని సూచిస్తోంది?

జాతీయవాద ఉల్లాసస్థితి నడుమన దేశంలోని ప్రజలు గుడిసెల్లో నివసించడం యథాతథంగా ఎలా కొనసాగుతోంది? బీజేపీకి అత్యధిక సీట్లు కట్టబెట్టిన ఉత్తర భారతదేశంలో దారిద్ర్యం, దుస్థితి ప్రతిచోటా కనబడుతూ ఉంటుంది. బీజేపీకి అవకాశం కల్పించని దక్షిణ భారతదేశంలో ఇలాంటి పరిస్థితి వాస్తవంగానే లేదు. దక్షిణ భారతదేశంలో పర్యటిస్తున్న ఎవరైనా సరే.. అక్కడ మంచి జీవన పరిస్థితులను, ఆరోగ్య స్థాయిలను, చక్కటి గృహ వసతులను చూడగలుగుతారు. పైగా సామాజిక జీవితంలో వైవిధ్యతకు దక్షిణ భారతదేశం చాలా ఉత్తమంగా వీలు కల్పిస్తూండటం గమనార్హం. జాతీయవాద నైతికత అంటే ఏమిటి? అసమానతలను, దోపిడీని తగ్గించడం జాతీయవాద పార్టీ, దాని నాయకుడి ప్రాథమిక లక్ష్యంగా ఉండాలి. ఉత్పత్తిలో పాల్గొనే ప్రజారాశుల జీవనాన్ని మెరుగుపర్చే అలాంటి ప్రాథమిక సమస్యపట్ల దేశం ఎందుకు దృష్టి సారించడం లేదు. పేదల గుడిసెల చుట్టూ గోడలతో దడి గట్టడం అంతర్జాతీయంగా మన ప్రతిష్ఠను మెరుగుపర్చదు.

ఒకవైపు ప్రధాని మోదీ భారతదేశాన్ని 3 ట్రిలియన్ డాలర్ల నుంచి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకుపోవడంపై మాట్లాడుతుంటారు. మరొకవైపున దారిద్ర్యాన్ని మరుగుపర్చడానికి గోడలు కడుతున్నారు. కాల్పనిక వనరుల నుంచి సంపదను ఎవరూ సృష్టించలేరు. ప్రజారాసులు పనిచేయాలి, సంపదను సృష్టించాలి. వారు తీసుకుంటున్న తిండి, జీవన పరిస్థితులు, గృహ, విద్యా వసతులు కాస్త మంచిగా ఉండాలి. ప్రభుత్వ దృష్టి మొత్తంగా నిరుపేద గుడిసెవాసులు, పల్లెప్రజల జీవన పరిస్థితులను మెరుగుపర్చడంపై లేదు. ట్రంప్ వస్తాడు వెళతాడు కానీ, దారిద్ర్యాన్ని దాచి ఉంచడానికి అహ్మదాబాద్‌లో నిర్మిస్తున్న ఆ గోడలు కూలిపోకుండా ఉండిపోవడమే కాకుండా గుజరాత్‌లోనూ, ఢిల్లీలోనూ మోదీ ప్రభుత్వ వంచనాత్మక గాథను చాలా కాలంపాటు ప్రపంచానికి తెలుపుతూనే ఉంటాయి.

వ్యాసకర్త డైరెక్టర్, సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

కులవైరస్

"నా రూమ్మేటు నా కులమేమిటని అడిగింది. కులం గురించి నేను మాట్లాడనని చెప్పేసరికి, ఆమె గట్టిగా నవ్వేసింది. 'ఓహో... చెప్పదగిన కులం కాదనుకుంటా...' అని కామెంట్ చేసి ఆ క్షణం నుంచి తన ప్లేట్లు వేరుగా పెట్టుకోవడం మొదలుపెట్టింది. ఆ తర్వాత ఖాళీ చేసి వెళ్లిపోయింది" – మంజరి, రచయిత్రి

ఫ్రీ టికెట్లు



"అమూల్యకూ, ఆమె వెనకున్న ముఠాకూ ఒకటే చెబుతున్నాను. మీకు పాకిస్తాన్ వెళ్లడానికి టికెట్లు తీస్తాను. అక్కడికెళ్లి పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేసి మీ ప్రేమాభిమానాలు చాటుకోండి" – గిరీష్ భరద్వాజ్, పారిశ్రామికవేత్త

కావాలనే...

"ఇప్పుడు పాకిస్తాన్ జిందాబాద్ నినాదం చేసిన బాలిక అమూల్య ఇటీవల ఒక న్యూస్‌పోర్టల్ జర్నలిస్టు మహేష్ విక్రమ్ హెగ్డేను విమానాశ్రయంలో గేలిచేయడానికి ప్రయత్నించిన వారిలో ఉంది. అలా నినాదాలివ్వడం యాదృచ్ఛికం కాదు. తన రాజకీయ యజమానుల ప్రాపకంతోనే, వారి ఆదేశాలతోనే ఆమె ఇలా చేసింది" – గీతికా స్వామి, ఆర్కిటెక్ట్

తేడా

"ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు శ్రీశ్రీ రవిశంకర్ జైహింద్ అనడంతోపాటు 'పాకిస్తాన్ జిందాబాద్' అన్నప్పుడు లేని అభ్యంతరం అమూల్య విషయంలో ఎందుకు ఎదురైంది? పాకిస్తాన్ జిందాబాద్‌కూ, హిందుస్తాన్ జిందాబాద్‌కూ మధ్య తేడా ఏమిటంటే...' అని చెప్పబోతుండగా ఆమెను అక్కడున్నవారు అడ్డుకున్నారు" – కవితా కృష్ణన్, మహిళా నేత

అయోమయం

"అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సందర్శించబోతున్న అహ్మదాబాద్ నగర జనాభాయే 50.5 లక్షలు. మొత్తం నగరమంతా ట్రంప్‌కు స్వాగతం చెప్పేందుకు విమానాశ్రయం రహదారిలో ఉండబోదని కచ్చితంగా చెప్పవచ్చు. మరి స్వాగతం చెప్పడానికి 70 లక్షల మంది వస్తారు, కోటిమంది వస్తారు అంటూ ట్రంప్ పదే పదే చెప్పుకోవడం ఎందుకో అర్థం కావడం లేదు" – గౌరవ్ పంథీ,డిజిటల్ మీడియా విభాగం, కాంగ్రెస్

పావులు

"మా ఆడ సింహాలను ముందుపెట్టేసరికే మీకు చెమటలు పడుతున్నాయి. మొత్తం 15 కోట్లమంది ముస్లింలు బయటికొస్తే ఏమవుతుందో ఆలోచించుకోండ'ని ఎంఐఎం ఎమ్మెల్యే చేసిన ప్రసంగం రెచ్చగొట్టేదిగావుంది. విద్వేషం విద్వేషాన్నే పుట్టిస్తుంది. ఇంతకూ షహీన్‌బాగ్‌లోవున్న 'ఆడసింహాలకు' తమ సహోదరుల చేతిలో పావులమయ్యామని తెలుసా?" – మర్యా షకీల్, జర్నలిస్టు, సీఎన్ఎన్–న్యూస్ 18

'వైర'స్

"కరోనా వైరస్ పరిస్థితి కారణంగా ఇప్పటికి వారం రోజులుగా నేనూ, మా ఆవిడా ఆఫీసు పనంతా ఇంటి దగ్గరనుంచే చేస్తున్నాం. వైరస్ వచ్చి మమ్మల్ని ఏమైనా చేయడానికి ముందే నేనూ, మా ఆవిడా ఒకరినొకరం చంపుకుంటామనిపిస్తోంది" – దీపక్ చంద్రన్, వ్యంగ్య రచయిత

పిట్ట కథలు

శ్రీరమణ

మనకు తొట్టతొలి పిట్టకథ రామాయణం. క్రౌంచ మిథునాన్ని ఒక బోయ చంపాడు. తొలి సహగమనం కూడా అక్కడే జరిగింది. శోకం లోంచి శ్లోకం పుట్టింది. మహేతిహాసానికి నాంది వాక్యమైంది. క్రౌంచ పక్షుల్ని వాడుకలో కవుజు పిట్టలంటారు. చుక్కల చుక్కల రెక్కలతో చూడముచ్చటగా ఉంటాయి. పిట్టమాంస ప్రియులు కవుజు రుచి పరమాద్భుతం అంటారు. వేటగాళ్లు దీన్ని చాలా తెలివైన పిట్టగా చెబుతారు. అనవసరంగా ఇది ఎక్కడా కూత వెయ్యదు. కూతతో ఉనికిని చాటుకుని ప్రాణం మీదికి తెచ్చుకోదు. అందుకే వేటగాళ్లు దీన్ని వేటాడాలంటే కవుజు సాయమే తీసుకుంటారు. షికారీల దగ్గర పెంపుడు కవుజులుంటాయ్. నూకలుజల్లి కౌజుల్ని అక్కడ వదులుతారు. పెంపుడు కౌజు చేత 'ఇక్కడ మేతలు న్నాయ్ రమ్మని' కూతలు వేయిస్తారు. పాపం నమ్మి బయటి కవుజులు వచ్చి ముగ్గులో వాల్తాయ్. మరుక్షణం వేటగాడి వలలో పడతాయి. మనిషి తిండి కోసం ఎవరినైనా ఎన్ని మోసాలైనా చేస్తాడు.

దేశంలో పిట్టలు, అనేకానేక పక్షి జాతులు కనుమరుగవుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ప్రకృతి ప్రియుల్ని చాలా బాధపెడుతోంది. నగరీకరణ, అడవుల కొరత, పర్యావరణ కాలుష్యం, మనిషి జిహ్వ చాపల్యం–ఇవన్నీ పిట్టలు కనుమరుగు అవడానికి కారణం. ఎక్కడ దాక్కున్నా మనిషి

అక్షర తూణీరం

పిట్టల్నీ బతకనీయడం లేదు.మనిషి భూమిని, ఆకాశాన్ని, సముద్రాన్నీ ఇప్పటికే వశపరచుకున్నాడు. ఇప్పుడు ఇతర గోళాలమీద దృష్టి సారించాడు. చివరకు మనిషి త్రివిక్రముడిగా మిగులుతాడో, భస్మాసురుడుగా కనుమరుగు అవుతాడో కొన్ని తరాలు ఆగి చూడాల్సి ఉంది. అనేకానేక పరిశోధనల తర్వాత పక్షులు కూడా డైనోసార్స్ నుంచే ఆవిర్భవించాయని తేల్చి చెప్పారు. మనదేశంలో చాలా మంది పక్షి ప్రియులున్నారు. వాళ్లు టెలిస్కోపులు, కెమెరాలు వేసుకుని కంచెలెంబడి అస్తమానం తిరుగుతుంటారు. వాటి కూతల్ని రికార్డు చేసి ఆనందిస్తుంటారు. ఒకప్పుడు ఎటుచూసినా గుంపులుగా కనిపించే కాకులు ఇప్పుడు అపురూపమైపోయాయి. పిచ్చుకలు ఇళ్లలో కిచకిచలాడుతూ, అద్దాల్ని చూసి ఆడుకుంటూ ఎక్కడంటే అక్కడ గూళ్లుపెట్టి గుడ్లు పెడుతూ నానా యాగీ చేస్తుండేవి. ఇప్పుడు లేవు. సెల్‌ఫోన్ టవర్స్ రేడియేషన్ కారణంగా పిచుకలు పోయాయని చెబుతారు. పల్లెటూళ్లలో అతిపెద్ద పరిమాణంలో రాబందులు, కనిపించేవి. ఇవ్వాళ వాటి సంఖ్య గణనీయంగా పడిపోయింది. వాటిని పెంచడానికి లక్షలు వెచ్చించడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. చెట్ల తొర్రలో కాపురముండే రామ చిలకలు, గువ్వలు, గోరువంకలు ఒకనాడు మనుషుల బాల్యాన్ని ఆనందంగా నింపేవి. అన్నం తినక మారాం చేసే పిల్లలకు చందమామ, పావురాలు, రామచిలకల్ని చూపి తల్లులు బువ్వలు తినిపించేవారు. తెలంగాణ రాష్ట్రపక్షి పాలపిట్ట. ఎగిరే ఇంద్ర ధనుస్సులా ఉంటుంది. ఇప్పుడు దాన్ని చూద్దామంటే విజయదశమి పండగరోజు కూడా దర్శనమీయడం లేదు. తక్కువ ఎగురుతూ, ఎక్కువ పరుగులు పెడుతుండే కంచెకోడి బలే రంగు రంగుల పిట్ట. నిజంగా దాన్ని చూసి ఎన్నాళ్లయింద

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శనివారం ॥ 22-2-2020

కొడుకు గెహాన్‌తో వినీ వేణుగోపాల్

యంగ్ మామ్

మునివేళ్ల సృష్టి

వినీ వేణుగోపాల్

అందమైన చిత్రాలను సున్నితమైన బ్రష్‌తో తీర్చిదిద్దుతారు. కానీ, కేరళలోని త్రిస్సూర్‌కు చెందిన వినీ వేణుగోపాల్ తన మునివేళ్లతో అద్భుత చిత్రాలను రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకు 200 కు పైగా చిత్రాలను బ్రష్ లేకుండా వేళ్లతోనే 'గీసిన' వినీని పరిచయస్తులందరూ ప్రశంసలలో ముంచెత్తుతున్నారు.

ప్యాలెస్ చేరిన చిత్రం

రంగులను అద్దుకున్న వేళ్లు తెల్లని కాన్వాస్ పైన కదులుతూ ఒక మంచి చిత్రంగా ప్రాణం పోసుకునే కళలో మూడేళ్లుగా రాణిస్తున్నారు వినీ. ప్రస్తుతం ఆమె సౌదీ అరేబియాలో ఉంటున్నారు. భర్త అక్కడే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగి. ఏడాదిన్నర కొడుకు. పేరు గెహాన్. వాడిని ఆడించడం కోసం రకరకాల ప్రయోగాలు చేసేవారు వినీ. 'ఆ ప్రయోగాల ఫలితమే ఇది' అంటూ ఇటీవల రియాద్‌లోని నైలా ఆర్ట్ గ్యాలరీలో తన వేలి చిత్రాలను ప్రదర్శనకు పెట్టారు. ఆ ప్రదర్శనలో ఉంచిన సౌదీ రాజు అమిర్ మహమ్మద్ బిన్ సల్మాన్ చిత్రం ఇప్పుడు అక్కడి ప్యాలెస్‌లో చేరింది!

కొడుకు ఆటకు రంగులు

వినీ చిన్నప్పటి నుంచే పెయింటింగ్‌లో తన ప్రతిభ కనబరిచేది. అయితే, ఫింగర్ పెయింటింగ్ మాత్రం మూడేళ్ల నుంచే వేస్తున్నారు ఆమె. ఆసక్తి కొద్దీ తనకు తానే సాధన చేసిన వినీ ఇప్పుడు ఈ వర్క్‌లో బిజీగా మారిపోయారు. తన కొడుకు ఆట కోసం మైదా, అందులో కొన్ని ఫుడ్ కలర్స్‌ను ఉపయోగించే క్రమంలో కొడుకుతోపాటూ తనూ కొత్త కొత్త నమూనాలు తయారు చేశారు. అక్కణ్ణుంచే వేళ్లతో పెయింటింగ్ వేస్తే బాగుంటుందనే ఆలోచన చేసి, ప్రయత్నించి సక్సెస్ అయ్యారు. వాటర్ కలర్స్, ఆక్రిలిక్, పేస్టల్ కలర్స్‌తో అందమైన కొలను, సముద్రం ఒడ్డున పిల్లలు కట్టే ఇసుక గూళ్లు.. ఇలా ఏదో ఒకదాన్ని ఆ పెయింటింగ్‌లో ప్రధాన అంశంగా తీసుకుంటారు వినీ. కర్ణాటకలో జరిగే కంబాల బఫెలో రేస్, భయంకరమైన వన్యమృగాల వేట, ఆటలకు సంబంధించిన అంశాలకు కూడా ఆమె తన వేళ్లతో ప్రాణం పోశారు. సౌదీలో ఉండటం వల్ల కావచ్చు.. వినీ చిత్రాల్లో ఎక్కువగా అరేబియన్ జీవన శైలి కనిపిస్తుంది. లాంతరు చేతిలో పట్టుకున్న అరబిక్ మహిళ, ఒంటెల సవారీ, ఎడారి, ఖర్జూర చెట్లు, కాక్టస్ మొక్కలు.. ఇలా ఎన్నో ప్రకృతి నేపథ్యాలు ఈ చిత్రాల్లో కనిపిస్తాయి. 2017లో బహ్రెయిన్‌లో జరిగిన త్రీడీ పెయింటింగ్‌లో గిన్నిస్ రికార్డ్‌ను, 2018లో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ ఎక్సలెన్స్ అవార్డులను పొందారు వినీ. ఎంచుకున్న కళతో ఓ కొత్త దారి వేసుకుంటూ వినీ తనప్రత్యేకతను చాటుకుంటూ వెళుతున్నారు.

– ఆరెన్నార్


ప్రతీకాత్మక చిత్రం

నూరేళ్ల పంటైన పెళ్లి ఫలితం బాగుండాలనుకుంటారంతా. అందుకే అక్కడ ట్రాప్ చేస్తే చిక్కేవారు చాలా ఎక్కువ. మరది రెండో పెళ్లి అయితేనో... మరింత డెస్పరేట్‌నెస్. సరిగ్గా ఈ ఫీలింగ్స్‌నే అనుకూలంగా మలచుకుంటున్నారు మగాళ్లు. ఫేక్ ఐడీలతో, తప్పుడు ప్రొఫైళ్లతో, నకిలీ అర్హతలతో మోసాలకు పాల్పడుతున్నారు. వాటికి ఆన్‌లైన్ మ్యాట్రిమోనీలు వేదికలవుతున్నాయి. ఇలాంటి ఆన్‌లైన్ పెళ్లిసంబంధాల నుంచి జాగ్రత్త పడటమెలాగో చెబుతున్నారు నిపుణులు... అప్రమత్తం కండి, మోసపోకండి.

మ్యాట్రిమోసాలు

అరవింద్ సన్యాల్ ఎవరో నిజంగానే తనకు తెలియదు. కాని ఆ ఇన్‌స్పెక్టర్ చెప్పిన ట్రాన్సాక్షన్ వివరాలు అన్నీ కరెక్టే. బ్యాంక్ అకౌంట్, తను పంపిన అమౌంట్, తేదీ కూడా. కాని వ్యక్తిపేరు అదికాదు. తను ఆ డబ్బును పంపింది తన కాబోయే భర్త తన్మయ్ చంద్రకు. మూడు నెలల కిందట ఓ పేరున్న మ్యాట్రిమోనీ ద్వారా పరిచయం అయ్యాడు. తనలాగే అతనికీ ఇది రెండో పెళ్లి. తను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. అతను డాక్టర్. మ్యాట్రిమోనీలో తన ప్రొఫైల్ చూసి అతనే చాట్ చేశాడు. తర్వాత నుంచి ఫోన్‌కాల్స్ మొదలయ్యాయి. అతనే చేస్తూండేవాడు. అతని తల్లీ డాక్టరే. పేషంట్లు, ఆపరేషన్లు అంటూ అమ్మ, కాలేజీలు, కాన్ఫరెన్స్‌లు అంటూ తన ప్రొఫెసర్ తండ్రి ఎప్పుడూ బిజీగా ఉండడం వల్ల వాళ్లతో మాట్లాడించలేకపోతున్నానని నొచ్చుకునేవాడు. సెమినార్స్ అంటూ తాను ఎప్పుడూ ఒక చోట కుదురుగా ఉండనని.. విదేశాలు తిరుగుతూ ఉంటానని.. అందుకే తనూ కలవలేకపోతున్నాడని ఆమెకు సంజాయిషీ ఇచ్చుకునేవాడు. విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఖరీదైన కానుకలూ పంపాడు. ప్రతిసారి మన పెళ్లయ్యాక... అంటూ ఆమె మనసు దోచుకునేవాడు. ఈ ఆనందంలో మూడు నెలలు గడిచాయి. ఒకరోజు తన ఫ్రెండ్‌కు అర్జెంట్‌గా పదిలక్షలు కావాలని, ప్రస్తుతానికి తన దగ్గర లేవని బాధపడ్డాడు. చలించిపోయిన ఆమె అప్పటికప్పుడు పది లక్షల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేసింది. తర్వాత మూడు రోజులకు మరో పది లక్షలు కావాలని.. నమ్మకం కోసం తన ఇంటి స్థలానికి సంబంధించిన దస్తావేజులు పంపిస్తానని చెప్పాడు. తన ఫ్రెండ్స్‌ను అడిగి ఎలా గోలా సర్దింది. స్నేహితుల నమ్మకం కోసం దస్తావేజులు పంపమని అడిగింది. 'ఓయెస్..' అంటూ ఫోన్ పెట్టేసిన అతను పదిరోజులైనా ఫోన్ చేయలేదు. అయ్యో బాధపడ్డాడేమోననే అపరాధభావంలో కొట్టుకుపోతున్న ఆమెకు పోలీసుల ఫోన్‌కాల్ ద్వారా తెలిసింది అరవింద్ సన్యాల్ చేతిలో తాను మోసపోయినట్టు.

●●●

'మేడం.. కృష్ణ మాధవ్ అనే అతను మీ కోసం పదివేల పౌండ్లు పంపాడు. దీనికి ట్యాక్స్ పే చేస్తేనే మీకు పంపగలం. అతను మీకు తెలుసా?' అంటూ మానసకు ఫోన్‌కాల్.

'అయ్యో తెలుసండీ.. అతను నా ఫియాన్స్. తాను చెప్పాడు కూడా ఇలా పంపిస్తున్నట్టు. ఎంత కట్టాలి ట్యాక్స్?' అడిగింది ఆత్రంగా మానస. మూడు లక్షలు ట్రాన్స్‌ఫర్ చేయమని అకౌంట్ నంబర్ ఇచ్చారు. చేసింది. ఏడు రోజులు గడిచినా పదివేల పౌండ్స్ లేవు.. కృష్ణమాధవ్ ఫోన్‌కాల్ లేదు. ఫ్రాడ్ అని అర్థమైంది. ఒక ఎమ్‌ఎన్‌సీలో పనిచేస్తోంది మానస. తగిన వరుడి కోసం ఫేమస్ మ్యాట్రిమోనీలో తన ప్రొఫైల్‌ను నమోదు చేసుకుంది. లండన్‌లో ఉంటున్న కృష్ణ మాధవ్ ప్రొఫైల్. చూసి ముచ్చటపడింది. ఫేస్‌బుక్‌లో అతని అకౌంట్ చెక్ చేసింది. బిజినెస్ మ్యాన్. హై ప్రొఫైల్. పెద్ద బంగ్లా, మూడు నాలుగు కార్లు, వరల్డ్ టూర్లు.. ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపింది. యాక్సెప్ట్ చేశాడు. అంతే! అప్పటి నుంచి అతనే ఆమెను పింగ్ చేయడం మొదలుపెట్టాడు. ఆ మాటల ప్రవాహానికి... అదిగో అలా మూడు లక్షల ట్రాన్స్‌ఫర్‌తో చెక్ పడింది. లండన్ కాదు కదా.. కనీసం హైదరాబాద్ దాటి వెళ్లలేదు కృష్ణమోహన్.

●●●

'నువ్వు చెప్పిందాని ప్రకారం మీ ఇంటి దస్తావేజులు సరిగ్గా లేవు. పైగా బ్యాంక్ బ్యాలెన్స్ కూడా ఎంతో కొంత ఉండొచ్చు కదా' ఫోన్‌లో చెప్పాడు అతను. 'ఎంతోకొంత ఏంటి? దాదాపు పాతిక లక్షల దాకా ఉన్నాయి' చెప్పిందామె ఫోన్‌లో. 'కచ్చితంగా మీ నాన్నకు ఇన్‌కమ్‌టాక్స్ ప్రాబ్లం రావచ్చు' అతను. 'అయ్యో.. ఇప్పుడెలాగా?' కంగారు పడింది ఆమె. 'ఆ.. ఒక పనిచెయ్యొచ్చు' అన్నాడు. 'ఏంటీ' ఆత్రంగా ఆమె. 'నా ఫ్రెండ్ ఉంటాడు ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో. వాడికి ఆ పాతిక లక్షలు ట్రాన్స్‌ఫర్ చేస్తే.. ప్రాబ్లం సాల్వ్ అయ్యాక మళ్లీ వాటిని మీ నాన్నకు పంపేస్తాడు' అని అతను చెప్పేలోపే 'ఓకే. మా నాన్నకు చెప్పేస్తా' అంది. 'ఆగాగు.. ముందు మా ఫ్రెండ్‌ని ఒప్పించాలి' అన్నాడు అతను. రెండో రోజు ఫోన్ చేసి.. 'చాలా కష్టపడి ఒప్పించాల్సి వచ్చింది మా ఫ్రెండ్‌ను. వాడి మూడ్ చేంజ్ కాకముందే వెంటనే ఆ పాతిక లక్షలు ట్రాన్స్‌ఫర్ చేసేయండి' అంటూ అకౌంట్ డిటైల్స్ ఇచ్చి ఫోన్‌పెట్టేశాడు. డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. అతను ఉడాయించాడు. ఈ పరిచయమూ మ్యాట్రిమోనీదే.

పైనవన్నీ మ్యాట్రిమోనియల్ మోసాలు. ఆ నేరస్థులందరి వల ముప్పై నుంచి ముప్పై అయిదులోపు వయసున్న పునర్వివాహ వధువుల పైనే. వాళ్లందరికి ప్లాట్‌ఫామ్ ఒకటే.. మ్యాట్రిమోనియల్ సైట్స్. ఆ నేరస్థులందరి మోడస్ ఆపరెండి ఒకటే.. ఫేక్ ప్రొఫైల్.

అరవింద్ సన్యాల్, కృష్ణ మాధవ్, అతను.. ఇంకా అలాంటి వాళ్లెందరో. అవేవీ వాళ్ల అసలు పేర్లు కావు. వాళ్ల వృత్తులూ అవి కావు. పేర్లు, ప్రొఫైళ్లు... కుటుంబ వివరాలు అన్నీ నకిలీవే. వీళ్లంతా మ్యాట్రిమోనియల్ సైట్స్‌లో ఫేక్ ప్రొఫైల్ ఏర్పాటు చేసుకుని అందులో ఉన్న వధువుల లిస్ట్ చూస్తారు. రెండో పెళ్లి వాళ్లను ఎంచుకుంటారు. అదీ ఆస్తి, సంపాదన ఉన్న ఆడవాళ్లనే సుమా. అలా ఎంపిక చేసుకున్నాక మ్యాట్రిమోనిలో ఉన్న తమ నకిలీ ప్రొఫైల్‌తోనే ఫేస్‌బుక్‌లో ఒక ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసుకుంటారు. ఆ అమ్మాయిల ఆసక్తులు, అభిచురుచులకు తగ్గట్టుగా. ఇక అక్కడి నుంచి ప్రేమ, పెళ్లి నాటకం మొదలుపెట్టి.. ఇలా మోసంతో దానికి ఎండ్ పలుకుతారు. కొన్నేళ్ల కిందట మొదలైన ఈ ధోరణి కొంతకాలంగా మరీ పెరిగిపోయింది. ఇంకాస్త ముందుకు వెళ్లి .. వాళ్ల ఫోటోలు, వీడియోలనూ వైరల్ చేస్తామంటూ బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్స్‌కూ దిగుతున్నారు. ఇలాంటి వారి వలలో పడకుండా ఉండాలంటే సోషల్ మీడియాను గుడ్డిగా నమ్మకుండా ఉండాలి ముందు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి...

ఆన్‌లైన్ మ్యారేజ్ సైట్లలో మీ వివరాలను కొత్త మెయిల్ ఐడీతో నమోదు చేసుకోండి. మీ ప్రొఫైల్ నచ్చి.. మీతో జీవితం పంచుకోవాలనుకునే వాళ్లెప్పుడూ మిమ్మల్ని తొందరపెట్టరు. మీ స్పేస్‌ను, మీ టైమ్‌ను గౌరవిస్తారు. వీటికి విరుద్ధంగా మీ మీద ఒత్తిడి తెస్తున్నారంటే వాళ్లను అనుమానించాల్సిందే. అలాగే మ్యాట్రిమోనియల్ సైట్‌లో దరఖాస్తు చేసుకున్న వెంటనే ఫేస్‌బుక్, ఇతర సోషల్‌మీడియా అకౌంట్లను క్లోజ్ చేయడం మంచిది. ఒకవేళ కొనసాగించాలనుకున్నా ఫొటోలతో సహా మీ వ్యక్తిగత వివరాలన్నిటినీ అందులోంచి తొలగించండి. వీలైతే ఆన్‌లైన్ సైట్ల పెళ్లి సంబంధాలకు దూరంగా ఉండండి.

– అనిల్ రాచమల్ల, ఇంటర్‌నెట్ ఎథిక్స్ అండ్ డిజిటల్ వెల్‌నెస్ ఎక్స్‌పర్ట్.

దీనికి విరుగుడు ఏంటి?

'మ్యాట్రిమోనియల్ సైట్స్‌లో వ్యక్తిగత వివరాలను పూర్తిగా ఇవ్వకూడదు. అలాగే తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు ఇవ్వాలి. అవతలి వ్యక్తి వివరాలను కూడా జాగ్రత్తగా చూడాలి. వరుడి వైపు నుంచి కూడా అతని తల్లిదండ్రుల వివరాలు, ఫోన్ నంబర్లు ఉంటేనే సంప్రదించాలి. ఇప్పుడు నేరుగా వరుడిగా అవతారమెత్తిన వ్యక్తి మోసానికి పాల్పడడం లేదు. డబ్బు లావాదేవీల కోసం మధ్యవర్తులను పెట్టుకుంటున్నారు. ఆ మధ్యవర్తులకు కమీషన్ ఆశ చూసి వాళ్ల అకౌంట్లోకి డబ్బులు వేయిస్తున్నారు. దాంతో అసలు నేరస్థులు దొరకడం లేదు. మోసం చేసిన వెంటనే అన్నీ మార్చేస్తారు నంబర్ల నుంచి స్థావరాల దాక. సాధారణంగా దీని వెనక నైజీరియన్లు, ఇతర ఆఫ్రికన్ దేశాల వాళ్లే ఎక్కువగా ఉంటున్నారు. సోషల్ మీడియాలో కూడా వివరాలను, ఫొటోలను పోస్ట్ చేయకూడదు. అమ్మాయిలు, అమ్మాయి తరపు వాళ్లు జాగ్రత్తగా ఉండాలి.

– కేవీఎమ్ ప్రసాద్, ఏసీపీ (సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ)

నేరస్థులకు శిక్షలు?

'ఐటీ యాక్ట్ కిందకు వచ్చే ఈ నేరాలకు శిక్షలు ఉన్నాయి. తన అసలు గుర్తింపుతో కాకుండా మరో వ్యక్తిలా నటించి మోసానికి పాల్పడే ఈ నేరాన్ని ఐటీ యాక్ట్ 66 (డి) కింద మోసంగా పరిగణిస్తున్నారు. దీనికి మూడేళ్ల జైలు శిక్షతోపాటు లక్ష రూపాయల జరిమానా ఉంటుంది. అలాగే ఇండియన్ పీనల్ కోడ్‌లోనూ దీనికి శిక్షలున్నాయి. ఐపీసీలోని సెక్షన్ 416.. దీన్ని వంచన, మోసం కింద పరిగణించి ఐపీసీలోని సెక్షన్ 417 ప్రకారం యేడాది పాటు జైలు శిక్షను ఖరారు చేస్తోంది. అలాగే ఐపీసీలోని సెక్షన్ 418.. దీన్ని విపరీతమైన నేరంగా పరిగణించి అంటే ఒక వ్యక్తి పోలీస్ అధికారిగా, ఐఏఎస్, ఐఆర్ఎస్ వంటి ప్రభుత్వ ఉన్నతోద్యోగులుగా నటించి మోసం చేసినందుకు ఐపీసీలోని సెక్షన్ 419 ప్రకారం మూడేళ్ల జైలు శిక్ష, జరిమానాను విధిస్తోంది. వీటన్నిటితోపాటు చీటింగ్ పేరుతో ఐపీసీలోని సెక్షన్ 420 కిందా కేసు నమోదు చేయొచ్చు. అంతేకాకుండా.. ఈ మోసాలు జరగడానికి తావిచ్చిన ఆన్‌లైన్ సర్వీస్ ప్రొవైడర్లయిన మ్యాట్రిమోనియల్ పోర్టల్స్‌కూ ఐటీ యాక్ట్‌లోని సెక్షన్ 79 (3) ప్రకారం శిక్ష పడుతుంది. ఒకవేళ ఇలా మోసం చేసి అవతలి వ్యక్తి పెళ్లి చేసుకుంటే .. పెళ్లయిన యేడాదిలోపు ఆ అమ్మాయిలకు అనల్‌మెంట్ ఆఫ్ మ్యారేజ్ అంటే తమ వివాహాన్ని రద్దు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది చట్టం.

– ఇ. పార్వతి, అడ్వకేట్, ఫ్యామిలీ కౌన్సెలర్.

రంగం సిద్ధమైంది

ప్రశ్న జవాబు

'రోడ్ మ్యాప్' అంటే ఏమిటి? భారత సైన్యంలోని మహిళా ఆర్మీ అధికారుల్ని 'పర్మినెంట్ కమిషన్'లోకి తీసుకోడానికి రోడ్ మ్యాప్ రెడీ అయిందని గురువారం ఆర్మీ చీఫ్ నరవణె అన్నారు కదా.

రోడ్ మ్యాప్ అంటే ఒక ప్రణాళిక. ఒక పనికి విధి విధానాలు ఏర్పాటు చేసుకోవడం. ఆర్మీలోని 'పర్మినెంట్ కమిషన్' (పి.సి) లోకి ఆర్మీలోని 'షార్ట్-సర్వీస్ కమిషన్'(ఎస్.ఎస్.సి.)లో ఉన్న మహిళా ఆర్మీ అధికారులను తీసుకోవాలని గత సోమవారం సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ఆ పనికి రోడ్ మ్యాప్ తయారైంది.

● తక్షణం ఎవరికి ప్రయోజం?

సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు మేరకు మూడు నెలల్లో.. ఎస్.ఎస్.సి.లో ఏ విభాగంలోనైనా పదేళ్ల సర్వీసు పూర్తి చేసిన మహిళా ఆర్మీ అధికారులందరికీ ప్రయోజనమే. పి.సి.లోకి వారికి పదోన్నతి లభిస్తుంది.

● ఎస్.ఎస్.సి.లో పదేళ్లు పూర్తయిన వారంతా కచ్చితంగా పి.సి.లో చేరాల్సిందేనా?

కచ్చితంగా ఏం లేదు. ఇష్టం ఉన్నవారు చేరవచ్చు. ఇష్టం లేనివాళ్లు పదేళ్ల సర్వీసు తర్వాత మరో నాలుగేళ్లు ఎస్.ఎస్.సి.లోనే ఉండొచ్చు. ఆ తర్వాత వారికి ఉద్యోగ విరమణే.

● రోడ్‌మ్యాప్ తయారైంది. తర్వాతేమిటి?

ప్రస్తుతం ఆర్మీలో 1653 మంది మహిళా ఆర్మీ అధికారులు ఉన్నారు. వారిలో పదేళ్ల సర్వీసు పూర్తయిన వారు 600 మంది ఉన్నారు. ఇక ఇప్పుడు వీళ్లందరికీ లెటర్‌లు పంపుతారు. పర్మినెంట్ కమిషన్‌లోకి వెళ్లడం సమ్మతమేనా అని. సమ్మతం అయినవారు 60 ఏళ్ల వయసు వచ్చేవరకు పి.సి. అధికారిగా ఉండొచ్చు. ఆర్మీలోని వివిధ విభాగాలలో (పోరాట విధులు సహా) అత్యున్నత హోదాలకు చేరుకోవచ్చు. ఇప్పటి వరకు షార్ట్ సర్వీస్ కమిషన్‌లో ఉన్న పురుషులకు మాత్రమే పర్మినెంట్ కమిషన్‌లోకి వెళ్లేందుకు వీలుండేది.

● భారత సైన్యంలో ప్రస్తుతం ఎంతమంది ఉన్నారు?

అన్ని విభాగాల్లోని స్త్రీ పురుషులందరూ కలిపి 13 లక్షల మంది ఉన్నారు. వారిలో 41 వేల మంది పురుష ఆఫీసర్‌లు. (మహిళా అధికారుల సంఖ్య.. పై సమాధానంలో ఉంది చూడండి).

గత ఏడాది రిపబ్లిక్ పరేడ్‌లో తొలిసారి పురుష సైనిక దళానికి సారథ్యం వహించిన ఆర్మీ అధికారి లెఫ్టినెంట్ భావనా కస్తూరి (27)

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ ॥ శనివారం
22-2-2020

టేస్టీ టొమేటి

టొమాటో కొనకుండా కూరగాయలు కొనటం పూర్తి కాదు.
ఏ వంటలోనైనా పడక తప్పని కాయగూర టొమాటో.
కాని టొమాటోకే ఒక అస్థిత్వం ఉంది.
దానికంటూ కొన్ని రెసిపీలున్నాయి.
అది చేసే కొన్ని మేళ్లు ఉన్నాయి.
అది చూపే కొన్ని రుచులు ఉన్నాయి.
పిజ్జా సాస్, టొమాటో సాస్, టొమాటో షోర్బా,
టొమాటో ఖజూర్ చట్నీ, టొమాటో చోకా...
వీటిని ప్రయత్నించండి,
టొమాటోనే
మేటి అనండి.

టొమాటో సాస్

కావలసినవి: టొమాటోలు – రెండున్నర కిలోలు; వెల్లుల్లిరెబ్బలు – 15; అల్లం తురుము – ఒక టేబుల్ స్పూను; ఎండు మిర్చి – 10; కిస్ మిస్ – అర కప్పు; వైట్ వెనిగర్ – అర కప్పు; ఉప్పు – తగినంత; పంచదార – ఒక కప్పు; సోడియం బెంజోట్ – పావు టీ స్పూను.

తయారీ: ● టొమాటోలను నీళ్లలో శుభ్రంగా కడిగి, సన్నగా తరగాలి ● స్టౌమీద పెద్ద పాత్రలో టొమాటో ముక్కలు వేసి, అల్లం వెల్లుల్లి, ఎండు మిర్చి, కిస్ మిస్, వైట్ వెనిగర్, ఉప్పు, పంచదార జత చేసి, బాగా కలియబెట్టి సన్నని మంట మీద కొద్దిసేపు ఉడికించాలి (మధ్యమధ్యలో కలుపుతుండాలి) టొమాటో గుజ్జు బాగా ఉడికి చిక్కబడ్డాక దింపి (సుమారు అరగంట సమయం పడుతుంది) చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా చేసి, జల్లెడ పట్టాలి ● ఈ గుజ్జును ఒక పెద్ద పాత్రలో వేసి మరోమారు స్టౌ మీద ఉంచి సుమారు అర గంట సేపు ఉడికించాలి ● ఒక చిన్న పాత్రలో ఒక టీ స్పూను నీళ్లు, పావు టీ స్పూను సోడియం బెంజోట్ వేసి కరిగేవరకు కలిపి, తయారైన కెచప్‌లో వేసి కలిపి దింపేయాలి ● చల్లారాక జాడీలోకి తీసుకుని భద్రపరచుకోవాలి ● ఫ్రిజ్‌లో ఉంచి, రెండు రోజుల తరవాత వాడుకోవాలి.

టొమాటో చోకా

కావలసినవి: టొమాటోలు – 200 గ్రా; పచ్చి మిర్చి తరుగు – అర టీ స్పూను; అల్లం తురుము – అర టీ స్పూను; నిమ్మ రసం – అర టీ స్పూను; ఆవ నూనె – అర టీ స్పూను; కొత్తిమీర – ఒక టేబుల్ స్పూను.

తయారీ: ● టొమాటోలను శుభ్రంగా కడిగి, పొడిగా ఉన్న గ్రిల్ మీద ఉంచి కాల్చాలి (పెనం మీద కూడా వేడి చేసుకోవచ్చు) ● బాగా కాలే వరకు ముందుకి, వెనక్కు తిప్పుతూ కాల్చి తీసేసి, చల్లారనివ్వాలి ● బాగా చల్లారాక తొక్కలు తీసేసి, గుజ్జును ఒక పాత్రలోకి తీసుకోవాలి ● పచ్చి మిర్చి తరుగు, వెల్లుల్లి తరుగు, కొత్తిమీర తరుగు, ఆవ నూనె, నిమ్మ రసం జత చేయాలి ● ఉప్పు జత చేసి బాగా కలియబెట్టాలి ● పరాఠా, చపాతీ, పూరీలలోకి రుచిగా ఉంటుంది.

టొమాటో ఖజూర్ చట్నీ

కావలసినవి: ఆవ నూనె – 2 టేబుల్ స్పూన్లు; పాంచ్ పోరన్ (మెంతులు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, సోంపు) – ఒక టీ స్పూను; ఎండు మిర్చి – 2; అల్లం తురుము – అర టీ స్పూను; టొమాటోలు – పావు కేజీ; కిస్‌మిస్ – ఒక టేబుల్ స్పూను; ఖర్జూరాల తరుగు – 2 టేబుల్ స్పూన్లు; పంచదార – 2 టేబుల్ స్పూన్లు; ఆమ్‌చూర్ పొడి – ఒక టీ స్పూను; ఉప్పు – తగినంత.

తయారీ: ● స్టౌ మీద బాణలిలో ఆవ నూనె వేడి చేశాక, పాంచ్ పోరన్ జత చేసి వేయించాలి ● ఎండు మిర్చి జత చేసి మరోమారు వేయించాలి ● అల్లం తురుము జత చేసి, కొద్ది సేపు వేయించాలి ● టొమాటో తరుగు జత చేయాలి ● ఉప్పు జత చేసి మరోమారు కలియబెట్టి, మూత ఉంచి, సుమారు పది నిమిషాల పాటు ఉడికించాలి ● మెత్తగా ఉడికిన తరవాత కిస్‌మిస్, ఖర్జూరాల తరుగు జత చేసి మరోమారు కలపాలి ● పంచదార, ఆమ్‌చూర్ పొడి జత చేసి మరోమారు కలిపి, మూత ఉంచి, సుమారు ఐదు నిమిషాల పాటు ఉడికించి దింపి, చల్లారాక గాలిచొరని డబ్బాలోకి తీసుకోవాలి (ఫ్రిజ్‌లో ఉంచితే సుమారు నాలుగైదు రోజుల వరకు నిల్వ ఉంటుంది).

పిజ్జా సాస్

కావలసినవి: టొమాటో ముక్కలు – 3 కప్పులు; వెల్లుల్లి తరుగు – టీ స్పూను; పుదీనా – ఒకటిన్నర టేబుల్ స్పూన్లు; ఆలివ్ ఆయిల్ – 3 టేబుల్ స్పూన్లు; ఉప్పు – తగినంత; మిరియాల పొడి – తగినంత.

తయారీ
● టొమాటోలను శుభ్రంగా కడిగి, ముక్కలుగా కట్ చేసి, మిక్సీలో వేసి గుజ్జు చేసి, పక్కన ఉంచాలి
● స్టౌ మీద బాణలిలో ఆలివ్ ఆయిల్ వేసి కాగాక, వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి
● టొమాటో గుజ్జు జత చేసి నాలుగైదు నిమిషాలు సన్నని మంట మీద వేయించాలి
● గుజ్జు బాగా ఉడికిన తరవాత, పుదీనా ఆకులు, ఉప్పు, మిరియాల పొడి జత చేసి, దింపేయాలి
● పిజ్జా మీద సాస్ వేసి సర్వ్ చేయాలి.

టొమాటో షోర్బా

కావలసినవి: టొమాటో తరుగు – 2 కప్పులు; నూనె – అర టేబుల్ స్పూను; బిర్యానీ ఆకు – 1; జీలకర్ర – అర టీ స్పూను; అల్లం వెల్లుల్లి ముద్ద – అర టీ స్పూను; పసుపు – పావు టీ స్పూను; మిరప కారం – పావు టీ స్పూను; ధనియాల పొడి – పావు టీ స్పూను; గరం మసాలా – పావు టీ స్పూను; మిరియాల పొడి – పావు టీ స్పూను; కొత్తిమీర – 3 టేబుల్ స్పూన్లు; నీళ్లు – 2 కప్పులు; ఉప్పు – తగినంత.

తయారీ: ● టొమాటోలను శుభ్రంగా కడిగి, మిక్సీలో వేసి మెత్తగా చేసి, పక్కన ఉంచాలి ● స్టౌ మీద బాణలిలో అర టేబుల్ స్పూను నూనె వేసి కాగాక, జీలకర్ర వేసి చిటపటలాడించాలి ● అల్లం వెల్లుల్లి ముద్ద జత చేసి కలియబెట్టాలి ● టొమాటో గుజ్జు, బిర్యానీ ఆకు జత చేసి బాగా కలపాలి ● పసుపు, మిరప కారం, ధనియాల పొడి, గరం మసాలా, మిరియాల పొడి జత చేసి బాగా కలియబెట్టాలి ● రెండు కప్పుల నీళ్లు జత చేయాలి ● మంట బాగా తగ్గించి, ఈ మిశ్రమాన్ని ఐదు నిమిషాల పాటు ఉడికించాక, ఉప్పు జత చేయాలి ● చివరగా కొత్తిమీర జత చేసి దింపేయాలి ● ఇది వెజ్ పులావు, కాజూ రైస్, జీరా రైస్‌లతో కలిపి తింటే రుచిగా ఉంటుంది.

ఆయుర్వేదం

టొమాటో మాటున ఆరోగ్యం

ప్రాచీన భారతదేశీయ వైద్యమైన ఆయుర్వేదంలో టొమాటో ప్రస్తావన లేదు. ఇది మన దేశపు పంట కాకపోవటమే ఇందుకు కారణం. మౌలికంగా ఇది అమెరికా సీమకు చెందినది. క్రీ.శ. 7వ శతాబ్దంలో పెరూ, చిలీ, బొలీవియా దేశాలలో ఈ పంట ప్రారంభమైంది. అనంతరం 16వ శతాబ్దంలో ఐరోపా వాసులకు పరిచయమైంది. తదనంతరం పోర్చుగీసు వారి ద్వారా భారతదేశానికి సంక్రమించింది. ఈ పండు ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఈ రక్త వర్ణానికి భయపడి ప్రారంభదశలో దీనిని విషతుల్యంగా భావించి తినేవారు కాదు. క్రమేణా దీని రుచిని, ఆరోగ్య ప్రయోజనాలను ఆస్వాదించటం మొదలైంది. వాస్తవానికి ఈ చెట్టు కాండంలోనూ, ఆకులలోనూ ఉండే సోలానిన్ అనే పదార్థం దుర్గుణాలను కలిగి ఉంటుంది. అందుకే ఏ జంతువూ ఈ చెట్ల జోలికి పోదు.

దీంట్లో ప్రధానంగా పులుపు, తీపి రుచులు ఉంటాయి. కొద్దిగా లవణ రసం (ఉప్పగా) కూడా ఉంటుంది. కనుక ఏ కూరగాయలతో దీనిని కలిపి వండినా, పచ్చిగా సేవించినా వాటి రుచి మరింత పెరుగుతుంది. వాతహరంగా ఉపకరిస్తుంది.

ఆధునికశాస్త్రరీత్యా పోషక విలువలు

సుమారుగా ఒక కప్పు (150 గ్రా.) టొమాటో పండ్లలోని పోషక విలువల శాతాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

క్యాలరీలు (శక్తి) 1%, పిండి పదార్థాలు 2%, ఆహారపు పీచు 7%, శర్కర 2.8%, ఒమేగా త్రీ ఫాటీ యాసిడ్స్ 3%.

విటమిన్‌లు

ఎ – 25%, సి – 32%, ఇ – 4%, కె –15%, బీ కాంప్లెక్స్ – సరాసరి 4%

ఖనిజ లవణాలు (మినరల్స్)

క్యాల్షియం– 1%, ఐరన్ – 4%, మెగ్నీషియం – 4%, ఫాస్ఫరస్ – 4% జింక్ – 2%, కాపర్ – 4%, మాంగనీసు – 8%, పొటాషియం–10%. లైకోపిన్, ల్యూటిన్, బీటాకొరెటిన్ సమృద్ధిగా ఉంటాయి.

ఉండనివి (శూన్యం)

కొలెస్టరాల్, స్టార్చ్, సోడియం, సెలీనియం (విషం), విటమిన్ డి అండ్ బి12.

ప్రయోజనాలు:

వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. చర్మ కాంతి, కంటి చూపు మెరుగుపడతాయి. కేశాలు దృఢంగా పెరుగుతాయి. గుండెకు బలం, కండరాల శక్తి పెరుగుతాయి. అధిక రక్తపీడనం (అధిక బీపీ) అదుపులోకి వస్తుంది. యాంటీ ఆక్సిడెంట్ గుణం కలిగి రోగాలను దరిచేర నీయదు. బరువు తగ్గేవారికి ఇదిమంచి ఆహారం. శరీరానికి నీటి శాతం పుష్కలంగా అందుతుంది. క్యాబేజీ కుటుంబానికి చెందిన బ్రొకోలీతో టొమాటోను కలిపి తింటే ప్రొస్టేట్ క్యాన్సర్, పాంక్రియాసిస్ క్యాన్సర్లు తగ్గుతాయని ఇటీవలి పరిశోధనలు వెల్లడి చేస్తున్నాయి.

గమనిక: దీంట్లో పొటాషియం అధికంగా ఉంటుంది కనుక 'మూత్రపిండాలలో రాళ్లు' వ్యాధి గ్రస్తులు దీనిని సేవించరాదు.



- డా. వృద్ధుల లక్ష్మీనరసింహశాస్త్రి ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు, హైదరాబాద్, ఫోన్: 9963634484

ఫుడ్ ప్రింట్స్

తాజాగా తినండి

మాదాపూర్ 100 ఫీట్ రోడ్డులో నుంచి కొద్దిగా ముందుకు వెళితే, జనంతో కిటకిటలాడుతూ 'తాజా కిచెన్' కనిపిస్తుంది.

ఎంతోమంది విద్యార్థులకు అదొక అక్షయపాత్రలాంటిది. అతి తక్కువ ధరకే మూడు పూటలా కడుపు నింపుతుంది. అక్కడకు బెంజ్, ఆడి కార్లతోపాటు, మున్సిపల్ ఉద్యోగులు కూడా వస్తుంటారు. కడుపు నింపుకుని, సంతృప్తిగా త్రేన్చి వెళ్తుంటారు. అదే 'తాజా కిచెన్'

'మా దగ్గరకు రకరకాల వారు వచ్చి టిఫిన్లు తిని వెళ్తుంటారు. రుచి పరీక్షించడం కోసం కార్లలో వస్తుంటే, కడుపు నింపుకోవటం కోసం సామాన్య ఉద్యోగులు వస్తుంటారు. అందరూ చాలా బాగుందని మెచ్చుకుని వెళ్తుంటారు' అంటారు బిఎస్‌సి చదువుకున్న 'తాజా కిచెన్' యజమాని విఘ్నేశ్.

బెంగళూరులో 'తాజా తిండి' (తిండి అంటే కన్నడలో టిఫిన్ అని అర్థం) పేరున సుమారు పది సంవత్సరాల క్రితం శ్రీనివాస్ అనే వ్యక్తి ఆలోచన నుంచి ఈ టిఫిన్ సెంటర్ ప్రారంభమైంది. విదేశాలలో పర్యటించిన శ్రీనివాస్ భారతదేశంలో అతి తక్కువ ధరకు పరిశుభ్రమైన ఆహారం అందించాలనుకున్నారు. అలా ప్రారంభమైంది 'తాజా తిండి'. అదే పద్ధతిలో హైదరాబాద్‌లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తక్కువ ధరకే అందించడం కోసం 'తాజా కిచెన్'ను ప్రారంభించారు. 'వంద మందికి ఎక్కువ ధరలకు టిఫిన్ పెట్టి, ఎక్కువ లాభం సంపాదించటం కంటె, వెయ్యి మందికి తక్కువ ధరకు అందించి అదే లాభాన్ని సంపాదించటం న్యాయం అనిపించింది. ఆరోగ్యకరమైన పదార్థాలను, అతి తక్కువ ధరలకు అందించటమే మా లక్ష్యం' అంటారు విఘ్నేష్.

అంతర్జాతీయ ప్రమాణాలతో దక్షిణ భారతదేశపు శాకాహార వంటకాలను అందిస్తూ, కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు వీరు. అందమైన అలంకారాలతో కూడిన వాతావరణంలో మనసుకి ఆహ్లాదం కలిగించేలా పచ్చటి వెదురు చెట్ల నీడన ఫలహారాలు అందిస్తున్నారు. ఇక్కడకు వచ్చిన వాళ్లకి మెనూ కార్డు ఇవ్వవలసిన అవసరం ఉండదు. బోర్డు మీద వాటి పేర్లు, ధరలతో పాటు, పక్కనే ఉన్న టీవీలో వాటి తయారీ వీడియో ప్లే అవుతూ ఉంటుంది.

– సంభాషణ: వైజయంతి పురాణపండ

వచ్చిన వారిలో కొందరు అల్లం చట్నీ లేదని, సాంబారు లేదనీ గొడవ పడుతుంటారు. బెంగళూరులోని వందేళ్లనాటి 'బ్రాహ్మిన్స్ కాఫీ బార్' లో మాత్రమే తయారయ్యే చట్నీలను తయారు చేస్తున్నాం. పాతతరం సంప్రదాయ చట్నీలను మాత్రమే తయారుచేసి, అందిస్తామని అర్థమయ్యేలా చెబుతాం. చట్నీ మారు వడ్డించుకోవాలంటే, కౌంటర్ దాకా వెళ్లి నిరీక్షించాల్సిన పని లేదు. అది కూడా వారికి అందుబాటులో ఉంచుతాం. ఏ పదార్థమూ, వస్తువూ వృథా కాకుండా జాగ్రత్తపడతాం. ఆయా టిఫిన్లకి అనుకూలమైన విధంగా ప్లేట్లు తయారు చేయించాం. ప్లేట్లను ఎప్పటికప్పుడు డిష్ వాషర్‌లో వేడి నీళ్లతో శుభ్రం చేస్తాం. ప్లాస్టిక్ వాడకానికి పూర్తి వ్యతిరేకం. ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేశాం. మంచినీళ్ల బాటిల్స్ అమ్మకం పూర్తిగా నిషేధం. అన్నిటినీ స్టిరైల్ చేసి వాడతాం.



- అనంత్, మేనేజర్

ఇక్కడ మేం ఈ సెంటర్ ప్రారంభించాలనుకున్నప్పుడు 'కర్ణాటక ఫుడ్ ఎవరు తింటారు?' అని నిరుత్సాహపరిచారు. మిగిలిన అంతర్జాతీయ పదార్థాలను తింటున్నప్పుడు ఇది మాత్రం ఎందుకు తినరు అని పట్టుదలగా ప్రారంభించాం. అందరూ ఆదరిస్తున్నారు. వంటవారిని కర్ణాటక నుంచి తీసుకువచ్చాం. వడ్డించిన పదార్థాలు ప్లేటులో నుంచి కిందకు పడిపోకుండా, చేతులు కాలకుండా ఉండాలనే లక్ష్యంతో మందంగా ఉండే ప్లేట్లు తయారుచేయించాం. కృత్రిమ పదార్థాలను అస్సలు ఉపయోగించం. మాది ఓపెన్‌కిచెన్. లోపలకు వచ్చి ఎవ్వరైనా చూసుకోవచ్చు. టైమింగ్స్ విషయంలో కరెక్ట్‌గా ఉంటాం. లేదంటే కిచెన్ క్లీనింగ్ కుదరదు. పేరుకి తగ్గట్లుగా అన్నీ తాజా వస్తువులే ఉపయోగిస్తాం. హైదరాబాద్‌లో.. టిఫిన్ కోసం నిలబడి, టోకెన్ తీసుకుని, ఆనందంగా తినటం ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది. ప్రముఖ సినీ దర్శకులు ఏ.ఎం. రత్నం, క్రిష్, తరుణ్‌భాస్కర్ వంటి వారంతా 'తాజా కిచెన్' టిఫిన్లను రుచి చూసి ప్రశంసించారు.

- విఘ్నేష్, యజమాని

యంగ్ బాలీవుడ్ -15 / సారా అలీ ఖాన్

పటౌడి యువరాణి

**తాత పేరు టైగర్ పటౌడి.
ఆయన పటౌడి నవాబు.
తండ్రి సైఫ్ అలీ ఖాన్. చిన్న నవాబు.
లెక్కప్రకారం తను యువరాణి
పటౌడి పరగణాకి.
కాని అలా జరగలేదు.
తల్లి తండ్రి విడిపోయారు.
తల్లితో బతకాల్సి వచ్చింది.
కాని ఖాన్‌దాన్‌ను నిలబెట్టే సత్తా
తనకే ఉందని నిరూపించుకుంది.
ఇవాళ పటౌడి సంస్థానం
ఆమెను చూసి గర్వపడుతోంది.**



తల్లి అమృతా సింగ్: అమృతా సింగ్ అంటే 'బేతాబ్' హీరోయిన్. సన్ని డియోల్‌తో కలిసి ఆమె 1983లో మొదటిసారి వెండితెర మీద కనిపించిన ప్పుడు ప్రేక్షకులు ఆమె గ్లామర్‌కు దాసోహం అయ్యారు. ఆ తర్వాత ఆమె 'సాహెబ్', 'మర్ద్', 'చమేలీ కి షాదీ' వంటి పెద్ద పెద్ద హిట్స్ ఇచ్చారు. అమృతా సింగ్ కోసం బాలీవుడ్ హీరోలు చాలా మంది ప్రేమలేఖలు చేతిలో పట్టుకుని తిరుగుతూ ఉండేవారు. కాని అమృతా సింగ్‌కు క్రికెట్ అంటే ఇష్టం. క్రికెటర్ రవిశాస్త్రి మరీ ఇష్టం. వారి మధ్య ప్రేమ నడిచింది. రవిశాస్త్రి గ్రౌండ్‌లో ఫోర్ కొట్టిన ప్పుడల్లా కెమెరా వైపుకు తిరిగి గాలిలో చూపుడు వేలితో 'డి' అక్షరం రాసేవాడు. 'డి' అంటే డింగీ అని అర్థం. ఇది బేతాబ్‌లో అమృతా సింగ్ ముద్దు పేరు.

తండ్రి సైఫ్ అలీ ఖాన్: సైఫ్ అలీ ఖాన్ టైగర్ పటౌడి కుమారుడు.నటి షర్మిలా టాగూర్ ముద్దుల కొడుకు. అతడు టైగ ర్‌లా క్రికెటర్ కావచ్చు. కాని లండన్‌లో చదువుకున్నాక తల్లిలా సినిమా రంగా నికి వద్దామనుకున్నాడు. పటౌడీ యువరాజు సినిమా రంగంలో వస్తా నంటే కాదనేవారెవరు. షర్మిలా టాగోర్ దగ్గరుండి అతణ్ణి సినిమాల్లో 1993లో ప్రవేశ పెట్టింది. 'మై ఖిలాడీ తూ అనాడీ', 'కచ్చేధాగే', 'హమ్ సాత్ సాత్ హై' లాంటి ఒకటి రెండు సిని మాలు హిట్ కావడం తప్పితే పెద్దగా బ్రేక్ రాలేదు. కెరీర్ అగ మ్యగోచరంగా ఉంది.

కుటుంబం: అయితే సైఫ్ అలీ ఖాన్ సినిమాల్లోకి రాక ముందే అమృతా సింగ్ ప్రేమలో పడ్డాడు. చదువు ముగించుకుని ముంబై వచ్చాక అమృతా సింగ్ సినిమాలు చూసి ఆమె కాంటాక్ట్ సంపాదించి పొగడటం మొదలుపెట్టాడు. చాలా సార్లు ఆమె ఫ్లాట్‌కు వెళ్లి డిన్నర్‌కు తీసుకువెళ్లే వాడు. సైఫ్ అమృతా సింగ్ కంటే 12 ఏళ్లు చిన్నవాడు. మొదలు ఇదంతా ఆటగా ఉండేది. కాని రాను రాను అమృతా అతడి ఆకర్షణలో పడింది. అమృతా సింగ్ కెరీర్ అప్పటికే పదేళ్లు ముగించుకోవడంతో పెళ్లి చేసుకోవాలనే ఆలోచనలో ఉండగా ఊపిరి సలపనివ్వక సైఫ్ ఆమె వెంట పడ్డాడు. వాళ్లిద్దరూ పెళ్లి చేసుకుందామనుకోవడం పెద్ద దుమారం రేపింది. సైఫ్ ఇంట్లో ఈ పెళ్లి సుతరామూ ఇష్టం లేదు. అందరినీ ఎదిరించి ఈ పెళ్లి చేసుకున్నాడు. అది నిలవదని చాలామంది జోస్యం చెప్పారు. కాని 1991లో పెళ్లయితే 2004 వరకు ఆ పెళ్లి నిలి చింది. కూతురు సారా అలీ ఖాన్, కొడుకు ఇబ్రా హీమ్ అలీ ఖాన్... మొత్తం నలుగురు సభ్యుల కుటుంబం కళకళలాడింది. కాని 2004లో విడాకు లతో చెదిరిపోయింది.

సారా అలీ ఖాన్: తల్లిదండ్రులు విడిపోయే సమయానికి సారాకు 9 సంవత్సరాలు. తమ్ముడు నాలుగేళ్ల చిన్నపిల్లవాడు. 2001లో వచ్చిన 'దిల్ చాహ్‌తాహై' సినిమా ఈ విడాకులకు పరోక్ష కారణం అని చెప్పవచ్చు. ఆ సినిమాతో సైఫ్ అలీ ఖాన్ స్టార్‌డమ్‌కు చేరుకున్నాడు. బిజీ అయిపో

సారా అలీఖాన్

యాడు. కొత్త ఆకర్షణలు చుట్టుముట్టాయి. ఈ నేప థ్యంలో కుటుంబం నుంచి దూరం కాసాగాడు. ఇది తట్టుకోలేని అమృతా సింగ్ విడాకులకు సిద్ధ మైంది. కాని విడాకులు తీసుకున్నాక అతని నీడ పిల్లల మీద పడకూడదు అన్నంత పంతంగా వ్యవ హరించింది. చాలా రోజులు సారా తల్లే లోకంగా పెరిగింది. నిజానికి త్యాగమంతా అమృతాదే. పెళ్లి చేసుకున్నాక సైఫ్ కోసం సినిమా కెరీర్ వదిలే సింది. విడాకుల తర్వాత పిల్లల కోసం సినిమా లను వద్దనుకుంది. తల్లి వేదనకు సారా సాక్షిగా నిలిచింది. కాని తండ్రితో అనుబంధం కోసం ఎఫర్ట్ పెట్టింది. అమృతాకు ఇష్టం లేకపోయినా తండ్రితో ఆమె అనుబంధం పునరుద్ధరించుకోగలి గింది. అమృతా చేసిన గారాలు ఆమెకు స్థూల కాయం తెచ్చాయి. న్యూయార్క్ కొలంబియా యూనివర్సిటీలో చదువుకోవడానికి వెళ్లే సమ యానికి 'పాలిసిస్టిక్ ఓవరి సిండ్రోమ్' బారిన పడటంతో దాని వల్ల కూడా లావు అయిపోయింది. వీటన్నింటి మధ్య ఆమెను ఉత్సాహంగా ఉంచింది ఒకే ఒక కల. హీరోయిన్ కావడం.

కల: సారా అలీ ఖాన్ కరణ్ జొహర్ సినిమాలు చూస్తూ పెరి గింది. అయితే ఐశ్వర్యారాయ్ క్రేజ్ ఆమెను ప్రభావితం చేసింది. అంత కంటే ఎక్కువగా శ్రీదేవి వెండి తెర మీద ఒక దేవతలా వెలిగి పోతుండటం చూసి ఆమెలా ఎప్పటికైనా హీరోయిన్ కావా లనుకుంది. కాని అప్పటికే ఆమెకు 'నజర్ బట్టు' (దిష్టిబొ మ్మ) అని పేరు. ఇంత లావుగా (85 కేజీలు) ఉన్న అమ్మాయి హీరో యిన్ ఎలా అవుతుంది? సారాలో ఖాన్ రక్తం ఉంది. తల్లి నుంచి వచ్చిన పంజాబీ పొరుషం ఉంది. అందుకే సారా సంకల్పించుకుంది... ఎలాగైనా బరువు తగ్గాలనుకుంది. ఒకటిన్నర సంవత్సరం ఆమె శ్రమ చేయని రోజు లేదు. కడుపు మాడ్చుకోని పూట లేదు. తగ్గి.. తగ్గి.. తగ్గి.. ఆమె ఇప్పుడు హీరోయిన్ అయ్యింది. అందరూ ఆమెను తమ సినిమాల్లోకి రమ్మని రెడ్ కార్పెట్ పరిచారు. దానికి ముందే యాడ్స్‌లో టాప్ మోడల్‌గా అవతరించింది. 'కేదా ర్‌నాథ్' (2018)తో హీరోయిన్ అయ్యింది.

నెరవేరిన కల: కేదార్‌నాథ్ టెంపుల్ దగ్గర ఒక ముస్లిం గైడ్‌తో ప్రేమలో పడే హిందూ అమ్మా యిగా సారా నటించిన 'కేదార్‌నాథ్' సినిమా మిక్స్‌డ్ రివ్యూస్‌ను పొందినా సారా నటన విష యంలో మాత్రం ముక్తకంఠంగా మంచి మార్కులు వేశారు. ఒక తార ఉదయించిందన్నారు. పులి కడు పున పులే పుడుతుందన్నారు. ఇక్కడ పులి అమృతా సింగ్ కూడా కావచ్చు. తర్వాత 'టెంపర్' రీమేక్ 'సింబా'లో నటించింది సారా. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. మూడో సినిమా 'లవ్ ఆజ్ కల్' ఇప్పుడు రిలీజ్ అయ్యింది. వేలెంటైన్స్ డే రోజున విడుదలైన ఈ సినిమా మరో సారి సారా నటనను ప్రతిభావంతంగా చూపించగలి గింది. సారా ఇప్పుడు పూర్తి స్థాయి స్టార్. వరుణ్ ధావన్‌తో నాటి సూపర్ హిట్ 'కూలీ నంబర్ 1' రీమేక్‌లో నటిస్తోంది. 2019లో ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్ట్ 100లో సారా 66వ స్థానంలో సారా నిలిచింది. చిన్న వయసులో ఇది పెద్ద ఘనత. సారాను చూసి తల్లి ఎలాగూ గర్వపడుతోంది. తండ్రి నిశ్శబ్దంగా మెచ్చుకుంటున్నాడు. హర్యానా లోని పటౌడి పరగణ మా అమ్మాయి అని గర్వంగా చెప్పుకుంటోంది.

ప్రస్తుతం: సారా తన తండ్రి రెండవ కుటుం బాన్ని కూడా సన్నిహితం చేసుకునే ప్రయత్నంలో ఉంది. మారు తల్లి కరీనా కపూర్‌తో సఖ్యంగా ఉంటోంది. మారు తమ్ముడు తైమూర్ అలీఖాన్‌ను ఎత్తుకొని ఆడిస్తూ ఉంది. కాని ఆమె అమ్మ కూతు రుగానే ఈ లోకంలో తన అస్థిత్వాన్ని ఎక్కువగా కాపాడుకుంటోంది. ఆ అస్థిత్వమే ఆమెకు ఎక్కువ గౌరవం తెచ్చిపెడుతోంది. మంచి కారణాలతోకాని చెడు కారణాలతో కాని తండ్రి దూరమైనా తల్లి తోడుగా ఒక అమ్మాయి గట్టిగా నిలబడగలదు అని చెప్పడానికి సారా ఒక ఉదాహరణగా నిలుస్తోంది. ఇది ఈ తరం గెలుపు అని కూడా సారా చాటింపు వేస్తోంది. ఆ చాటింపు చాలామందికి స్ఫూర్తి కావా లని కోరుకుందాం.

– సాక్షి ఫ్యామిలీ

పరిపరిశోధన

గాలిలోని తేమతో విద్యుత్తు!

గాల్లోని తేమను నీటిగా మార్చే యంత్రాల గురించి మీరు ఇప్పటికే చాలాసార్లు విని ఉంటారు. ఇవి మారుమూల ప్రాంతాల్లోనూ ఎడారుల్లోనూ ప్రజల దాహార్తిని తీర్చగల సామర్థ్యం ఉన్నవి. అయితే గాల్లోని ఈ తేమను నీటిగా కాకుండా విద్యుత్తుగా మార్చ వచ్చునని అంటున్నారు మసాచూసెట్స్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు. ఎయిర్ జెన్ అని పిలుస్తున్న ఈ కొత్త టెక్నాలజీలో నానోస్థాయి తీగలున్న పలుచటి పొరలాంటిది ఉంటుంది. మిల్లీమీటర్‌లో పదివేల వంతులు తక్కువ సైజుండే పొరకు ఇరువైపులా రెండు ఎలక్ట్రో డ్‌లు ఏర్పాటు చేస్తారు. ఒకవైపున ఉన్న ఎల క్ట్రోడ్ పొరలో కొంతభాగం మాత్రమే ఉంటే మిగిలినది గాల్లో ఉంటుంది. మరోవైపు జియోబ్యాక్టర్ బ్యాక్టీరియా ఉత్పత్తి చేసే ప్రొటీన్లతో తయారైన నానో తీగలు విద్యుత్తు వాహకాలుగా పనిచేస్తాయి. ఈ యంత్రంలోకి గాలి ప్రవేశించినప్పుడు అందులోని తేమ, నానోతీగలపై ఉండే సూక్ష్మ రంధ్రాల కార ణంగా రెండు ఎలక్ట్రోడ్‌ల మధ్య కరెంటు పుడుతుంది. శాస్త్రవేత్తలు తయారు చేసిన నమూనా పరికరం ద్వారా చిన్న చిన్న ఎలక్ట్రా నిక్ పరికరాలను పనిచేయించవచ్చునని, సహారా వంటి ఎడారి ప్రాంతాల్లోనూ ఇది సాధ్యమని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్ర వేత్త డెరెక్ లవ్లీ తెలిపారు. తాజాగా తాము ఈ-కోలీ బ్యాక్టీరియా ద్వారా మరింత ఎక్కువ ప్రొటీన్‌ను ఉత్పత్తి చేయగలిగామని, దీనిద్వారా స్మార్ట్‌ఫోన్లలోని బ్యాటరీలకు ప్రత్యామ్నాయాన్ని తయారు చేయవచ్చునని అంచనా వేస్తున్నట్లు డెరెక్ తెలిపారు. అంతి మంగా భారీసైజున్న విద్యుదుత్పత్తి పరికరా లను తయారు చేయడం తమ లక్ష్యమన్నారు.

గుండెకు ప్లాస్టిక్ పట్టీ...

గుండెజబ్బు వచ్చిన తరువాత గుండెపై ఉండే కణజాలం కొంత దెబ్బతింటుందని... ఫలితంగా ఆ భాగం గుండె లబ్‌డబ్‌లలో భాగం కాదని తెలుసు. దీనివల్ల గుండె పని తీరు దెబ్బతింటుంది. దాని ప్రభావం కాస్తా మన ఆరోగ్యంపైనా ఉంటుంది. ఈ నేప థ్యంలో ఐర్లాండ్‌లోని డబ్లిన్‌కు చెందిన ట్రినిటీ కాలేజీ శాస్త్రవేత్తలు తయారు చేసిన ఓ ప్లాస్టిక్ పట్టీ అందరి దష్టిని ఆకర్షిస్తోంది. ఈ పట్టీని చెడిపోయిన గుండె కణజాలంపై అతికిస్తే చాలు.. పరిసరాల్లోని గుండె కణాల విద్యుత్ ప్రచోదనాలను గుర్తించి అందుకు అనుగు ణంగా స్పందిస్తుంది. ఇందుకు తగ్గట్టుగా ఈ పట్టీలో విద్యుత్ ప్రచోదనాలను ప్రసారం చేసే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇంకోలా చెప్పాలంటే సాధారణ గుండె కణజాల సంకోచ వ్యాకోచాలను ఈ పట్టీ ద్వారా అను కరించవచ్చునన్నమాట. ప్రస్తుతానికి ఈ పట్టీని తాము పరిశోధన శాలలోని కణ జాలంపై ఉపయోగించి చూశామని, త్వర లోనే జంతు ప్రయోగాలు చేపడతామని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త ప్రొఫెసర్ మైకేల్ మోనగన్ తెలిపారు. గతంలోనూ ఇలాంటి పట్టీలు కొన్ని అభివృద్ధి చేసినా వాటిల్లో సజీవ గుండెకణజాల కణాలనే ఉప యోగించే వారు కాగా.. తాము తయారు చేసింది పూర్తిగా ప్రత్యేక పదార్థాంతోనని ఆయన వివరించారు. సజీవ కణాలను చేరిస్తే పనితీరు మరింత పెరుగుతుందని తెలిపారు. పరిశోధన వివరాలు అడ్వాన్స్‌డ్ ఫంక్షనల్ మెటీరియల్స్ తాజా సంచికలో ప్రచురితమ య్యాయి.

శుభవార్త

త్వరలో అందుబాటులోకి రానున్న
అత్యంత శక్తిమంతమైన యాంటీబయాటిక్!

ఇటీవల చాలాకాలం నుంచి మనకు సరికొత్త యాంటీబయాటిక్స్ ఏవీ లభ్యం కాకపోవడం మానవాళిని ఆందోళనలో ముంచెత్తుతోంది. అలాంటి దుస్థితిని తొలగించేందుకు 'మసాచు సెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'(ఎమ్ఐటీ) పరిశోధకులు నడుంకట్టారు. అక్కడి ఫలి తాలూ ఆశాజనకంగానూ ఉన్నాయి. అతి త్వర లోనే మానవాళికి 'హాలిసిన్' పేరుతో ఓ సరి కొత్త యాంటీబయాటిక్ లభ్యమయ్యే అవకా శాలు ఉన్నట్లు అక్కడి పరిశోధనల ద్వారా తెలుస్తోంది. చిన్న చిన్న ఇన్ఫెక్షన్లకు కూడా విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ వాడేస్తూ ఉండటం మన అలవాటు. ఆన్ కౌంటర్ మెడి సిన్స్‌గా అమ్ముడయ్యే వాటిల్లో యాంటీబయా టిక్సే ఎక్కువ. దాంతో గతంలో చిన్న యాంటీ బయాటిక్ వేస్తే తగ్గిపోయే వ్యాధులు కూడా మొండికేయడం మొదలుపెట్టాయి. మనం తేలిగ్గా తుదముట్టించగల వ్యాధిక్రిములూ తమ శక్తిని విపరీతంగా పెంచుకుంటూ పోయి' సూపర్‌బగ్స్'గా మారిపోతూ మానవాళిని బెంబేలెత్తించాయి. ఒకప్పుడు యాంటీబయా టిక్స్‌కు తేలిగ్గానే లొంగిపోయే ట్యూబర్క్యులోసిస్ (టీబీ) వంటి వ్యాధులు కలి గించే సూక్ష్మజీవులు... తమ నిరోధకశక్తిని పెంచుకొని రెసిస్టెంట్ వెరైటీ టీబీని కలిగిస్తూ సూపర్‌బగ్స్‌గా రూపొం దాయి. దాంతో ప్రస్తుతం లభ్యమవుతున్న యాంటీబయాటిక్ మందులను డబుల్‌డోస్ ఇచ్చినా ఆ సూపర్‌బగ్స్‌ను నిర్మూలించలేకపో తున్నాం. ఇలాంటి దుస్థితి వల్ల మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లే పరిస్థితులు వస్తా యేమోనని అటు వైజ్ఞానికులూ, ఇటు వైద్యవ ర్గాలు ఆందోళన చెందుతున్న ప్రస్తుత తరు ణంలో అలాంటి సూపర్‌బగ్స్‌ను తుదము ట్టించే యాంటీబయాటిక్‌కు మసాచుసెట్స్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఓ భరోసా లభించింది. హాలిసిన్ అనే పేరుతో రాబోతున్న ఈ సరికొత్త యాంటీబయాటిక్ ఔషధం కోసం ఇప్పుడు ప్రపంచమంతా ఎదు రు చూస్తోందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

స్ఫూర్తి

ఇటీవల యాసిడ్ అటాక్ సర్వయివర్ జీవితం ఆధారంగా 'చపాక్' సినిమా వచ్చింది. ప్రమాదం వచ్చినా గెలిచి చూపిన అమ్మాయి కథ అది. రాధిక కథ అంతకు తక్కువ కాదు. గట్టిగా వేళ్లు విరుచుకుంటే ఆ వేళ్ల ఎముకలు విరిగిపోయేంత సున్నితమైన అరుదైన వ్యాధి ఆమెకు ఉంది. ఇంత కర్కశమైన వ్యాధిలో ఎవరైనా కుంగిపోతారు. విరిగిపోతారు. రాధిక నిలబడింది. ప్రకృతి అన్యాయం చేసినా పోరాడి గెలవమని చెబుతోంది.

ఆఫ్రికన్ డాల్స్ తయారుచేస్తున్న రాధిక

రాధిక కథ సినిమా తీయొచ్చు

రాధికకు అయిదేళ్లున్నప్పుడు ఆడుకుంటూండగా కిందపడింది. ఎడమ తొడ ఎముక విరిగింది. ఆడుకుంటూ పడితే తొడ ఎముక విరగడం విచిత్రం. అయితే డాక్టర్లు సీరియస్‌గా తీసుకోలేదు. పడటం వల్లే విరిగిందని అనుకున్నారు. ఆరునెలల తర్వాత ఉన్నట్టుండి నొప్పి మొదలైంది. అడుగు తీసి అడుగు వేయలేకపోయింది. ఆపరేషన్ చేసి ప్లేట్‌ను అమర్చారు. అక్కడితో నయం కాలేదు. దాంతో దాదాపు ఏడు సార్లు ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. మాటిమాటికీ ఎందుకిలా జరుగుతోం దని 2010లో మరిన్ని వైద్యపరీక్షలు చేయిస్తే తేలింది ఎముకలకు సంబంధించిన అరుదైన వ్యాధి అని, ఇది జన్యుపరమైనదనీ, ఈ జబ్బు వల్ల ఆమె ఎముకలు అత్యంత బలహీనంగా ఉన్నాయని. అంటే కోడిగుడ్డు పెంకుల్లా అన్నమాట. ఎముక మజ్జ పిండిలా అయిపోతుందన్నమాట. ఫలితంగా స్కూల్లో గంటలు గంటలు కూర్చోవడంతో వెన్నె ముక వంగడం మొదలైంది. దీంతో రాధిక స్కూల్‌కి వెళ్లి చదువుకోలేక ఇంటికే పరిమితం కావలసి వచ్చింది. కాస్త గట్టిగా కదిలినా ఫెళఫెళమని ఎము కలు విరగడమే. ఆపరేషన్లు జరగడమే. కోలుకొని ఇంటికొచ్చిన మర్నాడే మరో ఫ్రాక్చర్‌తో ఆసుపత్రికి పరిగెత్తేవారు. రాధిక సరే.. ఇంట్లో వాళ్లకూ బెంగ.. ఇలాగైతే పిల్ల పరిస్థితి ఏంటి అని. సగం టైమ్ ఆసు పత్రిలో.. సగం ఇంట్లోనే గడిచిపోయింది బాల్యము, కౌమారమూ. ఆపరేషన్ అయ్యి కోలుకో గానే.. ఎముకలు విరగకుండా నడవడం ప్రాక్టీస్ చేసేది. ఇదే జీవితం అయిపోయింది

ఏం చేయాలి?

'అన్న స్కూల్‌కు, నాన్న ఆఫీస్‌కు వెళ్లేవాళ్లు. ఇంట్లో పనులతో అమ్మ బిజీ. నాతో మాట్లాడేవాళ్లే లేక దిగులు అనిపించేది. ఒకానొక టైమ్‌లో పిచ్చిప ట్టినట్టే అయింది. నా స్థితి మీద నాకే జాలి. ఏదైనా వ్యాపకం మొదలుపెట్టుకోవాలనిపించింది. అప్ప టికే నా చదువు డిస్టర్బ్ కావద్దని ట్యూటర్‌ను పెట్టి ఇంటి దగ్గరే చదువుకునే ఏర్పాటు చేశారు అమ్మా, నాన్న. అయినా బోలెడంత ఖాళీటైమ్. అయితే అదే పనిగా రెండుగంటల కంటే ఎక్కువ కూర్చోలేను.. కూర్చోకూడదు కూడా. ఆ రెండు రెండు గంటల టైమ్‌నే సద్వినియోగం చేసుకోవాలనుకున్నా. చదు వుకోసం కేటాయించుకున్నది పోను మిగిలిన టైమ్‌ని. ఫ్రెండ్స్ కోసం చిన్న చిన్న గ్రీటింగ్ కార్డ్స్ తయారు చేయడం, డ్రాయింగ్ వేయడం చేసే దాన్ని' అంటూ తనను తాను తీర్చిదిద్దుకున్న తీరును చెప్తుంది రాధిక.

తను తయారుచేసిన ఆఫ్రికన్ డాల్స్‌తో రాధిక

యూ ట్యూబ్ మార్గం

ఇలాగే ఒకసారి కూర్చోని డ్రాయింగ్ వేసుకుం టూంటే రాధిక వాళ్లన్నయ్య ఫ్రెండ్ మణికందన్.. ఆమెను చూసి క్రాఫ్ట్‌కు సంబంధించిన యూట్యూబ్ వీడియోస్‌ను ఆమెకు పరిచయం చేశాడు. అప్పటి నుంచి రాధిక ఆ వీడియోలను చూడ్డం.. కొత్త కొత్త క్రాఫ్ట్స్‌ను నేర్చుకోవడం మొదలుపెట్టింది. వాల్ హ్యాంగింగ్స్, పెన్‌హోల్డర్స్, బుట్టలు, ఫొటో ఫ్రేమ్స్, బాక్స్‌లు... అన్నీ పేపర్‌తో చేసినవే. తాను తయారు చేసివన్నీ ఫ్రెండ్స్‌కు, బంధువులకు కాను కలుగా ఇచ్చేది.

'ఎప్పుడూ ఇవేనా? అని బోర్ కొట్టింది కొన్నా ళ్లకు. అందుకే యూట్యూబ్ వీడియోలతో నేర్చు కున్న ఆర్ట్‌నే కొంత డెవలప్ చేసుకుందామని.. బొమ్మల ప్రయోగం చేశా. బాగా కుదిరాయి. కాన్ఫి డెన్స్ పెరిగింది. ఆఫ్రికన్ డాల్స్ తయారీమీద పడ్డా. కాగితంతోనే. ముందు ఒకటి చేశా. చాలా బాగా వచ్చింది. తర్వాత పది.. ముందుకన్నా అద్భు తంగా ఉన్నాయన్నారు ఇంట్లో వాళ్లు. అంతే ఇక ఆగ లేదు. వాటన్నిటినీ మా అన్నయ్య సోషల్ మీడి యాలో పోస్ట్ చేయడం స్టార్ట్ చేశా. మంచి రెస్పాన్స్ వచ్చింది. కొంతమందైతే ఏకంగా కొనడానికే ముందుకొచ్చారు. అసలు అమ్మడమనే ఆలోచనే లేదు నాకు. అదే చెప్పాను వాళ్లకు. కాని వినలేదు. చేసేది లేక ఎంతో కొంత వాళ్లనే ఇమ్మన్నాను. అలా కొనడమే కాక అలాంటి ఇంకో 25 బొమ్మలను ఆర్డర్ చేశారు కూడా. ఆశ్చర్యం నాకు' అని చెప్తుంది రాధిక.

ఆఫ్రికన్ డాల్స్

రాధిక చేతిలో రూపుదిద్దుకున్న ఆఫ్రికన్ డాల్స్ సోషల్ మీడియాలో ఈ గ్రూప్ నుంచి ఆ గ్రూప్‌కు ఫార్వర్డ్ అయి అందరికీ తెలిశాయి. డిమాండ్ పెరి గింది. ఇప్పుడు అది చిన్న సైజు కుటీర పరిశ్రమగా మారింది రాధికకు.

'నిజానికి ఈ క్రాఫ్ట్‌ను ఓ మెంటల్ థెరపీగా స్టార్ట్ చేశా. ఈ బొమ్మలను చేస్తున్నంతసేపు హ్యాపీగా.. హాయిగా ఉంటాను. ఇంకే ఆలోచనా రాదు. దీంతో నాదైన ప్రపంచాన్ని సృష్టించుకు న్నాను. కాని ఇప్పుడదో బిజినెస్‌గా మారింది. నమ్మలేకున్నాను. చెప్పాను కదా.. ఎక్కువసేపు కూర్చోలేను అని. ఆ కూర్చున్నంతలోనే ఈ బొమ్మ లను చేస్తున్నాను' అంది రాధిక చేతిలో ఉన్న ఆఫ్రి కన్ డాల్‌ను ఆప్యాయంగా తడుముతూ.

ఇప్పటివరకు రెండువందల పైచిలుకు బొమ్మలు అమ్ముడుపోయాయి. నూటయాభై రూపాయల నుంచి ఏడువందల రూపాయల మధ్య ఉంటుంది వాటి వెల.

ప్రస్తుతం ప్రైవేట్‌గా పదకొండో తరగతి పరీక్ష రాయడానికి సన్నద్ధమవుతోంది రాధిక. నిజానికి పదకొండు, పన్నెండు తరగతులను స్కూల్‌కు వెళ్లి చదువుకోవాలని ఆమె తాపత్రయం. కాని కోయం బత్తూరులోని స్కూళ్లు ఆమెను చేర్పించుకోవడానికి సిద్ధంగా లేవు. రకరకాల కారణాలు చెప్పి, సాకులు చూపి ఆమెకు ప్రవేశం ఇవ్వడం లేదు.

'నాలాంటి వాళ్లకు స్కూల్లో చదువుకునే ఆవకా శమే ఉండదా? వ్యాపకంతో ఎంత బిజీగా ఉన్నా ఆర్నెల్ల కిందటిదాకా ఇలాంటి నెగటివ్ ఆలోచనల తోనే సతమతమయ్యా. ఒక్కోసారి నా జీవితం ఇలా ఒక ఫెయిల్యూర్‌లా ఎండ్ అయిపోతుందా అని కూడా భయపడ్డా' అంటుంది రాధిక.

పాజిటివ్ ఎనర్జీ

ఎంతటి ప్రతికూలతలు తనను చుట్టు ముట్టినా.. వాటిని పాజిటివ్ ఎనర్జీగా మార్చుకోగల సత్తా ఆమెది. ఇప్పుడు తన తల్లిదండ్రులు, సోద రుడి సహాయంతో తన పేపర్ క్రాఫ్ట్‌ను వ్యాపా రంగా వృద్ధి చేయాలనుకుంటోంది. ఆఫ్రికన్ డాల్స్‌నే కాకుండా.. కార్టూన్ క్యారెక్టర్స్, అబ్దుల్ కలాం వంటి ప్రసిద్ధుల బొమ్మలనూ తయారు చేసే పనిలో ఉంది.

పాజిటివ్‌నెస్‌కు ఇంతకన్నా గొప్ప ఉదాహరణ ఏం ఉంటుంది?!

రామ్, మాళవిక

పది వేల అడుగుల ఎత్తులో...

'ఇస్మార్ట్ శంకర్' వంటి హిట్ చిత్రం తర్వాత రామ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'రెడ్'. కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నారు. నివేదా పేతురాజ్, మాళవికా శర్మ, అమృతా అయ్యర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీ స్రవంతి మూవీస్ పతాకంపై 'స్రవంతి' రవికిశోర్ నిర్మిస్తున్న ఈ సినిమాలోని రెండు పాటలను ఇటలీలో చిత్రీకరించారు. 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ– ''ఈ నెల 12 నుంచి 18 వరకూ ఇటలీలోని అందమైన ప్రదేశాల్లో రామ్, మాళవికా శర్మలపై రెండు పాటలు చిత్రీకరించాం. శోభి మాస్టర్ నృత్యాలు సమకూర్చారు. ఇటలీలోని టుస్కాన్, ఫ్లారెన్స్, డోలమైట్స్ ప్రాంతాల్లో షూటింగ్ చేశాం. సముద్ర తీరానికి 10 వేల అడుగుల ఎత్తులోని డోలమైట్స్‌లో మైనస్ ఐదు డిగ్రీల వాతావరణంలో ఒక పాటను చిత్రీకరించాం. డోలమైట్స్‌లో షూటింగ్ జరుపుకున్న తొలి తెలుగు చిత్రం మాదే. ఇటలీలో ప్రతి ఏటా జరిగే వెనీడియా కార్నివాల్‌లో పాటలో కొంత భాగాన్ని చిత్రీకరించాం. ఒక పాట మినహా షూటింగ్ పూర్తయింది. ఈ నెలాఖరున హైదరాబాద్‌లో ఆ పాట చిత్రీకరిస్తాం'' అన్నారు. ''ఈ చిత్రం క్లాస్, మాస్‌ని ఆకట్టుకుంటుంది. ఏప్రిల్ 9న సినిమాని విడుదల చేయబోతున్నాం'' అన్నారు చిత్ర సమర్పకుడు కృష్ణ పోతినేని. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, కెమెరా: సమీర్ రెడ్డి.

కరెంట్‌పోతే కచ్చితంగా మర్డరే

రవితేజ

'ఒంగోలులో రాత్రి 8 గంటలకు కరెంట్ పోయిందంటే కచ్చితంగా మర్డరే' అంటూ మొదలవుతుంది 'క్రాక్' టీజర్. రవితేజ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బి.మధు నిర్మిస్తున్న చిత్రం ఇది. ఇందులో శ్రుతీహాసన్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ పోలీసాఫీసర్‌గా నటిస్తున్నారు. 'ఒరేయ్ అప్పిగా, సుబ్బిగా.. నువ్వు ఎవడైతే నాకేంటి రా...' ఇలా టీజర్‌లో వినిపించిన డైలాగ్స్‌ని బట్టి ఈ సినిమాలో మాస్ అంశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది. శివరాత్రి సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. గోపీచంద్ మలినేని మాట్లాడుతూ– ''టీజర్‌లో చూసింది చాలా తక్కువ. సినిమాలో ఇంకా ఉంది. టీజర్‌లోలాగే సినిమాలోనూ తమన్ మ్యూజిక్ అదిరిపోతుంది. విష్ణు మంచి విజువల్స్ ఇచ్చాడు. విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా కూడా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని మే 8న విడుదల చేస్తున్నాం'' అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బి. మధు, చిత్ర సహనిర్మాత అమ్మిరాజు, ప్రొడ్యూసర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జూనియర్ శిల్పా శెట్టి

శిల్పా శెట్టి, రాజ్ కుంద్రా

శిల్పా శెట్టి, రాజ్ కుంద్రా దంపతులు సంతోషంలో మునిగిపోయారు. 'సమిషా' రూపంలో ఆనందం వాళ్ల ఇంటికి వచ్చింది. విషయం ఏంటంటే... శిల్పా శెట్టి రెండోసారి తల్లయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం ప్రకటించారు. ''మా ప్రార్థనలను ఆ దేవుడు విన్నట్లున్నాడు. వాటి ఫలితమే సమిషా అనుకుంటున్నాం. ఫిబ్రవరి 15న మా చిన్నారి దేవత 'సమిషా' మా ఇంటికి వచ్చిందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. జూనియర్ యస్‌యస్‌కే (శిల్పా శెట్టి కుంద్రా)'' అని చిన్నారి వేలుని పట్టుకొని దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు శిల్పాశెట్టి. అయితే ఈ మధ్యలో శిల్పా శెట్టి గర్భవతి అయినట్టు కనిపించలేదు. మరి సరోగసీ పద్ధతిలో రెండో సారి తల్లయ్యారా? లేక పాపను దత్తత తీసుకున్నారా? తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే శిల్పాకుంద్రాకు వియాన్ అనే కుమారుడు ఉన్న విషయం తెలిసిందే.

వెల్కమ్ వైష్ణవ్

కృతీ శెట్టి, వైష్ణవ్ తేజ్

చిత్ర పరిశ్రమకు వైష్ణవ్ తేజ్‌కి ఆహ్వానం పలికారు రామ్‌చరణ్ తేజ్. 'ఉప్పెన' చిత్రం ద్వారా సాయి ధరమ్ తేజ్ సోదరుడు వైష్ణవ్ హీరోగా పరిచయం అవుతున్నారు. ''వెల్కమ్ వైష్ణవ్. ఈ ప్రయాణాన్ని నువ్వు ప్రేమిస్తావు. ప్రతిరోజూ పూర్తిగా ఆస్వాదించు. టీమ్‌కి ఆల్ ది బెస్ట్'' అని పేర్కొంటూ 'ఉప్పెన' చిత్రం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు చరణ్. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కృతీ శెట్టి కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ యర్నేని, వై. రవిశంకర్ నిర్మించారు. ఈ చిత్రం ఏప్రిల్ 2న రిలీజ్ కానుంది.

సాయీ.. రావోయీ

సాయీ మంజ్రేకర్

బాలీవుడ్ నటుడు చంకీ పాండే కూతురు అనన్య పాండే, విజయ్ దేవరకొండ నటిస్తున్న ప్యాన్ ఇండియన్ మూవీ 'ఫైటర్'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో ప్రముఖ బాలీవుడ్ నటుడు మహేష్ మంజ్రేకర్ (ప్రభాస్ 'సాహో' చిత్రంలో ప్రిన్స్ పాత్రధారి) తనయ సాయీ మంజ్రేకర్ టాలీవుడ్‌కు హాయ్ చెప్పబోతున్నట్లు ఫిల్మ్‌నగర్ టాక్. వరుణ్ తేజ్ హీరోగా కిరణ్ కొర్రపాటి దర్శకత్వంలో బాక్సింగ్ నేపథ్యంలో రూపుదిద్దుకోనున్న సినిమాలో సాయీ మంజ్రేకర్‌ను కథానాయికగా ఎంచుకోవాలనే ఆలోచనలో ఉన్నారట చిత్ర బృందం. బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ గత ఏడాది నటించిన 'దబాంగ్ 3'లో సాయీ ఒక హీరోయిన్‌గా నటించి, తన సిల్వర్‌స్క్రీన్ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆ తర్వాత హిందీలో వేరే సినిమాలు ఒప్పుకున్నట్లు లేదు. మరి.. వరుణ్‌తో సాయీ జోడీ కుదిరినట్లేనా? వెయిట్ అండ్ సీ.

వినోదం పంచడమే నా లక్ష్యం

''సినిమా తీయడం గొప్ప కాదు.. మార్కెటింగ్ చెయ్యగలగాలి. అలాంటి వ్యక్తులే సినిమాలు తీయాలి. మా సినిమా నచ్చడంతో సురేష్‌బాబు గారు విడుదల చేస్తున్నారు. నా డబ్బు తిరిగి వస్తుందనే నమ్మకంతో 'రాహు' సినిమా నిర్మించాను'' అన్నారు నిర్మాత ఏవీఎస్ఆర్ స్వామి. అభిరామ్ వర్మ, కృతీ గార్గ్ జంటగా

ఏవీఎస్ఆర్ స్వామి

సుబ్బు వేదుల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రాహు'. ఏవీఎస్ఆర్ స్వామి, శ్రీ శక్తి బాబ్జి, రాజా దేవరకొండ, సుబ్బు వేదుల నిర్మించిన ఈ సినిమా ఈ నెల 28న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఏవీఎస్ఆర్ స్వామి మాట్లాడుతూ– ''నాది చీరాల. నేను సినిమాలు ఎక్కువగా చూస్తాను కానీ సినిమా గురించి నాకు ఏ మాత్రం తెలియదు. సుబ్బుగారు చెప్పిన కథ నచ్చి నిర్మాతగా మారాను. నేను బయో టెక్నాలజీ వ్యాపారంలో లాభాలు చూస్తున్నాను. సినిమా అనేది గ్యారెంటీ లేని ఫీల్డ్.. సక్సెస్ రేటు తక్కువ. అయితే ఈ చిత్రాన్ని సంపాదన కోసం చేయలేదు. ప్రేక్షకులకు వినోదం పంచడమే నా లక్ష్యం. కొత్త తరహా థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. హీరోయిన్ జీవితంలో ఒక రాహు ఉంటాడు. తన జీవితంలోకి వచ్చిన రాహుపై తను ఎలా పోరాడుతుంది? అనేది ఈ సినిమాలో చాలా ఆసక్తికరంగా ఉంటుంది. నచ్చిన కథలు వస్తే తప్పకుండా మరికొన్ని సినిమాలు నిర్మిస్తాను. సుబ్బుగారితోనూ మరిన్ని చిత్రాలు చేయడానికి సిద్ధం. 'రాహు' సినిమా విడుదలకు నిర్మాత 'మధుర' శ్రీధర్ సహకారం అందించారు'' అన్నారు.

అను ఎలాంటి అమ్మాయి?

కాజల్ అగర్వాల్

''మంచి, చెడు అనేది మనం చూసే దృష్టికోణాన్ని, పరిస్థితిని బట్టి ఉంటుంది. అను మనస్తత్వం ఎలాంటిదో మీరే (ప్రేక్షకులు) ఈ వేసవిలో నిర్ణయించండి'' అన్నారు కాజల్ అగర్వాల్. ఇంతకీ అను ఎవరంటే ఎవరో కాదు.. 'మోసగాళ్ళు' సినిమాలో కాజల్ చేసిన పాత్ర పేరిది. శుక్రవారం అను లుక్‌ని రిలీజ్ చేశారు. మంచు విష్ణు హీరోగా జెఫ్రీ జీ చిన్ దర్శకత్వంలో వయామార్ ఎంటర్‌టైన్మెంట్స్, ఏవీఏ బ్యానర్స్ పతాకాలపై విరోనిక మంచు నిర్మిస్తున్న చిత్రం 'మోసగాళ్ళు'. ఇందులో కాజల్ అగర్వాల్, రుహాని సింగ్ కథానాయికలుగా నటిస్తున్నారు. సునీల్ శెట్టి కీలక పాత్రధారి. ''దేశంలో జరిగిన ఒక పెద్ద ఐటీ స్కామ్ నేపథ్యంలో వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న చిత్రం ఇది. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించాం. సోమవారం నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌ను మొదలుపెట్టబోతున్నాం'' అని చిత్ర బృందం పేర్కొంది.

బయోపిక్ నం 3

అబ్దుల్ కలామ్

దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జీవితం ఆధారంగా రెండు సినిమాలకు సంబంధించిన ప్రకటనలు ఇప్పటికే వచ్చాయి. నిర్మాత అనిల్ సుంకరతో కలసి, అభిషేక్ ఆర్ట్స్ బ్యానర్ అధినేత అభిషేక్ అగర్వాల్ ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత జగదీష్ దానేటి, జానీ మార్టిన్ దర్శకత్వంలో ఇండో–హాలీవుడ్ చిత్రంగా కలామ్ బయోపిక్ తీస్తున్నట్టు ప్రకటించారు. కలామ్‌గా అలీ నటిస్తున్నారు. తాజాగా బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి కలామ్ జీవితంపై సినిమా తీస్తున్నట్టు ప్రకటించారు. మరోవైపు కలామ్‌పై సినిమా తీసే రైట్స్ మా దగ్గరే ఉన్నాయి మరెవ్వరూ సినిమా తీయడానికి వీల్లేదు అని అభిషేక్ ఆర్ట్స్ సంస్థ పేర్కొంది. దాంతో ఆసక్తి ఏర్పడింది.

1982 రాజకీయాల నేపథ్యంలో...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1982 మార్చిలో రాజకీయాల్లో జరిగిన కొన్ని కీలక మార్పుల నేపథ్యంలో నిర్మించిన చిత్రం 'రైట్ రైట్ బగ్గిడి గోపాల్'. మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ బయోపిక్‌గా ఈ సినిమా రూపొందింది. బగ్గిడి గోపాల్, సుమన్, కవిత ప్రధాన పాత్రల్లో నటించారు. అర్జున్ కుమార్ దర్శకత్వంలో బగ్గిడి గోపాల్ నిర్మించిన ఈ సినిమా ఈ నెలాఖరున విడుదలకానుంది. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుకను ఆదివారం చిత్తూరు జిల్లా పుంగనూరులో నిర్వహిస్తున్నారు. బగ్గిడి గోపాల్ మాట్లాడుతూ– ''బస్ కండక్టర్ అయిన నన్ను అన్నగారు (ఎన్టీఆర్) ఎలా ఎమ్మెల్యే చేశారు? అనేది ఈ సినిమా ప్రధాన కథ. 1982 మార్చిలో నెలకొన్న రాజకీయాల సమయంలో ఎన్టీఆర్‌గారి వెంట నడిచాను. నా గురించి, నా జీవితంలో జరిగిన కీలక సన్నివేశాల గురించి ఈ సినిమాలో చూపించాం'' అన్నారు.

బగ్గిడి గోపాల్, కవిత

వాస్తవ ఘటనలతో...

రోషిని

దిలీప్‌కుమార్ మల్లా, రోషిని పటేల్ సింగాని జంటగా నటిస్తున్న చిత్రం 'పల్స్'. అమి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రమణ తూముల స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రం రెండో షెడ్యూల్ జరుగుతోంది. రమణ తూముల మాట్లాడుతూ– ''వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. ప్రేమ ఔన్నత్యాన్ని, మాధుర్యాన్ని ఓ జంట ఎలా చెప్పిందన్నది ఆకట్టుకుంటుంది. వైజాగ్‌లో తొలి షెడ్యూల్ చిత్రీకరించాం. ఇటీవల రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్‌కు చక్కటి స్పందన లభిస్తోంది'' అన్నారు. భవానీశంకర్, డా. శివరాం, ఆనంద్ చెలికాని, చంద్రశేఖర్ పాత్రుడు ముఖ్య పాత్రలు చేస్తున్న ఈ చిత్రానికి సంగీతం: నిజాని అంజన్, కెమెరా: చందు.

మూడు పాత్రలతో...

చిత్ర పరిశ్రమలో స్క్రిప్ట్ డాక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న కె.ఎల్.ప్రసాద్ దర్శకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'స్క్రీన్ ప్లే'. 'ఆఫ్ ఏన్ ఇండియన్ లవ్ స్టోరీ' అన్నది ట్యాగ్ లైన్. విక్రమ్ శివ, ప్రగతి యాదాటి జంటగా నటించిన ఈ చిత్రంలో కె.ఎల్.ప్రసాద్ ముఖ్య పాత్ర పోషించారు. బుజ్జి బుడుగు ఫిలిమ్స్ పతాకంపై డాక్టర్ అరుణకుమారి నిర్మించిన ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రం ట్రైలర్‌ని ప్రసాద్స్ గ్రూప్స్ అధినేత రమేష్ ప్రసాద్ విడుదల చేశారు. ''కె.ఎల్.ప్రసాద్ తెలుగు సినిమాకు దొరికిన వజ్రం'' అన్నారు రమేష్ ప్రసాద్, దర్శక–నిర్మాత నటుడు ఆర్. నారాయణమూర్తి. ''సినిమా బాగుంది. అందరూ చూడాల్సిన చిత్రమిది'' అన్నారు రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, జె.కె. భారవి. ''మూడు పాత్రలతో రెండు గంటలు కట్టి పడేసే అద్భుతమైన చిత్రమిది. ఇందులో ఉన్న ఒకే పాట పది పాటలతో సమానం'' అన్నారు చిత్ర సంగీత దర్శకురాలు శ్రీలేఖ. ''పలు అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ప్రదర్శితమైన ఈ చిత్రం మన తెలుగు సినిమాకు గర్వకారణం'' అన్నారు కె.ఎల్. ప్రసాద్. రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, రచయిత విజయేంద్రప్రసాద్, విక్రమ్ శివ, ప్రగతి యాదాటి, డా. అరుణకుమారి పాల్గొన్నారు.

విక్రమ్, ప్రగతి

పూనమ్ యాదవ్ లెగ్ స్పిన్ ఉచ్చు కంగారూ మెడకు బలంగా బిగుసుకుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా సొంతగడ్డపై చేష్టలుడిగి తలవంచితే... భారత్ ఘనవిజయంతో టి20 ప్రపంచకప్‌కు తెరలేపింది. పేస్‌తో శిఖా పాండే, గూగ్లీలతో పూనమ్ మన మహిళల జట్టుకు అద్భుత గెలుపు అందించారు.

అదిరే ఆరంభంతో...

పూనమ్ యాదవ్

సిడ్నీ: ఆసీస్ మహిళల జట్టు భారత్ కంటే ఎంతో మెరుగైంది. మరెంతో పటిష్టమైంది. ప్రత్యేకించి పొట్టి ప్రపంచకప్‌లో ఎదురే లేని జట్టు ఆస్ట్రేలియా. ఇప్పటికే నాలుగుసార్లు చాంపియన్. ఇప్పుడు జరిగేది వారి సొంతగడ్డపైనే! దీంతో ప్రత్యర్థులకు డిఫెండింగ్ చాంపియన్ అంటే ఒకింత 'కంగారూ'. అలాంటి జట్టునే భారత మహిళలు కంగు తినిపించారు. 11 మంది బ్యాటింగ్‌కు దిగితే తొమ్మిది మంది బ్యాట్స్‌మెన్‌ను 6 పరుగులలోపే అవుట్ చేశారు. ఇదంతా జరిగింది సిడ్నీలో అయితే... మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత్ అదిరే ఆరంభానికి ఆసీస్ చెదిరిపోయింది. ముఖ్యంగా స్పిన్నర్ పూనమ్ యాదవ్ (4/19) బౌలింగ్ వారిపట్ల సింహ స్వప్నమైంది. అందుకేనేమో క్రీజులో నిలబడే సాహసం, పరుగులు చేసే ప్రయత్నం వదిలి తలవంచేశారంతా! శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళల జట్టు 20 ఓవర్లలో 4 వికెట్లకు 132 పరుగులు చేసింది. దీప్తి శర్మ (46 బంతుల్లో 49 నాటౌట్; 3 ఫోర్లు) రాణించింది. జెస్ జొనసెన్‌కు 2 వికెట్లు దక్కాయి. తర్వాత ఆస్ట్రేలియా 19.5 ఓవర్లలో 115 పరుగుల వద్ద ఆలౌటైంది. ఓపెనర్ హీలీ (35 బంతుల్లో 51; 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీతో ఆకట్టుకుంది. పూనమ్ యాదవ్ వైవిధ్యమైన బౌలింగ్‌తో భారత్‌ను గెలిపించింది. శిఖా (3/14) నిప్పులు చెరిగింది.

భారత్ 'ప్రపంచ' ఆట మొదలైంది

- మ్యాచ్‌ను మలుపు తిప్పిన పూనమ్
- ఆతిథ్య ఆస్ట్రేలియాపై 17 పరుగులతో భారత్ గెలుపు

దీప్తి

హీలీ

రాణించిన దీప్తి

షఫాలీ (15 బంతుల్లో 29; 5 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులతో భారత్ ఇన్నింగ్స్ ధాటిగా మొదలైంది. ఓవర్‌కు 10 పరుగుల చొప్పున 4 ఓవర్లలో 41 పరుగులు చేశాక స్మృతి (10), షఫాలీ, హర్మన్ ప్రీత్ (2) స్వల్పవ్యవధిలో అవుటయ్యారు. దీంతో ఏడో ఓవర్ ముగియకముందే భారత్ స్కోరు 47/3. ఈ దశలో జెమీమా రోడ్రిగ్స్ (33 బంతుల్లో 26) షాట్ల జోలికి వెళ్లకుండా దీప్తి శర్మతో కలిసి పరుగుల పోరాటం చేసింది. దీంతో మరో వికెట్ పడకుండా భారత్ 15.5వ ఓవర్లలో వందకు చేరుకుంది. అయితే మరుసటి బంతికే జెమీమా... కిమిన్స్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయింది. ఈ దశలో దీప్తికి వేద (9 నాటౌట్) జతయ్యింది.

హీలీ శ్రమ వృథా

ఫామ్, ర్యాంకింగ్, సొంతగడ్డపై మ్యాచ్ ఇలా ఏ రకంగా చూసిన భారత్ నిర్దేశించిన లక్ష్యం ఆసీస్‌కు కష్టమైందేమీ కాదు. అలాగే 5.3 ఓవర్లదాకా ఆస్ట్రేలియా స్కోరు 32/0. ఇక గెలిచేందుకు 101 చేస్తే సరిపోతుంది. కానీ మూనీ (6)ని శిఖా పాండే అవుట్ చేశాకా ఆట ఒక్కసారిగా మారిపోయింది. ఓపెనర్ హీలీ పోరాటం చేస్తున్నా... గార్డ్‌నర్ (34) అండగా నిలిచినా... లక్ష్యానికి దూరంగానే నిలిచిపోయింది. వాళ్లిద్దరిని పెవిలియన్‌కు చేర్చిన పూనమ్ యాదవ్ తన స్పిన్ ఉచ్చును బిగించడంతో ఆసీస్ చెదిరిపోయింది. పూనమ్‌కు తోడు శిఖా పాండే నిప్పులు చెరుగుతుంటే ఆసీస్ ఇన్నింగ్స్ కూలిపోయింది. లానింగ్ (5), హేన్స్ (6), పెర్రీ (0), జొనసెన్ (2), అన్నాబెల్ (2), కిమిన్స్ (4), స్ట్రానో (2), షట్ (1 నాటౌట్) ఇలా ఏ ఒక్కరు నిలువలేకపోయారు.

శిఖాపాండేతో జెమీమా సంబరం

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: షఫాలీ (సి) అన్నాబెల్ (బి) పెర్రీ 29; మంధాన ఎల్బీడబ్ల్యూ (బి) జెస్ జొనసెన్ 10; జెమీమా ఎల్బీడబ్ల్యూ (బి) కిమిన్స్ 26; హర్మన్‌ప్రీత్ (స్టంప్డ్) హీలీ (బి) జెస్ జొనసెన్ 2; దీప్తి శర్మ నాటౌట్ 49; వేద కృష్ణమూర్తి నాటౌట్ 9; ఎక్స్‌ట్రాలు 7;
మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు)132.
వికెట్ల పతనం: 1-41, 2-43, 3-47, 4-100 **బౌలింగ్:** స్ట్రానో 2-0-15-0, పెర్రీ 3-0-15-1, షట్ 4-0-35-0, జెస్ జొనసెన్ 4-0-24-2, కిమిన్స్ 4-0-24-1, గార్డ్‌నర్ 3-0-19-0.
ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: హీలీ (సి) అండ్ (బి) పూనమ్ 51; మూనీ (సి) గైక్వాడ్ (బి) శిఖా 6; లానింగ్ (సి)భాటియా (బి) గైక్వాడ్ 5; హేన్స్ (స్టంప్డ్) భాటియా (బి) పూనమ్ 6; గార్డ్‌నర్ (సి) అండ్ (బి) శిఖా 34; పెర్రీ (బి) పూనమ్ 0; జెస్ (సి) భాటియా (బి) పూనమ్ 2; అన్నాబెల్ (స్టంప్డ్) భాటియా (బి) శిఖా 2; కిమిన్స్ రనౌట్ 4; స్ట్రానో రనౌట్ 2; షట్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 1;
మొత్తం (19.5 ఓవర్లలో ఆలౌట్) 115.
వికెట్ల పతనం: 1-32, 2-55,3-67, 4-76, 5-76, 6-82, 7-101, 8-108, 9-113, 10-115.
బౌలింగ్: దీప్తి శర్మ 4-0-17-0, రాజేశ్వరీ గైక్వాడ్ 4-0-31-1, శిఖా పాండే 3.5-0-14-3, అరుంధతి 4-0-33-0, పూనమ్ 4-0-19-4.

భారత్‌కు వరుసగా రెండో ఓటమి

ప్రొ హాకీ లీగ్ సీజన్-2

భువనేశ్వర్: ప్రొ హాకీ లీగ్ రెండో సీజన్‌లో భారత పురుషుల జట్టుకు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. గత మ్యాచ్‌లో ప్రపంచ చాంపియన్ బెల్జియం చేతిలో భంగపడ్డ భారత్... శుక్రవారం ఇక్కడి కళింగ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో 3-4 గోల్స్ తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్ ఆస్ట్రేలియా చేతిలో పోరాడి ఓడింది. భారత్ తరఫున రాజ్‌కుమార్ (36వ, 47వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా... రూపిందర్ సింగ్ (52వ నిమిషంలో) ఒక గోల్ చేశాడు. ఆసీస్ తరఫున డైలాన్ (6వ నిమిషంలో), టామ్ (18వ నిమిషంలో), లెచ్లాన్ (41వ నిమిషంలో), జాకబ్ (42వ నిమిషంలో) తలా ఒక గోల్ చేశారు. మ్యాచ్ మొదటి మూడు క్వార్టర్స్‌లో పెద్దగా ప్రభావం చూపని భారత ఆటగాళ్లు చివరి క్వార్టర్‌లో పుంజుకున్నారు. ఐదు నిమిషాల వ్యవధిలో రెండు గోల్స్ చేసి ఆసీస్ ఆధిక్యాన్ని 3-4కు తగ్గించారు. ఆట మరో 35 సెకన్లలో ముగుస్తుందనగా లభించిన పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచడంలో భారత ప్లేయర్లు విఫలమవ్వడంతో కంగారూల గెలుపు ఖాయమైంది. నేడు ఆస్ట్రేలియాతో భారత్ రెండో లీగ్ మ్యాచ్‌ను ఆడనుంది.

రూపిందర్

సైనాకు చుక్కెదురు

బార్సిలోనా: బార్సిలోనా స్పెయిన్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో భారత షట్లర్ సైనా నెహ్వాల్‌కు చుక్కెదురైంది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ సైనా 20-22, 19-21తో బుసానన్ ఒంగ్‌బామ్‌రుంగ్‌ఫాన్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. పురుషుల విభాగంలో మాత్రం అజయ్ జయరామ్ (భారత్) సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. క్వార్టర్స్ పోరులో అతను 21-14, 21-15తో థామస్ రొజెల్ (ఫ్రాన్స్)పై గెలుపొందాడు. మరో మ్యాచ్‌లో సమీర్ వర్మ (భారత్) 21-17, 17-21, 12-21తో కున్లావుట్ విటిడ్‌సర్న్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడాడు.

ఫైనల్లో శరత్ కమల్-సత్యన్ ద్వయం

బుడాపెస్ట్: భారత ద్వయం ఆచంట శరత్ కమల్-జి.సత్యన్ హంగేరి ఓపెన్ టేబుల్ టెన్నిస్ (టీటీ) టోర్నమెంట్‌లో డబుల్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో కమల్-సత్యన్ జోడీ 11-7, 12-10, 4-11, 4-11, 11-9తో టాప్ సీడ్ క్వాన్ కిట్ హో-చున్ తింగ్ వోంగ్ (హాంకాంగ్) జంటపై విజయం నమోదు చేసింది. మహిళల సింగిల్స్‌లో మనికా బత్రా పోరు ప్రిక్వార్టర్స్‌లో ముగిసింది. ఆమె 9-11, 1-11, 7-11, 7-11తో హిరానో (జపాన్) చేతిలో ఓడింది.

సౌరాష్ట్ర 419 ఆలౌట్

ప్రస్తుతం ఆంధ్ర 40/2

సాక్షి, ఒంగోలు: తొలి రోజు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన ఆంధ్ర బౌలర్లు రెండో రోజు లయ తప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న సౌరాష్ట్ర బ్యాట్స్‌మన్ చిరాగ్ జానీ (121; 12 ఫోర్లు) సెంచరీతో కదంతొక్కడంతో... ఇక్కడి సీఎస్ఆర్ శర్మ కాలేజి మైదానంలో జరుగుతోన్న రంజీ టోర్నీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో సౌరాష్ట్ర తమ తొలి ఇన్నింగ్స్‌లో 419 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోరు 226/6తో శుక్రవారం ఆటను కొనసాగించిన సౌరాష్ట్ర చివరి 4 వికెట్లకు మరో 193 పరుగులు జోడించింది. ప్రేరక్ మన్కడ్ (80; 8 ఫోర్లు) రాణించాడు. యెర్రా పృథ్వీరాజ్, కేవీ శశికాంత్ చెరో మూడు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర ఆట ముగిసే సమయానికి 22 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 40 పరుగులు చేసింది. ప్రస్తుతం జ్ఞానేశ్వర్ (22 బ్యాటింగ్; 3 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. ఆంధ్ర మరో 379 పరుగులు వెనుకబడి ఉంది.

రజతంతో సరిపెట్టుకున్న సాక్షి

- వినేశ్, అన్షు, గుర్‌శరణ్‌లకు కాంస్యాలు
- ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్ పతకాల వేటను కొనసాగిస్తోంది. గురువారం మూడు పసిడి, ఒక రజత పతకాలను గెల్చుకున్న భారత్... శుక్రవారం ఒక రజతం, మూడు కాంస్య పతకాలు గెలుచుకుంది. మహిళల 65 కేజీల విభాగంలో రియో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సాక్షి మాలిక్ తుది మెట్టుపై బోల్తా పడి రజతంతో సరిపెట్టుకుంది. ఆమె ఫైనల్ బౌట్‌లో 0-2తో నయోమి రుకే (జపాన్) చేతిలో ఓడింది. ఇక కాంస్య పతక పోరుల్లో వినేశ్ ఫోగట్ (53 కేజీలు) 10-0తో తి లై కియు (వియత్నాం)పై, అన్షు మాలిక్ (57 కేజీలు) 4-1తో సెవర ఇష్‌మురతోవ (ఉజ్బెకిస్తాన్)పై, గుర్‌శరణ్ ప్రీత్ కౌర్ (72 కేజీలు) 5-2తో త్సెవెగ్‌మెడ్ ఎంక్‌బయార్ (మంగోలియా)పై గెలుపొందగా... సోనమ్ మాలిక్ (62 కేజీలు) 11-0తో ఐసులూ తైన్‌బెకోవ (కిర్గిస్తాన్) చేతిలో ఓడింది.



బోల్తా పడ్డారు...

- తొలి టెస్టులో భారత్ 122/5
- పేస్‌కు తలవంచిన బ్యాట్స్‌మెన్
- జేమీసన్‌కు 3 వికెట్లు
- మొదటి రోజు వర్షంతో అంతరాయం

భయపడినట్లే జరిగింది... వచ్చని పచ్చికపై న్యూజిలాండ్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగానే భారత బ్యాటింగ్ బృందానికి పెద్ద సవాల్ ఎదురుగా నిలిచింది... స్వింగ్‌ను అధిగమించి పట్టుదలగా నిలబడాల్సిన చోట మనోళ్లు తడబడ్డారు. కివీస్ పేసర్లు చెలరేగిన వేళ టీమిండియా బ్యాట్స్‌మెన్ ఒకరి వెంట మరొకరు తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు. చివరకు వర్షం రాకతో కాస్త తెరిపి లభించింది. వాన కారణంగా చివరి సెషన్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోగా... నేడు రెండో రోజు మన ఆటగాళ్లు ఎంతగా పోరాడి స్కోరును ఎక్కడి వరకు చేరుస్తారన్నది చూడాలి.

పృథ్వీ
పుజారా
మయాంక్
కోహ్లి
విహారి

వెల్లింగ్టన్: టెస్టుల్లో నంబర్‌వన్ జట్టు భారత్‌ను న్యూజిలాండ్ తమ సొంతగడ్డపై నిలువరించింది. శుక్రవారం ఇక్కడి బేసిన్ రిజర్వ్ మైదానంలో ప్రారంభమైన తొలి టెస్టులో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 55 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. అజింక్య రహానే (122 బంతుల్లో 38 బ్యాటింగ్; 4 ఫోర్లు), రిషభ్ పంత్ (10 బ్యాటింగ్) క్రీజ్‌లో ఉండగా... మయాంక్ అగర్వాల్ (84 బంతుల్లో 34; 5 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. పృథ్వీ షా (16), పుజారా (11), కోహ్లి (2) విఫలమయ్యారు. ఇదే మ్యాచ్‌లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన కివీస్ పేసర్ కైల్ జేమీసన్‌కు 3 వికెట్లు దక్కాయి. టీ విరామ సమయంలో కురిసిన వర్షం మళ్లీ ఆగకపోవడంతో అంపైర్లు ఆటను కొనసాగించలేకపోయారు. తొలి రోజు 35 ఓవర్ల ఆట సాధ్యం కాలేదు.

కోహ్లి విఫలం...

భారత కొత్త ఓపెనింగ్ జోడి జట్టుకు కావాల్సిన ఆరంభాన్ని అందించలేకపోయింది. సౌతీ వేసిన అవుట్ స్వింగర్ పృథ్వీ షా (16) ఆఫ్‌స్టంప్‌ను ఎగరగొట్టింది. సీనియర్ బ్యాట్స్‌మన్ పుజారా (11) కూడా ప్రభావం చూపలేకపోయాడు. కీపర్‌కు క్యాచ్ ఇచ్చి జేమీసన్ తొలి టెస్టు వికెట్‌గా వెనుదిరిగాడు. జేమీసన్ తర్వాతి ఓవర్లోనే భారత్‌కు పెద్ద దెబ్బ పడింది. ఆఫ్ స్టంప్‌పై పడిన బంతిని డ్రైవ్ చేయబోయిన కోహ్లి (2) మొదటి స్లిప్‌లో టేలర్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఈ దశలో మయాంక్, రహానే జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. లంచ్ సమయానికి స్కోరు 79 పరుగులకు చేరింది.

డిఫెన్స్‌కే పరిమితం...

రెండో సెషన్‌లో ఇద్దరు బ్యాట్స్‌మెన్ వికెట్ కాపాడుకునే ప్రయత్నంలో పూర్తిగా ఆత్మరక్షణా ధోరణిని కనబర్చారు. ఇదే ఒత్తిడిలో మయాంక్ వికెట్ కోల్పోయాడు. తన బౌలింగ్‌లో మయాంక్ ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను వదిలేసినా బౌల్ట్ మరో రెండు బంతులకే వికెట్ పడగొట్టాడు. షార్ట్ బంతిని పుల్ చేసే క్రమంలో లాంగ్‌లెగ్‌లో మయాంక్ క్యాచ్ ఇచ్చాడు. ఆంధ్ర బ్యాట్స్‌మన్ విహారి (7) తనకు లభించిన అమూల్య అవకాశాన్ని చేజార్చుకున్నాడు.

సాహా అవుట్...

భారత జట్టు అనూహ్యంగా రెగ్యులర్ టెస్టు వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహాను తుది జట్టునుంచి తప్పించింది. కివీస్ మైదానాల్లో అదనపు బ్యాట్స్‌మన్ అవసరమని భావించిన టీమ్ మేనేజ్‌మెంట్ సాహాకంటే మెరుగైన బ్యాట్స్‌మన్ అయిన పంత్ వైపు మొగ్గు చూపింది.

జేమీసన్

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: పృథ్వీ షా (బి) సౌతీ 16; మయాంక్ (సి) జేమీసన్ (బి) బౌల్ట్ 34; పుజారా (సి) వాట్లింగ్ (బి) జేమీసన్ 11; కోహ్లి (సి) టేలర్ (బి) జేమీసన్ 2; రహానే (బ్యాటింగ్) 38; విహారి (సి) వాట్లింగ్ (బి) జేమీసన్ 7; పంత్ (బ్యాటింగ్) 10; ఎక్స్‌ట్రాలు 4; మొత్తం (55 ఓవర్లలో 5 వికెట్లకు) 122.
వికెట్ల పతనం: 1-16; 2-35; 3-40; 4-88; 5-101.
బౌలింగ్: సౌతీ 14-4-27-1; బౌల్ట్ 14-2-44-1; గ్రాండ్‌హోమ్ 11-5-12-0; జేమీసన్ 14-2-38-3; ఎజాజ్ పటేల్ 2-2-0-0.

సాక్షి బిజినెస్
శనివారం
22-2-2020
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు (గురువారం ముగింపు)

సెన్సెక్స్	నిఫ్టీ
153 ▼	45 ▼
41,170	12,081

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గంటలకు)

నాస్‌డాక్	9,635	▼ 115
డోజోన్స్	29,044	▼ 175
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,404	▼ 33
డాక్స్	13,579	▼ 85
షాంఘై	3,040	▲ 10
నికాయ్	23,387	▼ 92

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

		కొనుగోలు	అమ్మకం
యూఎస్ డాలర్	ఫామ్‌కుకి	71.00	72.65
బ్రిటన్ పౌండ్	ఫామ్‌కుకి	91.06	94.30
యూరో	ఫామ్‌కుకి	76.11	79.01
జపాన్ ఎన్ (100)	ఫామ్‌కుకి	63.30	65.66
ఆస్ట్రేలియా డాలర్	ఫామ్‌కుకి	46.61	48.78
సింగపూర్ డాలర్	ఫామ్‌కుకి	50.34	52.08
సౌదీ రియాల్	ఫామ్‌కుకి	18.31	19.92
యూఏఈ దిర్హామ్	ఫామ్‌కుకి	19.04	20.24
చైనా యువాన్	ఫామ్‌కుకి	9.58	10.83

ఈ ఏడాదీ 'షేర్ల' పండుగే!

సాక్షి, బిజినెస్ విభాగం

- 2020లో ఐపీఓల జోష్...
- లిస్టింగ్ బాటలో కనీసం 30 కంపెనీలు
- రూ.50,000 కోట్లకు పైగా నిధుల సమీకరణ
- గత ఏడాదితో పోల్చితే నాలుగు రెట్లు అప్...
- ఎల్ఐసీ ఇష్యూ కూడా ఉంటే రూ. 1.50 లక్షల కోట్లకు చేరే చాన్స్

ఈ ఏడాది కూడా ఐపీఓ మార్కెట్ జోరుగా ఉండనున్నది. రూ.50,000 కోట్లకు మించి ఐపీఓ(ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్)లు రానున్నాయి. తాజాగా ప్రకటించిన ఎల్ఐసీ ఐపీఓ కూడా ఈ ఏడాదే వస్తే... నిధుల సమీకరణ మొత్తం రూ. 1.5 లక్షల కోట్లకు ఎగబాకే అవకాశం ఉంటుంది. ఎస్‌బీఐ కార్డ్స్, యూటీఐ ఏఎమ్‌సీ వంటి దిగ్గజ కంపెనీలు ఈ ఏడాది ఐపీఓకు వస్తాయని, గత ఏడాది కంటే ఈ ఏడాదే ఐపీఓల జోరు బాగా ఉండగలదని నిపుణులంటున్నారు. 2019లో 16 కంపెనీలు ఐపీఓకు వచ్చాయి. రూ.12,300 కోట్ల మేర సమీకరించాయి.. ఇక ఈ ఏడాది కనీసం 20-30 కంపెనీలు ఐపీఓకు వస్తాయని, నిధుల సమీకరణ నాలుగు రెట్లకు పెరగవచ్చని విశ్లేషకులంటున్నారు.

ఐపీఓ జోరు కొనసాగుతుందా ?

గత ఏడాది స్టాక్ మార్కెట్ రికార్డ్‌ల మీద రికార్డ్‌లు సృష్టించింది. ఐపీఓకు వచ్చిన కంపెనీలు అదరగొట్టే లాభాలనివ్వడం, ప్రతి ఐపీఓ కూడా అనేక రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ కావడంతో ఈ ఏడాది కూడా ఐపీఓ జోరు కొనసాగుతుందన్న అంచనాలున్నాయి. ఈ ఏడాది కనీసం 40 కంపెనీల ఐపీఓలు మార్కెట్‌ను ముంచెత్తుతాయని అంచనా. అంతర్జాతీయంగా వివిధ దేశాల కేంద్ర బ్యాంక్‌లు ఉదార ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలుండటంతో గ్లోబల్ లిక్విడిటీ మన మార్కెట్‌ను ముంచెత్తుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐఆర్‌సీటీసీ, సీఎస్‌బీ బ్యాంక్ వంటి ఐపీఓలు గత ఏడాది ఊహించనంతగా విజయం కావడంతో కార్పొరేట్లలో విశ్వాసం పెరిగింది. ఇక గత ఏడాది ఐపీఓకు వచ్చిన షేర్లు ఇన్వెస్టర్లకు లిస్టింగ్‌లో మంచి లాభాలనే ఇచ్చాయి. సగటున ఐపీఓ షేర్ల రాబడి 40 శాతానికి పైగానే ఉండటం విశేషం. ఐఆర్‌సీటీసీ, ఆఫిల్ ఇండియా, ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ షేర్లు ఇష్యూ ధర కంటే రెట్టింపునకు పైగా పెరిగాయి.

30కి పైగా కంపెనీలు...

ఈ ఏడాది ఇప్పటివరకూ 10 కంపెనీలకు పైగా ఐపీఓలకు సెబీ అనుమతిచ్చింది. వీటి విలువ రూ.16,000 కోట్ల మేర ఉంది. సెబీ ఆమోదం తెలిపిన ఐపీఓల సంఖ్య గత ఏడాది 28 ఉండగా, 2018లో 72, 2,017లో 46గా ఉన్నాయి. ఇక సెబీ ఆమోదం కోసం మరో 11 కంపెనీల ఐపీఓలు ఎదురు చూస్తున్నాయి. వీటి విలువ రూ.21,200 కోట్లమేర ఉంటుంది. సెబీ ఆమోదం పొందిన ఐపీఓల జాబితాలో ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ (రూ.9,000 కోట్లు) మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్, రూట్ మొబైల్(ఇష్యూ సైజు-రూ.600 కోట్లు), సంహి హోటల్స్ (రూ.2,000 కోట్లు), ఐఆర్‌ఈడీఏ(రూ.750 కోట్లు), శ్యామ్ స్టీల్, బజాజ్ ఎనర్జీ(రూ.5,450 కోట్లు), సత్యశ్రీ ప్రెజర్, అన్నై ఇన్‌ఫ్రా డెవలపర్స్, బర్గర్ కింగ్ ఇండియా(రూ.1,000 కోట్లు), పురానిక్ బిల్డర్స్(రూ.1,000 కోట్లు), ఈజీ ట్రిప్ ప్లానర్స్(రూ.510 కోట్లు), మోంటొకార్లో ఉన్నాయి. ఈ కంపెనీలన్నీ కలిసి కనీసం రూ. 40,000-50,000 కోట్ల రేంజ్‌లో నిధులు సమీకరించనున్నాయి.

నిధుల సమీకరణ... ఐపీఓనే మేలు మార్గం

గత ఐదేళ్లలో రానన్ని కంపెనీలు ఈ ఏడాది ఐపీఓకు వస్తాయని శామ్‌కో సెక్యూరిటీస్ ఎనలిస్ట్ ఉమేశ్ మెహతా అంచనా వేస్తున్నారు. నిధుల సమీకరణ విషయంలో కూడా ఈ ఏడాది అదరగొడుతుందని పేర్కొన్నారు. భారత్‌లో మూలధనానికి కొరత తీవ్రంగా ఉందని, దీర్ఘకాలిక మూలధన నిధుల సమీకరణకు ఐపీఓ మంచి మార్గమని వివరించారు. హెచ్‌డీబీ ఫైనాన్షియల్, ఎస్‌బీఐ కార్డ్స్, బర్గర్ కింగ్ తదితర ఐపీఓకు మంచి స్పందన లభించే అవకాశాలున్నాయన్నారు. కాగా ఇన్వెస్టర్లకు ప్రీమియమ్ షేర్లు సమంజసమైన ధరలకే లభించే ఏకైక మార్గం ఐపీఓనే కావడం కంపెనీలకు కలసివచ్చే అంశం.



ఎల్ఐసీ మెగా ఐపీఓ..

ఎవ్వరూ ఊహించని విధంగా ఎల్ఐసీని స్టాక్‌మార్కెట్లో లిస్ట్ చేస్తామని బడ్జెట్ ప్రతిపాదనల్లో భాగంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ ఐపీఓ వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే ఉంటుందని అంచనా. ఈ ఏడాది సెప్టెంబర్ తర్వాత ఐపీఓకు వస్తామని ఎల్ఐసీ వర్గాలు వెల్లడించాయి. ఇష్యూ సైజు, ఎంత వాటా విక్రయిస్తారు అనేదానిపై ఇప్పటివరకూ స్పష్టత లేదు. అయితే ఎల్ఐసీలో కనీసం 10% వాటాను ఐపీఓ ద్వారా విక్రయిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఇష్యూ సైజు రూ.90,000 కోట్ల నుంచి లక్ష కోట్ల రేంజ్‌లో ఉండొచ్చని అంచనా. భారత్‌లో ఇప్పటివరకూ అతిపెద్ద ఐపీఓ (రూ.15,000 కోట్లు)గా కోల్ ఇండియా రికార్డ్‌ను ఎల్ఐసీ బ్రేక్ చేయనుంది.

2020లో ప్రధాన ఐపీఓలు

కంపెనీ పేరు	ఇష్యూ సైజు (అంచనా రూ.కోట్లలో)
ఎల్ఐసీ	1,00,000
నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్	10,000
ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్	9,000
లోధా డెవలపర్స్	5,300
బజాజ్ ఎనర్జీ	5,450
యూటీఐ అసెట్ మేనేజ్‌మెంట్	4,000
సంహి హోటల్స్	2,000
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్	1,500
కంప్యూటర్ ఏజ్ మేనేజ్‌మెంట్	1,500
శ్రీరామ్ ప్రాపర్టీస్	1,250
శ్రేయా ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్	1,100
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్	1,000
పురానిక్ బిల్డర్స్	1,000
ఐఆర్ఎఫ్‌సీ	1,000
బర్గర్ కింగ్	1,000
ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ	750
ముత్తూట్ మైక్రో ఫైనాన్స్	700
మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్	600
మోంటొకార్లో	550
ఈజ్ మై ట్రిప్(మేక్ మై ట్రిప్)	510

ఈ ఏడాది రానున్న మరికొన్ని ఇష్యూలు

శ్రీ భజరంగ్ పవర్, ఎన్‌సీడీఈఎక్స్, హిందుజా లేలాండ్ ఫైనాన్స్, టవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ట్రస్ట్ (రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధం), హెచ్‌డీబీ ఫైనాన్షియల్, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, కోటక్ మహీంద్రా బ్యాంక్ ఏఎమ్‌సీ, పీఎన్‌బీ మెట్‌లైఫ్, యాక్సిస్ బ్యాంక్ ఏఎమ్‌సీ, ఆదిత్య బిర్లా ఏఎమ్‌సీ, ఎక్సైడ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్.

ఇష్యూ ధర కీలకం...

మార్కెట్ బలహీనంగా ఉంటే, ఐపీఓల జోరు తగ్గుతుందని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మార్కెట్ పతన బాటలో ఉంటే ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింటుందని, దీంతో కంపెనీలు ఐపీఓలు వాయిదా వేసే అవకాశాలు అధికంగా ఉంటాయని వారంటున్నారు. ఐపీఓ సక్సెస్ కావడానికి ఇష్యూ ధర కీలకమని షేర్‌ఖాన్ అనలిస్ట్ హేమంగ్ జని వ్యాఖ్యానించారు. మార్కెట్ స్థితిగతులూ కీలకమేనని, ఈ రెండూ బావుంటే గత ఏడాది కంటే అధికంగానే ఈ ఏడాది ఐపీఓలు వస్తాయని వివరించారు.

అమెరికా టాప్ 20లో టీసీఎస్..

న్యూయార్క్: అమెరికాలో ఉద్యోగం చేసేందుకు అత్యుత్తమమైన టాప్ 20 సంస్థల జాబితాలో దేశీ ఐటీ దిగ్గజం టీసీఎస్ చోటు దక్కించుకుంది. పలు అమెరికన్ మెగా కంపెనీల సరసన నిల్చిన భారతీయ కంపెనీ ఇదొక్కటే కావడం గమనార్హం. 2020 ఏడాదికి గాను ఫార్చ్యూన్ రూపొందించిన బెస్ట్ బిగ్ కంపెనీస్ టు వర్క్ నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. ఫార్చ్యూన్ జాబితాలో చోటు దక్కించుకోవడంపై టీసీఎస్ ప్రెసిడెంట్ (ఉత్తర అమెరికా, యూకే, యూరప్) సూర్య కాంత్ హర్షం వ్యక్తం చేశారు. కస్టమర్లకు అత్యుత్తమ సేవలు అందించేందుకు తాపత్రయపడే ఉద్యోగులకు తాము ప్రాధాన్యమిస్తామని, వారు సంతోషంగా పనిచేసుకునేందుకు అనువైన పరిస్థితులు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. 60 పైగా అంశాలపై టీసీఎస్ ఉద్యోగుల అభిప్రాయాలను సేకరించిన మీదట టాప్ 20 లిస్టులో కంపెనీకి ఫార్చ్యూన్ చోటు కల్పించింది. 2014 నుంచి అమెరికాలో అత్యధికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టాప్ రెండు సంస్థల్లో టీసీఎస్ ఒకటిగా ఉంటోంది.

జీవితకాల గరిష్టస్థాయికి ఫారెక్స్ నిల్వలు

476.092 బిలియన్ డాలర్లుగా నమోదు

ముంబై: విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్స్) ఆల్‌టైం హైకి చేరాయి. ఆర్‌బీఐ తాజాగా వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఈఏడాది ఫిబ్రవరి 14తో ముగిసిన వారంలో 3.091 బిలియన్ డాలర్ల పెరుగుదలతో 476.092 బిలియన్ డాలర్లకు ఎగశాయి. అంతక్రితం వారం 1.701 బిలియన్ డాలర్లు పెరిగి 473 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక తాజా వారంలో.. మొత్తం మారక నిల్వల్లో ప్రధాన భాగంగా డాలర్ల రూపంలో పేర్కొనే విదేశీ కరెన్సీ ఆస్తులు (ఎఫ్‌సీఏ) 2.763 బిలియన్ డాలర్లు పెరిగి 441.949 బిలియన్ డాలర్లకి చేరాయి. బంగారం నిల్వలు 344 మిలియన్ డాలర్లు తగ్గి 29.123 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతర్జాతీయంగా ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) వద్ద ఉన్న స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ విలువ 6 మిలియన్ డాలర్లు తగ్గి 1.430 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ నిధి వద్ద ఉన్నటువంటి దేశీ నిల్వలు 9 మిలియన్ డాలర్లు పెరిగి 3.590 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది.

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	42,370	0
బంగారం (22 క్యారెట్లు)	40,350	0
వెండి (కిలో)	52,500	▲ 900
హైదరాబాద్/చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	42,540	▲ 770
బంగారం (22 క్యారెట్లు)	40,510	▲ 730
వెండి (కిలో)	52,500	▲ 900
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	42,300	▲ 550
బంగారం (22 క్యారెట్లు)	39,350	▲ 690
వెండి (కిలో)	48,900	▲ 200
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	43,520	▲ 920
బంగారం (22 క్యారెట్లు)	40,480	▲ 970
వెండి (కిలో)	49,500	0
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	43,700	▲ 710
బంగారం (22 క్యారెట్లు)	40,510	▲ 730
వెండి (కిలో)	49,500	▲ 500

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

కోడిగుడ్లు (హోలేసేల్ -నెక్/100కు రూ.లలో) 22-2-2020

విశాఖ	375-00
చిత్తూరు	403-00
వరంగల్	343-00
విజయవాడ	355-00
గోదావరి	355-00
21-2-2020 ఫామ్ ధర...	
హైదరాబాద్	340-00

సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...

- ఈ మిడ్‌క్యాప్స్‌పై బ్రోకరేజ్‌ల మక్కువ
- టెస్లా మాంత్రికుడు మస్క్... ఆశ్చర్యపోవాల్సిందే!
- నెలరోజులకు టాప్-5 స్టాక్ సిఫార్సులు
- ఇక మిడ్,స్మాల్ క్యాప్ షేర్లదే హవా

మరిన్ని ఆసక్తికర కథనాలు, స్టాక్- మార్కెట్ అప్‌డేట్స్, విశ్లేషణలు, అప్‌డేట్స్ కోసం... SAKSHIBUSINESS వెబ్‌సైట్ కోసం.. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

WWW.BUSINESS.SAKSHI.COM

భారీ టారిఫ్‌లతో దెబ్బతీస్తోంది

- భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపణలు
- ప్రధాని మోదీతో వ్యాపారాంశాలు చర్చిస్తానని వెల్లడి

వాషింగ్టన్: భారీ టారిఫ్‌లతో వాణిజ్యపరంగా తమ దేశాన్ని భారత్ చాన్నాళ్లుగా గట్టిగా దెబ్బతీస్తోందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. భారత మార్కెట్లో అమెరికా ఉత్పత్తుల విక్రయాలకు మరింతగా అవకాశాలు కల్పించేలా ప్రధాని నరేంద్ర మోదీతో వ్యాపారాంశాలు చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. కొలరాడోలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 24, 25న ట్రంప్ భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ఇవి ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

'నేను వచ్చే వారం భారత్ సందర్శిస్తున్నాను. అక్కడ వాణిజ్యం గురించి చర్చలు జరుపుతాను. వ్యాపారపరంగా అనేకానేక సంవత్సరాలుగా భారత్ మనను దెబ్బతీస్తోంది. ప్రపంచంలోనే అత్యధికంగా టారిఫ్‌లు విధిస్తున్న దేశాల్లో అది కూడా ఒకటి. వీటన్నింటిపై కాస్త మాట్లాడాలి' అని ట్రంప్ చెప్పారు. ప్రపంచ దేశాలతో అమెరికా వాణిజ్యంలో భారత్ వాటా సుమారు 3%గా ఉంటుంది.

అమెరికాకు ప్రయోజనకరమైతేనే డీల్..

భారత పర్యటన సందర్భంగా భారీ డీల్ కుదరవచ్చన్న అంచనాలు తగ్గించే ప్రయత్నం చేశారు ట్రంప్. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల తర్వాతే భారత్‌తో ఏదైనా భారీ డీల్ కుదుర్చుకోవచ్చని, అప్పటిదాకా చర్చల ప్రక్రియ నెమ్మదిగా సాగవచ్చని ట్రంప్ చెప్పారు. అమెరికాకు ప్రయోజనకరంగా ఉంటేనే ఏ ఒప్పందమైనా కుదుర్చుకుంటామన్నారు.

ఆతిథ్యంపై భారీ అంచనాలు..

భారత్‌లో స్వాగత సత్కారాలు భారీ స్థాయిలో ఉంటాయని అంచనా వేస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. 'ప్రపంచంలోనే అతి పెద్దదైన క్రికెట్ స్టేడియంకు వెళ్లే దారిలో దాదాపు కోటి మంది దాకా స్వాగతం పలుకుతారని ప్రధాని మోదీ నాకు చెప్పారు. అయితే, దీంతో ఓ చిన్న సమస్య రావొచ్చు. ఇప్పుడు సమావేశమైన ఈ ప్రాంగణం సుమారు 60వేల మందితో కిక్కిరిసిపోయింది. వేల మంది లోపలికి రాలేక బైటే ఉండిపోయారు. అయినప్పటికీ.. భారత్‌లో కోటి మంది ప్రజల స్వాగతం చూశాక.. ఇక్కడ వేల సంఖ్యలో వచ్చే వారు కంటికి ఆనకపోవచ్చు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

జీఎంఆర్ డీల్‌కు సీసీఐ ఆమోదం

న్యూఢిల్లీ: ఫ్రాన్స్‌కు చెందిన గ్రూప్ ఏడీపీకి జీఎంఆర్ విమానాశ్రయ వ్యాపారంలో వాటాల విక్రయానికి సంబంధించిన డీల్‌కు కాంపిటీషన్ కమిషన్ (సీసీఐ) ఆమోదముద్ర వేసింది. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ (జీఏఎల్)లో 49 శాతం, జీఎంఆర్ ఇన్‌ఫ్రా సర్వీసెస్‌లో 100 శాతం వాటాల కొనుగోలుకు గ్రీన్ చానల్ విధానంలో గ్రూప్ ఏడీపీ దరఖాస్తు చేసుకుందని సీసీఐ పేర్కొంది. ఈ విధానంలో వచ్చిన దరఖాస్తులన్నీ ఆమోదం పొందినవాటిగా పరిగణిస్తారు. ఈ డీల్ విలువ రూ. 10,780 కోట్లుగా ఉండనున్న సంగతి తెలిసిందే.

సీసీఐ విచారణ ఆదేశాలు కొట్టివేయండి

కర్ణాటక హైకోర్టుకు ఫ్లిప్‌కార్ట్

న్యూఢిల్లీ: కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తమపై విచారణ జరపాలంటూ ఇచ్చిన ఆదేశాలను కొట్టివేయాలని కోరుతూ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ తాజాగా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. వర్తకుల సమాఖ్య (సీఏఐటీ) చేసిన ఆరోపణలే ప్రాతిపదికగా, ఎలాంటి ప్రాథమిక ఆధారాలేమీ లేకుండానే సీసీఐ తమపై దర్యాప్తుకు ఆదేశించిందని ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది. వివరాల్లోకి వెడితే.. ఈ-కామర్స్ సంస్థలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు .. భారీ డిస్కౌంట్లు, ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాలతో పోటీని దెబ్బతీస్తున్నాయని సీఏఐటీ ఆరోపిస్తోంది. దీనికి సంబంధించి సీసీఐ విచారణకు ఆదేశించింది. అయితే, దీనిపై స్టే విధిస్తూ కర్ణాటక హైకోర్టు గతంలో ఆదేశాలిచ్చింది. తాజాగా దర్యాప్తు ఆదేశాలను పూర్తిగా తోసిపుచ్చాలంటూ ఫ్లిప్‌కార్ట్ న్యాయస్థానాన్ని కోరింది.

విదేశీ ఎక్స్ఛేంజీల్లో ప్రభుత్వ బాండ్ల లిస్టింగ్!

ఆర్‌బీఐ గవర్నర్ సంకేతాలు

న్యూఢిల్లీ: విదేశీ సంస్థల నుంచి దేశానికి మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించే కీలక చర్యలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) శ్రీకారం చుడుతోంది. విదేశీ ఎక్స్ఛేంజ్‌ల్లో ప్రభుత్వ బాండ్ల లిస్టింగ్‌కు తగిన ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇందుకు సంబంధించి కొన్ని సంస్థలతో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ''గ్లోబల్ ఇండెక్స్‌లను నిర్వహించే పలు సంస్థలతో చర్చలు జరుపుతున్నాం. ఈ చర్చలు పురోగతిలో ఉన్నాయి. అయితే ఎప్పటిలోగా ప్రభుత్వ బాండ్లు విదేశీ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్టవుతాయన్న విషయాన్ని మాత్రం నేను చెప్పలేను'' అని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. విదేశీ ఎక్స్ఛేంజ్‌ల్లో ప్రభుత్వ బాండ్ల లిస్టింగ్‌కు విదేశీ ఇన్వెస్టర్ల నుంచి సుదీర్ఘకాలంగా సూచనలు అందుతున్నాయి. అయితే దీనికి 2020-21 బడ్జెట్‌లోనే సూత్రప్రాయ ఆమోదముద్ర పడింది. ''కొన్ని నిర్దిష్ట కేటగిరీల ప్రభుత్వ బాండ్లను నాన్-రెసిడెంట్ ఇన్వెస్టర్లకు ఉద్దేశించడం జరుగుతోంది. దేశీయ ఇన్వెస్టర్లతోపాటు విదేశీ ఇన్వెస్టర్లకూ ఈ బాండ్లు అందుబాటులో ఉంటాయి'' అని తన ఫిబ్రవరి 1 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కాగా ద్రవ్య స్థిరత్వానికి ఆర్‌బీఐ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, 50 ఎన్‌బీఎఫ్‌సీల పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తోందని గవర్నర్ తన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. బ్యాంకులుసహా ఫైనాన్షియల్ విభాగం మొత్తం ఆర్థిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందనీ ఆయన పేర్కొన్నారు.

విమానానికీ వైరస్..!

- కోవిడ్-19 వైరస్ నష్టం 29 బిలియన్ డాలర్లు!
- అంతర్జాతీయంగా 4.7% తగ్గనున్న విమానయానం
- ఆసియా దేశాల్లో 13% క్షీణించనున్న డిమాండ్
- అంచనాలను ప్రకటించిన ఐఏటీఏ

టోక్యో: ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెనుసవాలుగా మారుతోన్న కోవిడ్-19(కరోనా) వైరస్.. ప్రత్యేకించి విమానయాన రంగంలోని కంపెనీల మనుగడనే ప్రశ్నార్థకంలో పడేస్తోంది. పూర్తి ఎకానమీ మాటను అటుంచితే, ఈ రంగంలోని అనేక కంపెనీలు రెక్కలు తెగిన పక్షిలా పడిపోయేంతటి పరిస్థితికి దారితీస్తోంది. ఇంధన భారం, డిమాండ్‌కు మించి పెరిగిన పోటీవాతావరణం వంటి అనేక సమస్యలను నెట్టుకుంటూ ముందుకు సాగుతోన్న విమానయాన కంపెనీలకు ఇప్పుడు ఆక్యుపెన్సీ (ఒక విమానంలోని మొత్తం ప్రయాణికులు) సమస్య సవాలు విసురనుంది. కరోనా ఒకరి నుంచి మరొకరికి సునాయాసంగా సోకిపోయే వైరస్ కావడంతో ప్రయాణికులు వీలైనంత తక్కువగా విమానయానం చేసేందుకే చూస్తారు. ప్రజలు ఇళ్లలోనుంచి వీలైనంత తక్కువగా బయటకు రావడం మంచిదని చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశ ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ ఓ) అంచనాల ప్రకారం ఈ వైరస్ నిరోధకానికి సంబంధించిన మొదటి వ్యాక్సిన్ అందుబాటులోకి రావడానికి కనీసం 18 నెలలు పట్టే అవకాశం ఉంది. దీంతో ఈ ఏడాదిలో విమానయాన రంగం భారీగానే నష్టపోయే అవకాశం ఉందని ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్(ఐఏటీఏ) విశ్లేషించింది. ఆక్యుపెన్సీ తగ్గిపోవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఈ రంగానికి 29 బిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లనుంది. విమాన రద్దీ 4.7% వరకు తగ్గనుంది. అంటే, 2008 ఆర్థిక సంక్షోభం సమయం తరువాత విమానయాన రంగం ఎదుర్కోనున్న అతిపెద్ద సవాలు ఇదేనన్న మాట.

ఆసియా దేశాల్లో అధిక ప్రభావం

చైనాలోని వుహాన్‌లో పుట్టిన కరోనా వైరస్.. అక్కడికి సేవలందిస్తున్న ఎయిర్‌లైన్స్‌కు అపార నష్టాన్ని కలిగించనుంది. ఇక చైనాకు సర్వీసులు నడుపుతున్న కంపెనీలదీ ఇదే పరిస్థిదనేది ఐఏటీఏ అంచనా. గతంలో చైనాను అల్లాడించిన సార్స్(ఎస్ఏఆర్ఎస్) అనుభవాన్ని ప్రజలు మరిచిపోక పోవడం.. ప్రస్తుత వైరస్ కూడా ఇటువంటిదే అని డబ్ల్యూహెచ్ఓ వ్యాఖ్యానించడం అనేవి విమాన ప్రయాణాలను తగ్గించేవిగా కొనసాగుతున్నాయి. అమెరికా ట్విన్ టవర్స్ కూల్చివేత సమయంలో అనేక సంస్థలు కుప్పకూలిపోయిన మాదిరిగా.. ఇక్కడకు ఎక్కువ సంఖ్యలో విమానాలు నడుపుతున్న కంపెనీల భవిష్యత్ కూడా ప్రశ్నార్థకంలో పడిపోయింది. బ్రిటిష్ ఎయిర్‌వేస్, జర్మనీకి చెందిన లుఫ్తాన్సా, ఆస్ట్రేలియాకు చెందిన క్వాంటాస్‌తో పాటు అమెరికాకు చెందిన 3 అతిపెద్ద విమానయాన సంస్థలు ఇప్పటికే చైనాకు తమ సర్వీసులను రద్దు చేసినట్లు ప్రకటించాయి. పరిస్థితి ఆధారంగా మే నెల చివరి వరకు నిలిపివేసే అవకాశం ఉందని ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 2020లో అంతర్జాతీయ విమానయాన రంగ ప్రయాణం ప్రతికూలమేనని ఐఏటీఏ డైరెక్టర్ జనరల్, సీఈఓ అలెగ్జాండర్ డి జునియక్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆసియా దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉండనుంద న్నారు. ఈ ప్రాంతంలో విమాన రద్దీ ఏకంగా 13% వరకు తగ్గనుందని ఐఏటీఏ అంచనావేసింది.

రాజస్తాన్‌లోని అజ్మీర్‌లో ఉన్న ఖ్వాజా మొయినుద్దీన్ ఛిస్తీ దర్గాకు సమర్పించనున్న చాదర్‌ను మతపెద్దలకు ఢిల్లీలో అందజేస్తున్న ప్రధాని మోదీ

అబుదాబిలోని గద్దల ఆస్పత్రి వద్ద తెల్లగద్దతో దాని యజమాని. అబుదాబిలోని ఈ గద్దల ఆస్పత్రి ప్రపంచంలోనే పెద్దది. ప్రపంచంలోని అన్ని దేశాల్లో వారు ఇక్కడకు తమ గద్దలను చికిత్సకోసం తీసుకొస్తుంటారు. ఇక్కడి వైద్యులు గద్దలకు క్లిష్టమైన శస్త్రచికిత్సలనూ చేస్తారు. సుమారు 40 దేశాలకు చెందిన వెటర్నరీ వైద్య విద్యార్థులకు ఈ ఆస్పత్రి శిక్షణ ఇస్తుంది.

ట్రంప్ వెంటే ఇవాంకా..

భర్త కుష్నర్ తో పాటు వస్తున్న ట్రంప్ కుమార్తె ● భారత్ చేరుకున్న యూఎస్ ప్రెసిడెంట్ రక్షణ, సమాచార వ్యవస్థ

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనలో ఆయన కూతురు ఇవాంకా కూడా భాగం కానున్నారు. ట్రంప్ సీనియర్ సలహాదారుల హోదాలో ఇవాంకా ట్రంప్, ఆమె భర్త జారెడ్ కుష్నర్ భారత్‌కు వస్తున్నారు. ట్రంప్‌తో పాటు ఉన్నత స్థాయి అధికారుల బృందం భారత పర్యటనలో పాలుపంచుకుంటోంది. ఫిబ్రవరి 24న ఫస్ట్ లేడీ మెలానియా తన భర్త ట్రంప్‌తో పాటు భారత్ వస్తున్నారని ఇప్పటికే ప్రకటించిన అమెరికా.. తాజాగా ట్రంప్‌తో పాటు వస్తున్న ఉన్నత స్థాయి అధికారుల బృందం వివరాలను ప్రకటించింది. వారిలో ఆర్థిక మంత్రి స్టీవెన్ నుచిన్, వాణిజ్య శాఖ మంత్రి విల్బర్ రాస్, విద్యుత్ శాఖ మంత్రి డాన్ బ్రౌలిటీ, జాతీయ భద్రత సలహాదారు రాబర్ట్ ఒబ్రీన్ తదితరులున్నారు.

24న తాజ్ మహల్

ఫిబ్రవరి 24న వాషింగ్టన్ నుంచి ట్రంప్ నేరుగా అహ్మదాబాద్ చేరుకుంటారు. అక్కడ మోదీతో కలిసి రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం మొతెరా క్రికెట్ స్టేడియంలో జరిగే 'నమస్తే ట్రంప్' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి ట్రంప్ కుటుంబం నేరుగా ఆగ్రా వెళ్తుంది. సూర్యాస్తమయంలోపు తాజ్‌మహల్‌ను సందర్శిస్తారు. అక్కడ దాదాపు ఒక గంట పాటు గడుపుతారు. అనంతరం, ఢిల్లీ పయనమవుతారు.

25న రాజ్‌ఘాట్

ఫిబ్రవరి 25వ తేదీన ట్రంప్ దంపతులకు రాష్ట్రపతి భవన్ వద్ద అధికారిక స్వాగతం లభిస్తుంది. అక్కడి నుంచి వారు రాజ్‌ఘాట్ వెళ్లి మహాత్ముడికి శ్రద్ధాంజలి ఘటిస్తారు. ఆ తరువాత హైదరాబాద్ భవన్‌లో ట్రంప్, మోదీల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరుగుతాయి. ఉగ్రవాదంపై పోరులో సహకారం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో పరస్పర వాణిజ్య బంధాన్ని బలోపేతం చేసుకోవడం, రక్షణ, వాణిజ్య రంగాల్లో సహకారం, హెచ్1బీ వీసా విషయంలో భారత్ ఆందోళనలు.. మొదలైనవి వారి చర్చల్లో భాగం కావచ్చని సమాచారం. అలాగే, అమెరికా నుంచి 24 ఎంహెచ్-60 రోమియో హెలికాప్టర్లు, 6 అపాచీ హెలీకాప్టర్లను కొనుగోలు చేయడానికి సంబంధించి ఒప్పందం కుదిరే అవకాశముంది.

అహ్మదాబాద్‌లో రోడ్‌షోకు రిహార్సల్స్‌లో భాగంగా ఒంటెలపై వెళ్తున్న సరిహద్దు భద్రతా బలగాలు

సర్వం వచ్చేసింది

ట్రంప్ పర్యటన నేపథ్యంలో ఆయనకు అవసరమైన సమాచార, రక్షణ వ్యవస్థలను, ట్రంప్ అధికారిక హెలికాప్టర్ మెరైన్ వన్, రోడ్ షోలో పాలు పంచుకునేందుకు భారీ రక్షణ వ్యవస్థతో కూడిన ఎస్‌యూవీ తరహా వాహనం(డబ్ల్యూహెచ్‌సీఏ రోడ్‌రన్నర్. దీన్నే మొబైల్ కమాండ్ అండ్ కంట్రోల్ వెహికల్ అంటారు).. మొదలైన వాటిని తీసుకుని మూడు సీ 17 గ్లోబ్‌మాస్టర్ కార్గో విమానాలు అహ్మదాబాద్ చేరుకున్నాయి. అమెరికా నుంచి పలువురు సుశిక్షిత భద్రత సిబ్బంది కూడా వచ్చారు.

ఢిల్లీలో భద్రత ఏర్పాట్లు

ట్రంప్ కుటుంబానికి ఆతిథ్యమిచ్చే ఐటీసీ మౌర్య హోటల్ చుట్టూ పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. వారు ఉండే గ్రాండ్ ప్రెసిడెన్షియల్ ఫ్లోర్‌ను శత్రు దుర్భేద్యంగా తీర్చిదిద్దారు. ట్రంప్ అందులోని చాణక్య సూట్‌లో ఉంటారని సమాచారం. గతంలో అందులో అమెరికా మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, జార్జిబుష్‌లు సేదతీరారు. ట్రంప్ బృందం వెళ్లేంతవరకు ఇతరులెవరికీ ఆ హోటల్‌లో గదులను కేటాయించరు. హోటల్‌లో ఉన్న మొత్తం 438 గదులను వారికే బుక్ చేశారు. కాగా, ఇరాన్- అమెరికాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్ల విషయంలో మరింత అప్రమత్తంగా ఉంటున్నారని, బహుళ అంచెల రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారని భద్రత ఏర్పాట్లలో పాలుపంచుకున్న వర్గాలు వెల్లడించాయి.

సాదర స్వాగతం

అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి మొతెరా క్రికెట్ స్టేడియం వరకు.. ట్రంప్, మోదీ పాల్గొనే రోడ్ షో మార్గంలో 28 వేదికలను ఏర్పాటు చేస్తున్నట్టు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ వెల్లడించారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ వేదికలపై ప్రదర్శనలు ఉంటాయన్నారు. అయితే, కొత్తగా నిర్మించిన మొతెరా స్టేడియాన్ని ఫిబ్రవరి 24న ప్రారంభించే కార్యక్రమం ఉండబోదని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్(జీసీఏ) స్పష్టం చేసింది. కేవలం నమస్తే ట్రంప్ కార్యక్రమం మాత్రమే జరుగుతుందని పేర్కొంది.

సబర్మతి ఆశ్రమం సందర్శనపై సందిగ్ధం

అయితే ట్రంప్ దంపతులు సబర్మతి ఆశ్రమాన్ని సందర్శిస్తారా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. ఈ విషయంపై అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌజ్ నిర్ణయం తీసుకుంటుందని గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ వెల్లడించారు.

నగ్నంగా నిల్చోబెట్టి వైద్య పరీక్షలు

సూరత్: 'పీరియడ్స్'లో ఉన్న విద్యార్థినులను గుర్తించేందుకు కాలేజ్ హాస్టల్‌లో వారి లోదుస్తులను విప్పించిన అమానవీయ ఘటన మరవకముందే.. అదే రాష్ట్రంలో మరో ఘటన జరిగింది. వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చిన సూరత్ మున్సిపల్ కార్పొరేషన్(ఎస్ఎంసీ)లోని ట్రైనీ మహిళా క్లర్క్‌లను అందరినీ ఒకే చోట నగ్నంగా నిల్చోబెట్టి అవమానించారు. దీనిపై శుక్రవారం సూరత్ మున్సిపల్ కమిషనర్ విచారణకు ఆదేశించారు. సూరత్ మున్సిపల్ కార్పొరేషన్‌లో క్లర్క్‌లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 10 మంది మహిళలు, నిబంధనల్లో భాగంగా వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి గైనకాలజీ విభాగంలో వైద్యులు, సిబ్బంది వారిని ఒకే గదిలో వివస్త్రలుగా నిల్చోబెట్టి పరీక్షించారు. అవివాహితులకు గర్భ నిర్ధారణ పరీక్షలు చేశారు. వారిని అభ్యంతరకర ప్రశ్నలతో అవమానించారు. ఈ ఘటన 'సూరత్ మున్సిపల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్'లో గురువారం జరిగింది. దీనిపై వారు సూరత్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. శిక్షణ అనంతరం విధులను నిర్వర్తించే శారీరక సామర్థ్యం వారికి ఉందా? లేదా? అనే విషయాన్ని నిర్ధారించేందుకు ఎస్ఎంసీలో క్లర్క్‌లుగా ఎంపికైనవారికి తప్పని సరిగా చేస్తారు.

కొవ్వుపై మెట్రోవాసుల్లో లవ్వు

- జాబితాలో ఢిల్లీ టాప్
- 7వ స్థానంలో హైదరాబాద్

న్యూఢిల్లీ: అధికశాతం కొవ్వును ఆహార రూపంలో తీసుకుంటున్న దేశంలోని ఏడు మెట్రోనగరాల్లో ఢిల్లీ, అహ్మదాబాద్‌లు టాప్‌లో నిలిచాయి. హైదరాబాద్ చివరి స్థానంలో నిలిచింది. ఈ ఏడు నగరాల్లో అధిక కొవ్వు లభించే దాల్ ఫ్రై, స్టఫ్డ్ పరోటా, మటన్ బిర్యానీ, చికెన్ బిర్యానీ, చుడువా, బిసి బిళే బాత్, చింతపండు పులిహోర అధికంగా తింటున్నట్లు ఈ సర్వే నిర్వహించిన భారత మెడికల్ పరిశోధనా మండలి (ఐసీఎమ్ఆర్) తెలిపింది. అధికంగా వేయించిన ఆహారం ద్వారా ఎక్కువ కొవ్వు ఒంట్లో చేరినట్లు గుర్తించారు. నగరాల్లో దొరికే అన్ని మాంసాహారాల్లోనూ అధిక కొవ్వు ఉన్నట్లు పరిశోధనలో తేలిందన్నారు. ఢిల్లీ, అహ్మదాబాద్‌లోని ప్రజలు దేశంలోని అందరికంటే అధికంగా రోజుకు 44.4, 43.9 గ్రాముల చొప్పున కొవ్వును తీసుకుంటున్నట్లు పరిశోధనకు నేతృత్వం వహించిన ప్రొఫెసర్ సేథ్ తెలిపారు. 36-59 వయసు ఉన్నవారు 36.1 శాతం, 18-35 వయసు ఉన్నవారు 34.8 శాతం కొవ్వు తీసుకుంటున్నట్లు వెల్లడైంది. మెట్రో నగరాల్లో అత్యంత తక్కువగా హైదరాబాద్‌లో ఒక్కో వ్యక్తి రోజుకు 25.1 గ్రాముల కొవ్వును తీసుకుంటున్నారు. మెట్రోల మొత్తం మీద సగటున ఒక్కో వ్యక్తి తీసుకుంటున్న కొవ్వు రోజుకు 32.6 గ్రాములుగా ఉంది. ఇది ఐసీఎమ్ఆర్ సూచించిన 20 గ్రాముల (రోజుకు) కంటే ఎక్కువ. సాధారణంగా మనిషికి రోజుకు 20 గ్రాములు చాలు. మాంసాహారుల కంటే శాకాహారులు పప్పుధాన్యాల ద్వారా తీసుకుంటున్న కొవ్వు శాతం ఎక్కువగా ఉంది. సాధారణంగా ఇంట్లో చేసే ఆహారం, ప్యాక్ చేసిన ఆహారం, స్వీట్లు, బేకరీ ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు వంటి వాటి నుంచి ఈ కొవ్వు ఒంట్లో చేరుతున్నట్లు సర్వే కనుగొంది.



కారాగారాల్లోనూ కోవిడ్

2,236కి చేరిన మృతులు

బీజింగ్: కోవిడ్-19(కరోనా వైరస్) ఇప్పుడు చైనాలో జైళ్లనూ వణికిస్తోంది. ఖైదీలకు కోవిడ్ సోకడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న జైళ్లలో 500కి పైగా కరోనా కేసులు నమోదైనట్టుగా అధికారులు వెల్లడించారు. వూహాన్‌లో మహిళా జైలులో అత్యధికంగా కేసులు నమోదైనట్టుగా జైళ్ల శాఖ తెలిపింది. షాండాంగ్ ప్రావిన్స్‌లో రెంచెంగ్ జైలులో 200 మంది ఖైదీలు, ఏడుగురు గార్డులకు కరోనా సోకినట్టు వైద్య పరీక్షల్లో వెల్లడైంది. దీంతో సమగ్ర దర్యాప్తుకి ఆదేశించిన ప్రభుత్వం రెంచెంగ్ జైలుకి చెందిన ఏడుగురు అధికారుల్ని సస్పెండ్ చేసింది.

ఒక్కరోజే 118 మంది మృతి: కరోనా మృతులు రోజు రోజుకి పెరుగుతున్నారు. హుబాయ్ ప్రావిన్స్‌లో ఒక్కరోజే 118 మంది మరణించారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 2,236కి చేరుకుంది. ఇప్పటివరకు 75,400 కేసులు నమోదయ్యాయి. రోజు రోజుకీ మృతుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ కేసుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. మరోవైపు వ్యాధి భయంతో మాస్క్‌ల వినియోగం బాగా పెరిగింది. దీంతో డిమాండ్‌కి తగ్గ సప్లయి లేక భారీగా కొరత ఏర్పడింది. దీంతో హాంగ్ కాంగ్‌లో చాలామంది సొంతంగా మాస్క్‌లు తయారు చేసుకుంటున్నారు. కొందరు జేబు రుమాళ్లకే ఎలాస్టిక్ తగిలించి మాస్క్‌గా వాడుతున్నారు.

ఫిలిప్పీన్స్‌లోని బాకోలోడ్ సిటీలో సామూహిక వివాహకార్యక్రమంలో పెళ్లాడాక మాస్క్‌లతోనే ముద్దుపెట్టుకుంటున్న 220 కొత్త జంటలు

మెరుగుపడుతున్న భారతీయుల ఆరోగ్యం: జపాన్ తీర ప్రాంతంలో డైమండ్ ప్రిన్సెస్ నౌకలో కరోనా వైరస్ సోకిన భారతీయుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతోంది. కరోనా సోకిన ఎనిమిది మందికి చికిత్స అందిస్తున్నామని, వారి ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోందని జపాన్‌లో భారత్ రాయబార కార్యాలయం వెల్లడించింది.

ఇజ్రాయెల్, లెబనాన్ దేశాలకూ వ్యాప్తి: కోవిడ్ వ్యాప్తి చెందిన దేశాల జాబితాలో తాజాగా మరో రెండు దేశాలు చేరాయి. ఇజ్రాయెల్, లెబనాన్ దేశాల్లో తొలి కేసులు నమోదయ్యాయి. తాజాగా డైమండ్ ప్రిన్సెస్ నౌక నుంచి ఇజ్రాయెల్‌కి చేరుకున్నాక ఒక ప్రయాణికుడికి కోవిడ్ సోకినట్టు వైద్య పరీక్షల్లో తేలింది. ఆ నౌకలో మొత్తం 15 మంది ఇజ్రాయెల్ దేశస్తులు ఉంటే వారిలో నలుగురికి కరోనా ఉన్నట్టు తేలడంతో అక్కడే ఉంచి చికిత్స చేస్తున్నారు. మిగిలిన 11 మందిని వారి దేశానికి పంపారు. అయితే ఇజ్రాయెల్‌కు చేరుకున్నాక ఒక ప్రయాణికుడికి వ్యాధి లక్షణాలు బయటపడ్డాయి.

30 బస్కీలు తీస్తే టికెట్ ఉచితం

న్యూఢిల్లీ: 'ఫిట్ ఇండియా'కు ప్రచారం కల్పించేందుకు భారత రైల్వే ఓ సరికొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌లో 30 బస్కీలు తీస్తే ఉచితంగా ప్లాట్‌ఫారం టికెట్ లభించనుంది. ఈ తరహా పథకాన్ని రైల్వే శాఖ అమలు చేయడం ఇదే మొదటిసారి. ఆనంద్ విహార్ రైల్వేస్టేషన్‌లో 'స్మార్ట్ మెషీన్'ను అధికారులు ఏర్పాటు చేశారు. దాని ముందు 30 బస్కీలు తీస్తే చాలు ప్లాట్‌ఫారం టికెట్ జనరేట్ అయి ఉచితంగా లభిస్తుంది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రైల్వే స్టేషన్‌లో 'దవా దోస్త్' జెనరిక్ మెడికల్ షాప్‌ను కూడా రైల్వే ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రయాణికులకు నాణ్యమైన మందులను సరసమైన ధరలకే అందిస్తామని రైల్వే తెలిపింది. జెనరిక్ ఔషధాలను ప్రోత్సహిస్తున్న 'దవా దోస్త్'కు ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తోంది. ప్రస్తుతం రాజస్తాన్, ఢిల్లీలో 10 దవా దోస్త్ దుకాణాలున్నాయి. ఈ ఏడాది 100 దుకాణాలు.. వచ్చే నాలుగేళ్లలో 1,000 దుకాణాల ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది.



సూపర్ మచ్చీ..

సార చేప

టేకు చేప

శుక్రవారం రెండు వేరువేరు చోట్ల సముద్రతీరంలో రెండు భారీ చేపలు మత్స్యకారుల చేతికి చిక్కాయి. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం జీరుపాలెం పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో సుమారు 10 అడుగుల పొడవు, 500 కేజీల బరువున్న భారీ సారచేప తీరానికి కొట్టుకొచ్చింది. తీరానికి వచ్చే సరికే ఇది చనిపోవడం వల్ల తాళ్లు కట్టి ఒడ్డుకు చేర్చారు. దీన్ని చూసేందుకు గ్రామస్తులు ఎగబడ్డారు. ఇక తూర్పుగోదావరి జిల్లా కొత్తపల్లి మండలం అమీనాబాద్ మినీ హార్బర్‌లో సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల వలలో 150 కేజీలున్న భారీ టేకు చేప చిక్కింది. ఈ చేపను ఉప్పు చేపగా ఎక్కువగా ఉపయోగిస్తారని మత్స్యకారులు చెప్పారు.

– రణస్థలం రూరల్/కొత్తపల్లి

పంట వైవిధ్యమే రైతుకు మేలు

'సాక్షి' ఇంటర్వ్యూలో

సీఏసీపీ చైర్మన్ విజయ్ పాల్ శర్మ

- ఏకరూప పంటల విధానం వద్దు
- చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి
- మిల్లెట్స్ బోర్డు ఏర్పాటు చేస్తున్న తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్
- యాంత్రీకరణతోనే ఉత్పత్తి వ్యయం తగ్గుదల

సాక్షి, అమరావతి

రైతు ప్రయోజనాలే మా తొలి ప్రాధాన్యం సీఏసీపీ (వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధరల నిర్ణాయక సంఘం) నిజాయితీని ఎవరూ శంకించలేరు. సాగు వ్యయం పెరుగుతున్న తరుణంలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నదే మా ఉద్దేశం. ఉత్పత్తి వ్యయం తగ్గకుండా రైతు ఆదాయం రెట్టింపు కాదు' అని సీఏసీపీ చైర్మన్ ప్రొఫెసర్ విజయపాల్‌శర్మ పేర్కొన్నారు. 2020-21లో ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలపై సిఫార్సులు స్వీకరించేందుకు విజయవాడ వచ్చిన ఆయన 'సాక్షి' ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలను ప్రశంసించారు. రైతుల ఆదాయం రెట్టింపు కావాలంటే ఇటువంటి చర్యలు అవసరమన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...



పంట వైవిధ్యం అవశ్యకతను గుర్తించాలి..

'వ్యవసాయంలో ఆధునిక పోకడలు వస్తున్నా దేశంలో చాలా మంది రైతులు ఇంకా ఏకరూప పంటల్నే సాగు చేస్తున్నారు. పంట వైవిధ్యం లేకపోవడం వల్ల మార్కెటింగ్ ఇబ్బందిగా ఉంటోంది. దేశంలో అత్యధికంగా సాగయ్యే రెండు ప్రధాన పంటల్లో ఒకటైన వరి పరిస్థితి ఎలా ఉందో చిన్న ఉదాహరణ చెబుతా. ఏప్రిల్ ఒకటి నాటికి కేంద్ర గిడ్డంగుల్లో నిబంధనల ప్రకారం 13.58 మిలియన్ టన్నులుగా ఉండాల్సిన బియ్యం (వరి) బఫర్ స్టాక్ 2019 మార్చి ఒకటి నాటికి 26.39 మిలియన్ టన్నులు ఉంది. అదనపు నిల్వల్ని బహిరంగ మార్కెట్‌లో అమ్మాలని ఓపెన్ మార్కెట్‌కు వదిలితే కొనుగోళ్లు తక్కువగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ధరను నిర్ణయించడం కత్తిమీద సామే. దీంతో ప్రైవేటు వ్యాపారులపై ఆంక్షలు విధించాల్సి వచ్చింది.

చిరు ధాన్యాలను ప్రోత్సహించాలి...

హరిత విప్లవానికి ముందు 40 మిలియన్ హెక్టార్లకు పైగా ఉన్న చిరుధాన్యాల సాగు ఇటీవల 15 మిలియన్ హెక్టార్లకు తగ్గింది. చిరుధాన్యాలు మంచి పోషక విలువలున్నవి. జాతీయ ఆహార భద్రతా చట్టంలో వీటిని చేర్చాలని సిఫార్సు చేస్తాం. దక్షిణాది రాష్ట్రాలు ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లోని వర్షాధారిత ప్రాంతాలు చిరు ధాన్యాల సాగుకు అత్యంత అనుకూలం. చిరు ధాన్యాలను ప్రోత్సహించేందుకు మిల్లెట్స్ బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు వ్యవసాయ మంత్రి కన్నబాబు చెప్పటం అభినందనీయం.

నూనె గింజల ఉత్పాదకత పెరగాలి

పప్పుధాన్యాల దిగుబడిలో హెచ్చుతగ్గులను తగ్గించేందుకు దుర్భిక్ష పరిస్థితులను తట్టుకునే రకాలను అభివృద్ధి చేయడంపై పరిశోధించాలి. దేశీయ దిగుబడుల్లో స్తబ్ధత వల్ల దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. నూనె గింజల ఉత్పత్తి పెంచాలని సిఫార్సు చేయనున్నాం.

అది అపోహే..

ఉత్తరాది రైతులకే మేలు చేస్తున్నారనే దానిలో వాస్తవం లేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో సమస్య ఉంటుంది. దాన్ని పరిష్కరించే బాధ్యత ఆయా ప్రభుత్వాలదే తప్ప మాది కాదు. రాజకీయ నిర్ణయాలతో మాకు సంబంధం ఉండదు. సేకరణ విధానం, ధరలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండేలా మేం సిఫార్సు చేస్తాం.

ఉత్పత్తి వ్యయం తగ్గాలంటే...

వ్యవసాయ కార్మికుల కొరతతో వేతనాలు పెరుగుతున్నాయి. ఫలితంగా సాగు వ్యయం పెరుగుతోంది. దక్షిణాదిలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. యాంత్రీకరణ పెంచడమే ఇందుకు పరిష్కారం. చిన్న కమతాలకు అనుగుణంగా యంత్ర పరికరాలను అభివృద్ధి చేయాలి. ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని గణనీయంగా తగ్గించాలి. సేంద్రీయ సాగు వైపు మళ్లాలి. సమావేశంలో కౌలు రైతుల సమస్య ప్రస్తావనకు వచ్చింది. ధరలు నిర్ణయించే విధానాన్ని మార్చమని, ఎంఎస్‌పీ అమలుకు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయమని దాదాపు అన్ని రాష్ట్రాలు కోరాయి. ఉత్పత్తి ఖర్చుల మూడేళ్ల సగటును పరిగణనలోకి తీసుకోవద్దని రైతులు కోరారు. రైతుకు కనీసం నెలకు రూ.10 వేలయినా వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశాయి. మొబైల్ ప్రొక్యూర్‌మెంట్ కేంద్రాలను ప్రారంభించాలని కర్ణాటక సూచించింది. పప్పుధాన్యాలు, నూనె గింజలు, చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ సిఫార్సు చేసింది. ప్రాంతాల వారీ ఎంఎస్‌పీ ప్రకటించాలని తెలంగాణ కోరింది. ఉపాధి హామీతో వ్యవసాయాన్ని అనుసంధానించాలని చాలా రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే సీఏసీపీ సిఫార్సుల సంఘమే తప్ప విధాన నిర్ణయ సంఘం కాదు.

దేశ సుభిక్షం కోసమే యాగ క్రతువులు

జ్యుడిషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ శివశంకరరావు

దీక్ష మహోత్సవాల్లో పాల్గొన్న జస్టిస్ శివశంకరరావు

అమలాపురం రూరల్: దేశ సుభిక్షం కోసం యాగ క్రతువులు ఉపయోగపడతాయని ఏపీ జ్యుడిషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ శివశంకరరావు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురం మండలం ఇందుపల్లి గ్రామంలో ఉమా సోమేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద గత 28 రోజులుగా జరుగుతున్న పంచమ మాస దీక్ష మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.

గణపతి సేవలో జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి

బిక్కవోలు గణపతిని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి దంపతులు

రాయవరం: తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులోని ప్రాచీన శ్రీ లక్ష్మీగణపతి, గోలింగేశ్వరస్వామి వార్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. అంతకు ముందు రాయవరం మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠాన్ని సందర్శించారు.

పెన్నహోబిలంలో జస్టిస్ ఉమాదేవి

పెన్నహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉమాదేవి, తదితరులు

ఉరవకొండ: అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉమాదేవి దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కైలాసం కదిలొచ్చిన వేళ

ఈషా యోగా కేంద్రంలో మహాశివరాత్రి వేడుకలు

మహాశివరాత్రి ముగింపు వేడుకల్లో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

సాక్షి ప్రతినిధి, చెన్నై: తమిళనాడులోని కోయంబత్తూరు ఈషా యోగా కేంద్రంలో మహాశివరాత్రి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ధ్యానలింగం కేంద్రంలో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు 15 నిమిషాల పాటు ధ్యానముద్రలో గడిపారు. అనంతరం ప్రపంచ శాంతి కోసం మహాయజ్ఞాన్ని ప్రారంభించారు. జగ్గీ వాసుదేవ్ రచించిన 'డెత్' అనే పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈషా యోగా కేంద్రంలో 112 అడుగుల ఆదియోగి విగ్రహం వద్ద దివ్యదర్శన కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఆదియోగి ఆవిర్భావం, అర్ధనారీశ్వరుని రూపంలోని అంతరార్థాన్ని వివరించారు. ఈషా యోగా కేంద్రానికి కైలాసం కదలివచ్చింది అనే అనుభూతి కలిగింది. ఈ కార్యక్రమంలో హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు.

నీరు, ఆహారం, ఆరోగ్యంపై కారుణ్య ఇన్‌స్టిట్యూట్‌లో మేథోమథన సదస్సు

విజయవాడ: మానవ మనుగడకు అత్యంత కీలకమైన నీరు, ఆహారం, ఆరోగ్యం, ఇంధన రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, విస్తరణ, పెట్టుబడి అవకాశాలపై కారుణ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ సంస్థ ఈ నెల 18న మేథోమథన సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో వివిధ రంగాలకు చెందిన 27 మంది నిపుణులు పాల్గొని ఆయా అంశాలపై చర్చించారు. కారుణ్య ఇన్‌స్టిట్యూట్ ఛాన్సలర్ డాక్టర్ పాల్ దినకరన్, ట్రస్టీ శామ్యూల్ దినకరన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈజే జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

మరదలిపై కన్నేసి తోడల్లుడిని చంపించాడు!

- హైదరాబాద్ టెకీని అరెస్టు చేసిన బెంగళూరు పోలీసులు
- ఇక్కడి క్యాబ్ డ్రైవర్‌కు రూ.15 లక్షల సుపారీ ఇచ్చిన వైనం
- ఏడాది పాటు హత్యకు ప్రయత్నాలు..
- 9 మంది నిందితుల అరెస్ట్

మృతుడు లక్ష్మణ్ కుమార్

పట్టుబడిన నిందితులు

సాక్షి, హైదరాబాద్: బెంగళూరులో ఈ నెల మొదటి వారంలో చోటు చేసుకున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ లక్ష్మణ్‌కుమార్ హత్య కేసులో బెంగళూరు పోలీసులు హతుడి బంధువైన మరో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సత్యప్రసాద్‌ను మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో అరెస్టు చేసి తీసుకెళ్లారు. మరదలిపై కన్నేసిన సత్యప్రసాద్ ఆమెను దక్కించుకోవాలనే ఉద్దేశంతోనే తోడల్లుడిని చంపించినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇందుకుగాను హైదరాబాద్‌లో నివసిస్తున్న బెంగళూరుకు చెందిన ఓ క్యాబ్ డ్రైవర్‌కు రూ.15 లక్షల సుపారీ ఇచ్చినట్లు బెంగళూరులోని మహదేవ్‌పుర ఇన్‌స్పెక్టర్ అశ్విత్ నారాయణస్వామి 'సాక్షి'కి ఫోన్ ద్వారా తెలిపారు. 'లక్ష్మణ్ ఫొటోలను ఫేస్‌బుక్ నుంచి సేకరించిన సత్య... అతడి లోకేషన్స్‌ను వాట్సాప్ ద్వారా దీపక్‌కు పంపాడని గుర్తించామని, ఈ కేసుకులో మొత్తం తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేశామని' ఆయన వివరించారు.

మరదలిపై కన్నేసి...

నెల్లూరుకు చెందిన సత్యప్రసాద్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేసేవాడు. ఇతడికి 2006లో గుంటూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో వివాహం జరిగింది. ప్రస్తుతం వీరు మాదాపూర్‌లో ఉంటూ వేర్వేరు కంపెనీల్లో పని చేస్తున్నారు. సత్యప్రసాద్ భార్య సోదరి శ్రీజకు గుంటూరుకు చెందిన లక్ష్మణ్‌కుమార్‌తో 2016లో వివాహం జరిగింది. ఆమె కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడంతో ప్రస్తుతం భార్యభర్తలు బెంగళూరులో నివాసం ఉంటున్నారు. కొన్నాళ్లుగా మరదలిపై కన్నేసిన సత్యప్రసాద్ ఆమెను లోబరుచుకోవాలన్నాడు. లక్ష్మణ్‌కుమార్‌ను హత్య చేస్తే ఆమె తనకు సొంతమవుతుందని భావించాడు. ఈ నేపథ్యంలో పలుమార్లు బెంగళూరు వెళ్లిన సత్యప్రసాద్ కిరాయి హత్యలు చేసే ముఠాల కోసం ప్రయత్నించాడు.

క్యాబ్ డ్రైవర్‌కు సుపారీ ఇచ్చి...

బెంగళూరులోని బోయప్పనహల్లి ప్రాంతానికి చెందిన దినేష్ కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి క్యాబ్‌డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొన్నాళ్ల క్రితం ఇతను సత్యప్రసాద్ పని చేస్తున్న కార్యాలయంలో విధులు నిర్వర్తించాడు. అప్పట్లో వీరిద్దరికీ పరిచయం ఏర్పడింది. దినేష్ గురించి తెలుసుకున్న సత్యప్రసాద్.. తన శత్రువు ఒకరు బెంగళూరులో ఉంటున్నాడని, అతడిని హత్య చేస్తే రూ.15 లక్షలు, హైదరాబాద్‌లో ఓ ఫ్లాట్ కొనిస్తానని ఆఫర్ ఇచ్చాడు. ఇందుకు అంగీకరించిన దినేష్ ముందుగా రూ.1.5 లక్షల అడ్వాన్స్ తీసుకున్నాడు.

ఫేస్‌బుక్ నుంచి ఫొటో డౌన్‌లోడ్ చేసి...

సుపారీ తీసుకుని రంగంలోకి దిగిన దినేష్.. సత్య నుంచి లక్ష్మణ్ ఫొటో, ఇతర వివరాలను తీసుకున్నాడు. గత జూలై 16న బెంగళూరు వెళ్లిన దినేష్.. లక్ష్మణ్‌పై దాడి చేశాడు. మెడపై కత్తితో దాడి చేసినా ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. దీనిపై స్థానిక హెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు కూడా నమోదైంది. ఈ నెలలో లక్ష్మణ్‌ను ఎట్టి పరిస్థితుల్లో హత్య చేయాల్సిందిగా సత్య ఒత్తిడి చేయడంతో తన భార్యతో కలసి గత నెల రెండో వారంలో బెంగళూరు వెళ్లిన దినేష్ అక్కడి దేవనహల్లిలోని ఓ లాడ్జిలో బస చేశాడు.

మరో ఏడుగురితో కలసి హత్య...

బెంగళూరులోని పలు ప్రాంతాలకు చెందిన స్నేహితులు ప్రశాంత్, ప్రేమ్, లోకేష్, కుష్వంత్, సంతోష్, రవిలను దినేష్ తనతో కలుపుకున్నాడు. రెండు కార్లు, నాలుగు బైక్‌లతో రంగంలోకి దిగిన ఈ ముఠా గత నెల 30, 31 తేదీల్లో లక్ష్మణ్‌ను హత్య చేసేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ఈ నెల 3న లక్ష్మణ్ ఇంటి వద్ద కాపుకాసిన ఈ గ్యాంగ్ అతడు ఆఫీస్‌కు బయలుదేరినప్పటి నుంచి వెంబడించింది. మహదేవ్‌పుర ఫ్లైఓవర్ వద్ద అతడిని అడ్డగించి కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఈ విషయం తెలుసుకున్న సత్య ఏమీ ఎరుగనట్లు తన భార్యను తీసుకుని హుటాహుటిన బెంగళూరు వెళ్లాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఘటనాస్థలిలోని సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. తనకు సత్యప్రసాద్ సుపారీ ఇచ్చాడని దినేష్ చెప్పడంతో మంగళవారం మాదాపూర్‌కు వచ్చిన మహదేవ్‌పుర పోలీసులు అతడినీ అరెస్టు చేసి తీసుకువెళ్లారు.

● తెలంగాణ

నౌహీరా ఆస్తుల జప్తు సబబే!

సాక్షి, హైదరాబాద్: హీరాగ్రూపుల చైర్మన్ నౌహీరాషేక్ ఆస్తులు జప్తు చేయడాన్ని అక్రమ నగదు చలామణి నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ)కి చెందిన అడ్జుడికేటింగ్ అథారిటీ సమర్థించింది. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు సాగుతున్నంత కాలం నౌహీరా, ఆమె అనుచరుల ఆస్తులను జప్తు చేసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో గతేడాది దేశవ్యాప్తంగా నౌహీరాకు చెందిన రూ.299 కోట్ల ఆస్తుల్ని ఈడీ జప్తు చేసింది. తెలంగాణ, ఏపీ, కేరళ, మహారాష్ట్ర తదితర ఏడు రాష్ట్రాల్లో 96 స్థిరాస్తులను జప్తు చేసింది. ఇందులో రూ.277 కోట్ల విలువైన వ్యవసాయ భూములు, రూ.22 కోట్ల విలువ చేసే భవనాలు ఉన్నాయి. ఈ జప్తుపై న్యాయపరంగా కొందరు నౌహీరా తరపు న్యాయవాదులు అభ్యంతరం లేవదీస్తున్నారు. అడ్జుడికేటింగ్ అథారిటీ తాజా ఆదేశాల నేపథ్యంలో ఈడీ దూకుడుగా వ్యవహరించనుంది. పలు రాష్ట్రాల్లో ప్రజలకు అధికవడ్డీ ఆశ చూపి నిబంధనలకు విరుద్ధంగా రూ.వందల కోట్లు వసూలు చేసిన కేసులో నౌహీరా అరెస్టయింది. ఆమెను మహారాష్ట్ర పోలీసుల విచారణలో ఉన్న సంగతి తెలిసిందే.

ప్రగతి DSC
TET-I+SGT
బ్యాచ్ ప్రారంభం : 05-03-2020
లేడీస్-పామర్రు ❖ జెంట్స్-అవనిగడ్డ
☎ 98852 72474, 79014 43057

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.